

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 195 పేజీలు: 10+4 వెల: 6.50


జాతీయ రహదారులు పార్కింగ్ కోసం కాదు: సుప్రీం 5లో

వరుసగా ఆరోసారి టాప్‌లో 'ఐఐటి మద్రాస్'

## ప్రభుత్వ ఆస్పత్రులకు కార్పొరేట్ మెరుగులు

- గత ప్రభుత్వ హయాంలో ఆస్పత్రులు అస్తవ్యస్తం
- మెడ్‌టెక్ జోన్ల ఏర్పాటుతో యేడాదికి రూ. 10 కోట్ల టర్నోవర్
- అందుబాటులో ఫీడర్ అంబులెన్స్‌లు
- సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య సేవా రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.గ్రామీణ స్థాయి నుంచి బోధనాస్పత్రుల పరిధిలో అత్యధిక వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పూర్తి ఆధునీక సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఎపి సచివాలయంలోని అధికారిక కార్యక్రమాల సమీక్షా సమావేశ ప్రాంగణంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో 2019-24 మధ్య అమలు చేసిన అస్తవ్యస్థ విధానాల అమలు రద్దుచేయాలన్నారు. 2014-19 నాటి ,పాత విధానాలు అమలులోకి తీసుకుని రావాలన్నారు. గతప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులను భ్రష్టు పట్టించిందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రులపై మళ్లీ నమ్మకం కలిగించాలన్నారు.కిడ్నీ సమస్యలను అధ్యయనం చేయాలన్నారు.ఉద్దానం మాదిరిగానే ఇప్పుడు కిడ్నీ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలన్నారు.పేదలకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సిటీ స్కాన్ అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రంలోని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పరిస్థితి గురిం వివరించారు. మెటర్నల్ మెర్టాలిటీ రేషియా, డెలివరీలు, జననాల వివరాలు వెల్లడించారు. జిల్లాలో ఎంసీహెచ్ సర్వీసులు, కమ్యునికేబుల్ డిసీజెస్ అంశాలపై కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

2027 నాటికి టిబి నోటిఫికేషన్ 100 శాతం, 2027 నాటికి ఫైలేరియా జీరో కేసులు, 2027 నాటికి లెప్రసీ జీరో కేసులు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆస్పత్రుల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామని, 13వ తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. ఎన్సీడీ మేనేజ్ మెంట్, కార్డియాక్ కేర్, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ గురించి వెల్లడించారు. జిల్లాల్లో ట్రైబల్ హెల్త్, మెంటల్ హెల్త్ క్వాలిటీ కాంప్లియన్స్ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 14416 నంబరులతో టెలి మానస్ కాల్ సెంటర్ పెట్టామన్నారు. డి. అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెన్‌క్వ్యాఎస్ సర్టిఫికేషన్‌లో 760 ఫెసిలిటీస్ సర్టిఫై చేయించాం. దేశంలో ఇది అత్యధిక నెంబర్, 2025-26 ఏడాది నాటికి వంద శాతం సెంటర్లను ఎన్‌క్వ్యాఎస్ సర్టిఫికేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీహెచ్సీలు, సీహెచ్సీల్లో సిబ్బంది హాజరు >>2

## 'శాప్'లో అక్రమాలపై విచారణ జరుపుతాం

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరిక



**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** శాప్‌లో అక్రమాలపై విచారణ చేపడతామని క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో రూ.120 కోట్లను ఆడుదాం ఆంధ్ర కోసమని 40 రోజుల్లోనే ఖర్చుపెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.శాప్ అధికారులతో సోమవారం నాడు సచివాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఆధారాలను సేకరిస్తున్నామని దీనిపై విచారణ చేపడతామని హెచ్చరించారు. శాప్‌లో గత ప్రభుత్వంలో జరిగిన సర్టిఫికెట్ల కుంభకోణంపై అధికారులతో చర్చించామని చెప్పారు. సిఎం చంద్రబాబుతో చర్చించి కమిటీ వేసి శాప్‌లో జరిగిన దొంగ సర్టిఫికెట్ల కుంభకోణంపై తేల్చుతామని స్పష్టంచేశారు. ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంపై చర్చించినట్లు తెలిపారు. క్రీడావికాస కేంద్రాలు, గ్రామస్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహంపై సిఎంతో చర్చిస్తామని అన్నారు.

గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వంలో క్రీడల నిర్వహణ పేరిట చేసిన అవినీతి అక్రమాలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు క్రికెట్ ఐపిఎల్ టీం తీసుకురావాలని ప్రతిపాదన ఉందని సిఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో అనుమతి లేని క్రీడా అకాడమీల అనుమతులు రద్దు చేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో శాప్‌లో అవకతవకలు చాలాజరిగాయని చెప్పారు. క్రీడాకారు లకు ప్రోత్సాహకాలు, ఉద్యోగాలకు >>2



సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## నిర్మలా సీతారామన్‌తో పయ్యావుల భేటీ

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చలు

**విజయవాడ.ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాల సీతారామన్‌తో ఎపి ఫైనాన్స్ మినిష్టర్ పయ్యావుల కేశవ్ బేటీ అయ్యారు. రాష్ట్రానికి ఇటీవల ఆర్థిక ప్రణాళికలో నిధులు కేటాయించడం పట్ల ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వసతుల పరిస్థితి గురించి ఆయన నిర్మలా సీతారామన్‌తో చర్చించారుకేంద్ర ప్రభుత్వం పథకాలకు మార్జిన్ గ్రాంట్లు,గత ప్రభుత్వ హయంలో వినియోగించుకొని నిధులకు సంబంధించిన విషయాలపైనా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. పోలవరానికి నిధుల కేటాయింపు,ఇతర ప్రాజెక్టు సత్వర పూర్తికి ఆర్థిక మంత్రి >>2

## టిబి డ్యాంను పరిశీలించిన ఎపి నిపుణుల బృందం

### 19వ క్రెస్ట్ గేట్ అమర్చేందుకు యత్నాలు

**బళ్లారి, ఆగస్టు12, ప్రభాతవార్త:** తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లలో 19వ గేటు కొట్టుకు పోయిన విషయం విధితమే. సాంకేతిక నిపుణుల అభిప్రాయం, మార్గదర్శకం మేరకు హాస్పేటలోని క్రస్ట్ గేట్ నిర్మించేందుకు స్థానిక నారాయణ్ ఇంజనీరింగ్ వర్ ్క ్స సంస్థకు అప్పగించిన నేపథ్యంలో క్రస్ట్ గేట్ నిర్మాణ పనులను కొప్పళ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శివరాజ్ తంగడిగి సోమవారం సందర్శించి పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నిపుణుల బృందం కూడా సోమవారంనాడు జలాశయాన్ని సందర్శించి కూలిన 19వ క్రస్ట్‌గేట్ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తుంగభద్రబోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన అధికారుల సభలో ప్రస్తుతం కొట్టుకు పోయిన గేట్ కలిగి ఉన్న సామర్థ్యానికి తగినట్లుగా సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో గేటును నిర్మిస్తున్నట్లు, త్వరితగతిన ఈ కార్యాన్ని పూర్తి చేసి క్రస్ట్ గేట్‌ను అమర్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు. 60/20, 48 టన్నుల సామర్థ్యంతో కూడిన గేటును నిర్మించేందుకు ఐదు విభాగాల్లో తక్షణమే కార్యాన్ని చేపట్టేందుకు సూచించినట్లు తెలిపిన ఆయన దీనికి ముందుగా ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో పాటు అనుభవజ్ఞులైన విశ్రాంత ఇంజనీర్ల బృందం తుంగభద్ర బోర్డు అధికారులతో మూడు దఫాల చర్చ >>2



టిబి డ్యాంలో 19వ క్రస్ట్ గేట్ కూలిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆంధ్రా నుంచి వచ్చిన ఇంజనీర్ల బృందం



## నేడు షార్‌కు డి.సిఎం పవన్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ పర్యటించనున్నారు. నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా ఇస్రో, షార్ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఉప ముఖ్యమంత్రి రాక సందర్భంగా శ్రీహరికోటలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటు పోలీసు బలగాలు, అటు సిఐఎస్‌ఎఫ్ దళాలు షార్‌లోని ప్రధాన గేటుతో పాటు ఇతర ముఖ్య ప్రదేశాలలో జల్లెడపడుతున్నారు. ఆయన హెలికాప్టర్ ద్వారా షార్ కేంద్రానికి వచ్చి మళ్లీ హెలికాప్టర్‌లోనే వెళ్లిపోతున్నప్పటికీ సూళ్లూరుపేట-శ్రీహరికోట రోడ్డులోను, పులికాట్ తీరప్రాంతంలోని రోడ్లపైన కూడా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పవన్ కల్యాణ్ మంగళవారం ఉదయం రేణిగుంట ఎయిర్‌పోర్టు >>2

### విశాఖ-బెంగళూరు ప్రత్యేక రైళ్లు

## నవంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12 ప్రభాతవార్త:** విశాఖపట్నం-బెంగుళూరు-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నవంబర్‌వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరుకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08543 ఎక్స్‌ప్రెస్ నవంబర్ 24 వరకు పొడిగించారు. అలాగే తిరుగుప్రయాణంలో బెంగళూరు నుంచి విశాఖపట్నంకు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 08544 ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 25 వరకు పొడిగించారు.

## టిడిఆర్ బాండ్ల స్కాంపై సిఐడి విచారణ?

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిఆర్ బాండ్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది.ఈ వ్యవహారంపై లోతుగా విచారణ చేపట్టాలని భావిస్తోంది.గత ప్రభుత్వంలో జరిగిన భారీ కుంభకోణంగా భావిస్తున్న ప్రభుత్వం ఈ వ్యవహారంపై సిఐడి విచారణ జరిపే దిశలో చర్యలు చేపట్టింది. ఇప్పటికే పురపాలక శాఖ అంతర్గత చేపట్టిన విచారణలో టీడీఆర్‌బాండ్ల విషయంలో భారీగా ఆర్థిక దుర్వినియోగం జరిగిందనే స్పష్టమైంది. దాంతో ఈ అంశాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి పురపాలక శాఖా మంత్రి నారాయణ తీసుకెళ్లారు. దీనిపై సిఐడి విచారణకు ప్రభుత్వం ఆదేశించే అవకాశముంది. ఆ విచారణతోనే అసలు సూత్రధారులు ఎవరనే అంశం వెలుగులోకి వస్తుందని భావిస్తోంది. టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై ఆరోపణలు ఉన్నాయి. తణుకులో కుంభకోణం జరిగిన తీరును సీఎంకు మంత్రి వివరించారు. ఆ మున్సి పాలిటీలో రూ.754 కోట్లమేర >>2



సోమవారం దేవాలయాల్లో మౌలిక సదుపాయాలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీలో మంత్రులు ఆనం, కొలుసు

## మళ్లీ 'కృష్ణమ్మ హారతి'

### నెల రోజుల్లో కార్యక్రమం పునరుద్ధరిస్తాం

### అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### పవిత్ర సంగమాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుతాం: మంత్రులు ఆనం, కొలను

>>**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాగోదావరి కృష్ణా సంగమ ప్రాంతమైన విజయవాడ నగర శివారు ఇబ్రహింపట్టణం ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద నెలరోజుల్లోగా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పునఃప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో కృష్ణమ్మ హారతి కార్యక్రమం పునః ప్రారంభానికి సంబంధించి >>2

## త్వరలో కొత్త పారిశ్రామిక విధానం

### ఇండస్ట్రియలిస్టులతో చర్చలు జరుపుతాం

### 10 ఓడరేవులు, 10 ఎయిర్ పోర్టులు ఉన్నాయి

### నదుల అనుసంధానం చేస్తాం

### సమీక్షించిన సిఎం చంద్రబాబు, మంత్రి భరత్



నూతన పారిశ్రామిక విధానంపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు, పరిశ్రమల మంత్రి టిజి భరత్

**విజయవాడ.ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అయిదు అగ్రరాష్ట్రాలతో పోటీ పడేలా కొత్త పారిశ్రామిక విధానం ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పాలసీని రూపకల్పన చేసే సందర్భంలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.భారత దేశానికి ఏ పరిశ్రమ వచ్చినా అది ఏపీకి వచ్చేరీతిలో ఉండాలన్నారుజ15శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేటు సాధనలక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలన్నారు.పరిశ్రమల స్థాపనలో ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకుని రావాలన్నారు.100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్యపాలసీలు తీసుకుని రావాలన్నారు.ఈ నెల 16న నూతన పారిశ్రామిక విధానం 2024-29 రూపకల్పనలో లో భాగంగా ఇండస్ట్రియలిస్టులతో కీలక సమావేశం నిర్వహిస్తామన్నారు.సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నూతన పాలసీ విధానంపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి ఆయోగ్ ఆలోచనలకు మనం ప్రాధాన్యతను ఇవ్వడం వలన కేంద్రానికి మనకు చాలా విషయాల్లో భావసారుప్యత ఉంటుందన్నారు.నూతన పారిశ్రామిక విధానంపై సీఎం చంద్రబాబుకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్ అధికారులు చంద్రబాబుకు వివరించారు.దేశంలో ఏ రాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు, 10 విమనాశ్రయాలు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు,లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు.

పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.అంతే కాకుండా దేశ పశ్చిమ తీరం కంటే తూర్పు ప్రాంతం రోడ్డు రైలు విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానింబడి ఉందన్నారు.నదుల అనుసంధానం కుడా పరిశ్రమలు ఏర్పాటు చేయగోరే వారికి అన్ని విధాలా అనుకూల అంశాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పరిశ్రమ శాఖామంత్రి టీజీ భరత్ >>2

### శుకబ్రహ్మాశ్రమంలో బసచేసిన గురుశరణానంద మహరాజ్

### ఆయన కోసం పరుగులు పెట్టిన పోలీసులు

## ప్రశాంతతకోసం వచ్చి సంచలనమైన స్వామీజీ!

**శ్రీకాళహస్తి,ఆగస్టు 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి తీరాన వెలసిన శుకబ్రహ్మాశ్రమం సోమవారం పోలీసులతో హడావిడిగా మారింది. ఆశ్రమ పీఠాధిపతి, నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి అనుమతితో ఆశ్రమంలోకి ప్రవేశించి ఇక్కడ విశ్రాంతి కోసం తలదాచుకుంటున్న న్యూఢిల్లీకి సమీపంలోని మధురకుసంబంధించిన ఉదాసీన ఆశ్రమం పీఠాధిపతి గురుశరణానంద మహా రాజ్‌కు సంబంధించి ఆరాతీయటం మొదల ెట్టారు. మొదట తిరుపతికి చెందిన స్పెషల్ బ్రాంచి సిఐ విశ్వనాథ్ చౌదరి ఆయన >>2



స్వామిజీని తీసుకెళ్తున్న డిఎస్పీ, మధుర పోలీసులు



వారణాసిలో శ్రావణ సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో విశ్వేశ్వరుని దర్శించుకున్న దృశ్యం

# కార్పొరేట్ మెరుగులు

>> శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామన్నారు. చంద్రన్న రథం కార్యక్రమం ద్వారా పీహెచ్ సీ వైద్యులను గృహ వైద్యసేవలకు పంపిస్తున్నామని, దీనికి ముందు ట్రేస్ చేసిన పిల్లలను పరిశీలించడం, వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 1.56 కోట్ల పీఎం జేఏపై ఆయుష్మాన్ భారత్ కార్డులను ఎన్‌రోల్ చేయడం జరిగిందన్నారు. 38 లక్షల మందిని ఎన్‌రోల్ చేయాల్సి ఉందన్నారు. మెడ్‌టెక్ జోన్‌పట్ల పాలకుల నిర్లక్ష్యం వహించారు. ఏడాదికి రూ.10వేల కోట్లు టన్నోవర్ మెడ్‌టెక్ జోన్ ద్వారా జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పిపిపి విధానంలో ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. వికలాంగులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నాం. ఇంకా గిరిజన ప్రాంతాల్లోను, శివారు గ్రామాల్లో డోలీ మోతలు విన్పిస్తున్నాయన్నారు. ఆ పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**యువ స్నేహితులందరికీ శుభాకాంక్షలు**

అంతర్జాతీయ యువజన దినోత్సవం. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. యువ స్నేహితులందరికీ ఇంటర్నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు. ఈ సంవత్సరం మన థీమ్ క్లిక్ ల నుంచి పురోగతికి ,సుస్థిర అభివృద్ధి కోసం యూడ్ డిజిటల్ మార్గాలు. డిజిటల్ విప్లవంలో యువత ముందంజలో ఉన్నారు. యువతే మన రాష్ట్ర, దేశ, భవిష్యత్తు, తమ శక్తి, ఉత్సాహం, ఆవిష్కరణలతో ప్రపంచాన్ని ముందుకు నడిపించే ఉత్ప్రేరకాలు. డిజిటల్ పురోగామిపథంలో యువతను కూడా చేర్చి, వారిని శక్తిమంతం చేసి, వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి అంకితభావంతో కృషి చేస్తామని పునరుద్ఘాటిస్తున్నాను. ఈ దిశగా గో ఏపీ చురుగ్గా అడుగులు వేస్తోంది. అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ రోజు యువజన క్రీడాభివృద్ధి శాఖలపైన సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. క్రీడా రంగంలో యువతకు ప్రోత్సాహం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన తదితరంశాలపై ఈ సమీక్షలో చర్చించారు. యువతీ. యువకులు సృజనాత్మక, నైపుణ్యరంగాల్లో అభివృద్ధి చెందే దిశలో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

# వారం రోజులు భారీ వర్షాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో వచ్చే వారంరోజులపాటు ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, తూర్పు రాష్ట్రాలు, ఈశాన్య భారత్‌లో వచ్చే ఏడురోజుల పాటు ఒకమోస్తరునుంచి భారీ, అతిభారీ వర్షాలుంటాయి. అలాగే దక్షిణాదిలోని కేరళ, తమిళనాడు, దక్షిణ కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో వచ్చే ఐదురోజుల్లో భారీనుంచి కుంభవృష్టి వర్షాలు కురుస్తాయనిచెపుతున్నారు. పశ్చిమ హిమాలయ ప్రాంతంలో ఒకమోస్తరుగా వర్షాలుంటాయి. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్‌లలో 12నుంచి 18 వరకూ వర్షాలు భారీగానే ఉంటాయని అంచనావేసింది. ఇక తూర్పు రాజస్థాన్, హర్యానాల్లో 12నుంచి 16వరకూ జమ్ముకాశ్మీర్; లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో 14నుంచి 16వరకూ వర్షాలుంటాయి. అలాగే పంజాబ్‌లో 14వ తేదీ భారీ వర్షాలుంటాయని వెల్లడించింది. ఇక ఉత్తరాఖండ్, తూర్పు రాజస్థాన్‌లలో ఒకమోస్తరు వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖప్రకటించింది.

# మళ్లీ 'కృష్ణమ్మ హారతి'

>> మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతిని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిత్యం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. అయితే గత ఐదేళ్ల కాలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మరలా కృష్ణమ్మ హారతిని నెల రోజుల్లోగా పున:ప్రారంభించాలని ముఖ్య మంత్రి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కావున కృష్ణమ్మ హారతి నిర్వహణకు గాను పవిత్ర సంఘమం ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు, విద్యుత్, బస్సు రవాణా, పారి శుద్ధ్య నిర్వహణవంటి సదుపా యాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, జలవనరులు, సిఆర్డిఎ, దేవాదాయ శాఖ, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, పోలీస్, ట్రాన్సుకో, మున్సిపల్ తదితర శాఖల అధికారులు వారి స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు. రానున్న రోజుల్లో పవిత్ర సంఘం వద్ద కేవలం కృష్ణమ్మ హారతికే పరిమితం కాకుండా ఆ ప్రాంతాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్ధేశ్యమని ఆదిశగా తగిన చర్యలు తీసుకోనున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

ఇందుకు సంబంధించి ఏర్పాటైన మంత్రులు కమిటీ తొలి సమావేశం జరిగిందని అధికారుల స్థాయిలోను, జిల్లా యంత్రాంగం స్థాయిలోను సంబంధిత శాఖల అధికారులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి త్వరిత గతిన కృష్ణమ్మ హారతిని పునఃప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్థసారధి మాట్లాడుతూ కృష్ణమ్మ హారతి అనేది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని దానిని నెలరోజుల్లోగా పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నేడు షార్‌కు డి.సిఎం పవన్

>>నుంచి శ్రీహరికోటకు హెలికాప్టర్‌లో వచ్చి ఉదయం 9.25 గంటలకు షార్ హెలిప్యాడ్‌లో దిగుతారు. ఇక్కడ అంతరిక్ష శాస్త్రవేత్తలతో పాటు ఎంపిక చేసిన కొందరు ముఖ్యులు మాత్రమే ఆయనకు స్వాగతం పలుకుతారు. ఆ తర్వాత షార్‌లోని నక్షత్ర అతిథిగృహానికి వచ్చి కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంకు రోడ్డు మార్గంలో చేరుకుంటారు. ఉదయం 10 గంటల నుంచి అక్కడ జరుగుతున్న అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించనున్నారు.

ఇటీవల జరిగిన కొన్ని పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. పవన్ కల్యాణ్ ప్రసంగం అనంతరం తిరిగి 12 గంటలకు ఎంఆర్ కురుప్పు ఆడిటోరియం నుంచి రాకెట్ ప్రయోగ వేదికలు, మిషన్ కంట్రోల్ సెంటర్లను సందర్శిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నక్షత్ర గెస్ట్ హౌస్‌ను చేరుకొని అక్కడ గంటపాటు విశ్రాంతి అనంతరం షార్‌లోని హెడిప్యాడ్‌కు చేరుకొని అక్కడి నుంచి రేణిగుంటకు బయలుదేరుతారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన తర్వాత శ్రీహరికోటలో అటు బందోబస్తు ఏర్పాట్లు, ఇటు ఈ నెల 15న జరగనున్న ఎస్ఎస్ఎల్‌వి డి3 రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో షార్ అధికారులు నిమగ్నమయ్యారు.

మంగళవారం నాటి కార్యక్రమానికి ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయన 14న సాయంత్రం ఇక్కడికి వచ్చి 15న ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, రాకెట్ ప్రయోగ వీక్షణలో పాల్గొంటారని చెబుతున్నారు. ఇదిలావుంటే నేషనల్ స్పేస్ డే కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి.

ఈ నెల 23న దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యాన స్పేస్‌డే ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.

# కొత్త పారిశ్రామిక విధానం

>>రాష్ట్రానికి పెట్టుబడుదారులను ఆకర్షించే రీతిలో మనం తీసుకుంటున్న చర్యలు చాలా ఆశాజనకంగా ఉన్నారు. ఈ నెల 23న నూతన పారిశ్రామిక విధానంపై మరో సారి సమావేశమై చర్చించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు డాక్టర్ ఎన్,యువరాజ్, కార్తికేయ మిశ్రా, సిహెచ్ శ్రీధర్, ఎపిఐఐసి ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన దృశ్యం

# ప్రపంచ బ్యాంకు బృందంతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబుతో ప్రపంచబ్యాంకు ప్రతినిధుల భేటీ అయ్యారు. సిఎం చంద్రబాబు విజ్ఞప్తి మేరకు అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని కీలక హామీ ఇచ్చారు. దాదాపు సోమవారం సాయంత్రం దాటుతున్న సమయంలో ప్రపంచబ్యాంకు ప్రతినిధులు సిఎం చంద్రబాబును కలుసుకున్నారు. రాజధాని అమరాంతి నిర్మాణంపై చంద్రబాబుతో వారు చర్చించారు. గత రెండు రోజులుగా అమరావతిలో పర్యటిస్తున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణను కలిసిది. వరల్డ్‌బ్యాంకు నిర్మాణ ప్రత్యేక నిపుణుడు రఘుకేశన్, లీడ్ ట్రాన్స్‌పోర్టు ప్రత్యేక నిపుణుడు గెర్టాల్ పాల్‌ఆలీవియర్, సీనియర్ అర్బస్పెలిస్టు యున్‌సెన్, సౌత్ ఆసియా అర్బన్ ప్రాక్టీస్ మేనేజర్ అబేదాలిరజాక్ ఎణ్ ఖలీల్ సీనియర్ పర్యావరణ శాస్త్ర వేత్తలు అవనీష్ కాంత్, పి.సిద్ధార్థల బృందం రాజధాని ప్రాంతంలో భవనాలు, రహదారులను పరిశీలించింది. ప్రపంచంలోనే ఉత్తమ ప్రమాణాలు., అధునీక టెక్నాలాజీ ఉపయోగించి అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. ఈ బేటీలో మంత్రి పొంగూరు నారాయణ, సీఇర్డీఊ కమీషనర్ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

# విచారణ జరుపుతాం

>> సంబంధించి పలు అక్రమాలు జరిగాయని చెప్పారు. అవినీతి అక్రమాలపై విచారణ జరుపుతామని అన్నారు. పే అండ్ ప్లే జీవో వల్ల ఇబ్బందులు ఉంటే చర్చించి రద్దుకోసం చర్యలు తీసుకుంటామని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# సిఐడి విచారణ?

>>బాండ్లు జారీ చేసినట్లు పురపాలక శాఖ, ఎసిబి గుర్తించాయి.

దీనిలో మొత్తం రూ.691 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. ఈ అంశం కోర్టులో ఉండటంతో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది. బాండ్ల జారీకి అనుసరించిన విధానంపై ప్రభుత్వ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్థల సేకరణ సమయంలో ఎకరాల్లో గుర్తించి బాండ్ల జారీకి చదరపు గజాల్లో లెక్కించినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఎకరా రూ.55 లక్షలకు సేకరించి బాండ్ల జారీకి రూ.10 కోట్లు చూపడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో మున్సిపల్ కమిషనర్ సహా ముగ్గుర్ని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2019-24 మధ్య జారీ చేసిన టీడీఆర్ బాండ్ల పై అంతర్గతంగా విచారణ చేపట్టింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 741848
2nd Prize Rs.7000/- 56707
3rd Prize Rs.3500/-
12804 42220 42733 54595 55392
66403 68505 74654 88514 95539
4th Prize Rs.200/-
1925 3914 4668 5452 6538
6647 7029 7646 8010 9254
5th Prize Rs.100/-
1691 1820 2405 3500 4820
5359 6830 7974 8894 9034
6th Prize Rs.50/-
0138 1569 3640 5733 6892 8593
0216 1919 3659 5776 6990 8669
0256 1943 3678 5876 6993 8672
0372 2230 4255 5961 7096 8968
0421 2382 4475 6048 7107 9139
0435 2397 4522 6092 7210 9179
0457 2398 4532 6213 7255 9256
0531 2621 4650 6231 7371 9288
0567 2673 4704 6274 7616 9289
0570 2755 4720 6378 7686 9328
0600 2998 4847 6410 7907 9543
0652 3027 5033 6443 7920 9562
0779 3094 5211 6540 8285 9578
1081 3332 5257 6765 8311 9727
1252 3363 5473 6826 8421 9738
1318 3399 5526 6831 8479
1374 3634 5703 6845 8491

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 349578
2nd Prize Rs.7000/- 97171
3rd Prize Rs.3500/-
19459 22899 23338 27023 30380
33960 37210 40563 48785 75228
4th Prize Rs.200/-
1038 1629 1822 4212 4832
5853 5873 7689 7992 9089
5th Prize Rs.100/-
0156 3549 6300 6498 7333
8298 8830 9621 9638 9727
6th Prize Rs.50/-
0033 1089 2645 4066 6470 8385
0060 1161 2668 4092 6737 8544
0167 1263 2771 4195 6768 8922
0249 1319 2834 4202 7178 8971
0268 1345 2914 4232 7241 8990
0324 1447 2931 4367 7244 9050
0403 1639 3177 4511 7310 9149
0441 1691 3303 4679 7350 9285
0561 1695 3434 4743 7358 9389
0584 1771 3463 4885 7584 9473
0626 1838 3628 5014 7587 9514
0645 1859 3677 5198 7678 9550
0661 2009 3705 5467 7798 9865
0756 2263 3716 5858 8061 9920
0843 2296 3776 5992 8146 9950
0930 2463 3839 6038 8323
0986 2642 3941 6286 8345

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 721573
2nd Prize Rs.7000/- 61020
3rd Prize Rs.3500/-
06735 17374 35839 38059 53788
60985 69006 73142 84180 96877
4th Prize Rs.200/-
0021 3399 4760 5231 6300
6387 8316 8503 8838 9304
5th Prize Rs.100/-
0516 0852 0859 2045 3683
4032 5013 7071 7594 9722
6th Prize Rs.50/-
0201 1866 3397 5686 7126 8532
0358 1962 3483 5742 7156 8569
0383 1990 3572 5901 7233 8641
0415 2096 3726 6009 7286 8687
0441 2395 3777 6012 7394 8801
0682 2475 3779 6054 7457 9109
0996 2599 4176 6132 7469 9127
1100 2679 4314 6248 7491 9257
1176 2761 4682 6294 7507 9277
1212 2786 4765 6297 7728 9343
1238 2824 4824 6346 7782 9656
1250 2932 4851 6377 7993 9731
1344 2971 4864 6442 8102 9749
1412 2990 5151 6507 8151 9907
1443 3186 5250 6628 8194 9954
1496 3286 5340 6640 8198
1645 3365 5478 6773 8340

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 356197
2nd Prize Rs.7000/- 73106
3rd Prize Rs.3500/-
05561 13759 36974 37961 52871
57810 62104 73321 75319 87406
4th Prize Rs.200/-
2248 3185 4172 5103 6593
8510 9109 9343 9545 9999
5th Prize Rs.100/-
2119 2330 3557 5176 5939
6402 6540 7220 7413 8205
6th Prize Rs.50/-
0205 1984 3336 5397 7008 8337
0367 2004 3452 5598 7033 8363
0438 2032 3746 5602 7059 8537
0685 2108 3828 5646 7137 8630
0718 2128 4167 5947 7167 8654
0733 2199 4239 6000 7286 9075
0960 2309 4419 6112 7391 9254
1087 2354 4440 6181 7469 9323
1174 2405 4647 6276 7648 9457
1185 2652 4672 6405 7693 9527
1196 2680 4737 6447 7799 9630
1198 2765 4822 6519 8069 9814
1220 2839 4898 6564 8132 9821
1480 2892 4975 6617 8157 9863
1693 2944 5116 6653 8245 9887
1811 3235 5175 6918 8319
1950 3258 5305 6948 8320

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 961141
2nd Prize Rs.7000/- 64205
3rd Prize Rs.3500/-
20817 28423 33046 38811 45954
48148 67016 74910 84635 95210
4th Prize Rs.200/-
0334 3133 3340 4491 6290
6455 7423 8272 8572 9573
5th Prize Rs.100/-
0187 0833 1205 4815 7334
7624 7730 8532 8899 9905
6th Prize Rs.50/-
0002 2156 3902 5546 7354 9144
0025 2197 3924 5710 7483 9170
0095 2261 3997 5805 7526 9259
0440 2305 4051 6174 7538 9336
0508 2678 4069 6323 7666 9352
0586 2679 4208 6488 7766 9466
0862 2698 4342 6489 7876 9673
1116 2839 4361 6584 8011 9683
1264 2970 4416 6624 8400 9710
1277 3150 4426 6705 8429 9762
1320 3256 4667 6751 8567 9791
1413 3309 4680 6921 8702 9834
1430 3353 4792 7100 8737 9839
1559 3437 4929 7134 8767 9924
1700 3471 5015 7271 8808 9951
2142 3566 5063 7344 9065
2146 3687 5523 7348 9078

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 822638
2nd Prize Rs.7000/- 29641
3rd Prize Rs.3500/-
43534 57037 62184 64229 64913
67147 68306 68482 77905 94314
4th Prize Rs.200/-
0685 0922 5899 6330 6482
7178 8388 9377 9447 9789
5th Prize Rs.100/-
1027 1139 1272 1502 2371
3987 4242 6016 6474 9387
6th Prize Rs.50/-
0499 1671 2787 4793 6536 8497
0679 1755 2874 4820 6572 8527
0847 1821 3059 4964 6591 8585
0890 1828 3084 5012 6674 8639
0930 1849 3225 5055 6681 8672
0955 1878 3265 5191 6682 8777
0960 1948 3629 5243 6800 8906
1035 2061 3785 5445 6826 9020
1204 2099 3889 5447 6920 9108
1218 2256 4053 5570 6977 9218
1264 2261 4063 5713 7461 9221
1277 2263 4370 5900 7610 9422
1296 2337 4376 6031 7823 9471
1431 2342 4440 6061 7859 9759
1450 2345 4516 6072 7961 9928
1520 2386 4628 6172 8228
1646 2562 4673 6361 8247

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 714726
2nd Prize Rs.7000/- 78521
3rd Prize Rs.3500/-
11594 12991 36622 48398 60176
62342 68400 73775 89728 96310
4th Prize Rs.200/-
1320 1492 2414 2465 2944
3927 5214 8335 8353 8790
5th Prize Rs.100/-
0749 1873 2184 3621 4970
5077 5324 5860 8308 8910
6th Prize Rs.50/-
0057 1405 2945 4968 6565 7889
0105 1416 3148 5053 6676 7993
0149 1557 3151 5148 6707 8332
0227 1570 3590 5246 6960 8712
0296 1590 3626 5348 6973 8786
0315 1621 3627 5549 6995 8894
0367 1769 3659 5640 6996 8896
0385 1784 3963 5813 7227 8971
0424 1860 3965 5929 7232 8979
0510 1958 4121 6107 7277 9463
0594 2088 4183 6220 7492 9670
0791 2245 4267 6275 7551 9722
0887 2532 4492 6364 7559 9756
1003 2653 4547 6400 7568 9825
1165 2682 4713 6487 7743 9979
1214 2715 4815 6525 7815
1242 2783 4908 6540 7844

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 189294
2nd Prize Rs.7000/- 39949
3rd Prize Rs.3500/-
00606 20077 25351 25672 27176
28381 30816 38810 50151 65959
4th Prize Rs.200/-
0887 1694 1893 2807 3119
3316 4141 4591 6506 6887
5th Prize Rs.100/-
0222 0672 2118 4243 7495
7649 8102 9213 9607 9833
6th Prize Rs.50/-
0023 2364 3923 4848 7195 8342
0122 2365 4232 4878 7234 8345
0316 2371 4254 4947 7235 8356
0579 2394 4351 5347 7238 8358
0801 2635 4463 5837 7353 8530
1151 2675 4476 5931 7456 8588
1235 2709 4515 5942 7457 8599
1253 2875 4562 6147 7483 8723
1263 2987 4629 6237 7511 8735
1313 3135 4641 6423 7517 8814
1323 3264 4662 6437 7623 9398
1571 3482 4674 6463 7648 9471
1644 3512 4727 6473 7737 9483
1648 3557 4734 6579 7848 9738
1941 3658 4747 6624 7982 9746
1971 3809 4762 6783 8253
1989 3862 4772 6985 8280

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 472212
2nd Prize Rs.7000/- 86541
3rd Prize Rs.3500/-
00660 06667 21356 37178 41372
49978 55713 77685 90935 98078
4th Prize Rs.200/-
0066 0098 2682 3435 4626
5197 5968 6161 8368 9115
5th Prize Rs.100/-
2674 2902 4331 4357 4614
4690 5937 6268 7325 8250
6th Prize Rs.50/-
0149 1610 4075 5237 6424 8164
0191 1749 4246 5282 6515 8431
0335 1846 4354 5343 6593 8517
0359 1874 4454 5538 6659 8548
0617 2196 4460 5613 6921 8608
0624 2329 4576 5642 7001 8798
0789 2618 4623 5743 7086 8823
0955 2663 4696 5865 7116 8933
1083 2768 4781 5965 7324 8971
1261 3009 4822 6026 7629 9186
1293 3010 4823 6126 7765 9230
1320 3077 4857 6148 7913 9386
1354 3390 4964 6223 7942 9387
1387 3489 4984 6262 7993 9476
1429 3688 5056 6287 8056 9748
1479 3927 5139 6333 8096
1481 4019 5204 6362 8127

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 175518
2nd Prize Rs.7000/- 95421
3rd Prize Rs.3500/-
07690 17686 19464 31038 44141
64001 78306 78440 82884 97094
4th Prize Rs.200/-
1489 2254 2446 2713 2736
2918 4662 7221 8915 8943
5th Prize Rs.100/-
0266 0397 0973 3822 4526
5599 7297 7541 8433 8542
6th Prize Rs.50/-
0039 1248 2779 4230 6841 8250
0059 1549 2799 4266 6862 8332
0060 1552 2854 4710 6911 8396
0088 1555 2891 4799 7004 8496
0215 1559 2947 4987 7065 8800
0249 1574 2967 5024 7128 8851
0306 1611 3005 5247 7151 8969
0357 1852 3220 5305 7411 8973
0528 1854 3245 5315 7729 9019
0547 2089 3433 5391 7907 9024
0729 2187 3472 5682 7944 9036
0791 2252 3616 5766 7955 9255
0957 2264 3650 6229 8038 9552
1024 2323 3712 6695 8073 9854
1165 2480 3725 6702 8087 9928
1199 2526 3848 6781 8095
1217 2622 4106 6826 8234

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 351105
2nd Prize Rs.7000/- 51640
3rd Prize Rs.3500/-
16302 16693 27569 49324 62564
73119 73503 73732 84680 95244
4th Prize Rs.200/-
2879 3335 4139 5121 5426
5600 5972 6590 7563 8707
5th Prize Rs.100/-
0473 2036 3232 3857 3867
4478 4880 4944 5246 5266
6th Prize Rs.50/-
0046 1345 3305 5043 6758 8334
0123 1432 3332 5258 6862 8418
0125 1480 3408 5372 6868 8427
0142 1514 3440 5437 6938 8638
0169 1546 3509 5539 6987 8978
0174 1630 3536 5595 7308 9221
0338 1886 3632 5667 7551 9315
0460 2043 3808 5781 7619 9420
0723 2146 3940 5783 7650 9597
0734 2162 4081 5797 7651 9600
0831 2781 4408 5811 7681 9638
0874 2958 4482 5835 7810 9643
0955 3032 4765 6114 7860 9652
1065 3033 4800 6146 8017 9679
1242 3079 4883 6157 8021 9843
1268 3140 4958 6288 8137
1286 3176 4967 6607 8266

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 583309
2nd Prize Rs.7000/- 72584
3rd Prize Rs.3500/-
15321 15565 26446 26780 37649
48160 48777 59324 59667 61504
4th Prize Rs.200/-
1787 4174 4431 4624 7228
7644 8759 8783 9498 9722
5th Prize Rs.100/-
0651 0815 1484 2041 3123
5071 5484 6338 7515 7976
6th Prize Rs.50/-
0027 2512 4265 5581 7329 8624
0051 2585 4326 5608 7422 8626
0081 2629 4348 5749 7424 8826
0272 2641 4418 5987 7428 8984
0281 2686 4611 6019 7484 9018
0426 2779 4696 6053 7772 9113
0648 2864 4943 6080 7876 9118
0784 2916 4949 6270 7929 9133
0791 3145 4960 6279 7994 9178
0995 3212 4974 6344 8049 9260
1102 3437 5028 6562 8050 9609
1117 3480 5093 6565 8055 9698
1316 3499 5164 6576 8147 9717
1816 3838 5181 6722 8211 9885
1909 3984 5264 6789 8269 9909
1935 4008 5373 6807 8432
1979 4184 5454 7200 8598

# ఎపి నిపుణుల బృందం

>> జరిగినట్లు తెలిసింది. కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌కు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు, గేటు నిర్మాణానికి తక్షణమే ఆయన అనుమతినిచ్చిటన్లు తెలిపిన బోర్డు కార్యదర్శి ఓ.ఆర్.కె.రెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల జలాశయంగా ఉన్న తుంగభద్ర డ్యాం అందరి అభిప్రాయాలను తీసుకొని గేటును అమర్చే కార్యాన్ని చేపడతామని చెప్పారు. అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి తదితరులు డి.సి.ఎం. శివకుమార్‌ను కలిసి చర్చించడం కనిపించింది. మరొకవైపు శాశ్వతంగా గేటు నిర్మించే బదులు అత్యవసరంగా స్టాప్ లాక్ గేటును తక్షణమే అమర్చి నదిలోకి అపారంగా వదులుతున్న నీటిని అరికట్టాలన్న సూచన కూడా ఆంధ్ర నుంచి వచ్చిన నిపుణుల బృందం సూచించినట్లు తెలిసింది. స్టాండర్డ్‌గా క్రస్ట్ గేటు నిర్మాణానికి చాలా సమయం పడుతున్నందున జలాశయంలో సగం నీటినైనా కాపాడుకునేందుకు కొట్టుకుపోయిన 19వ గేటును పూర్తిగా మూసివేసి, అక్కడనీరు పారకుండా నియంత్రించేలా స్టాప్ లాక్ గేట్‌ను అమర్చే నిర్ణయం తీసుకున్నట్లు తుంగభద్ర బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. కాగా ఆదివారంనాడు లక్ష క్యూసెక్కులకు పైగా డ్యాం నుంచి దిగువకు అన్ని క్రస్ట్ గేట్ల నుంచి నీరు వదలగా సోమవారంనాడు 1.45 లక్షలకు పైగా క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలారు. దీంతో సోమవారం ఒక్కరోజే 8 టీఎంసీల నీరు నదిలోకి వృథాగా పారింది. తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతంలో ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. డ్యాం అవుట్ ఫ్లో ప్రమాణాన్ని మరింత పెంచే అవకాశం లేకపోలేదు. సోమవారం రాత్రి నుంచి 1.50 లక్షల క్యూసెక్కులు నదిలోకి వదిలే అవకాశం ఉంది.

# పయ్యావుల భేటీ

>>పయ్యావుల సంబంధిత ఉన్నతాధికారులతోనే బేటీ అయ్యే అవకాశం ఉంది. మరో పక్క రాష్ట్ర ఎక్సైజ్., భూగర్భగనుల శాఖామంత్రి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఆయన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడిని, భూగర్భగనుల శాఖా మంత్రిని కలిసారు. ఆయా శాఖల మంత్రులను కేంద్రమంత్రులతోను, అధికారులతోను స్వయంగా కలిసి సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలోనే మంత్రుల ఢిల్లీ పర్యటనలు జరుగుతున్నాయి.

# సంచలనమైన స్వామీజీ!

>>శాఖకు చెందిన ఎస్ఐ శ్రీకాళహస్తి డివైయస్‌పి పరమేశ్వరరెడ్డి, సిఐ గోపి వారి సిబ్బంది జిల్లా ఎస్‌పి ఆదేశాలతో విచారణ జరిపారు. అయితే 9 రోజుల క్రితం ఆశ్రమం నుంచి నిష్క్రమించిన స్వామిజి శనివారం తిరుమలేశుని దర్శించుకొని తలనీలాలు సమర్పించుకున్నారు. తరువాత పవిత్ర జీవనది స్వర్ణముఖి తీరాన వెలసిన శుక్రబ్రహ్మాశ్రమంలో విడిది చేసారు. అయితే మొదట ఆయనకు ఆశ్రయం కల్పించిన పీఠాదిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి సోమవారం పోలీసుల హల్ చల్, సోషల్ మీడియాలో సమాచారంతో వాస్తవాలేమిటో తెలుసుకున్నారు. గురూజీ మహారాజ్ ఇక్కడ బస చేయటానికి కారణాలు తెలుసుకున్నారు. శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి జెనారస్ యూనివర్శిటీలో చదివే సమయంలో గురుశరణానంద మహారాజ్ క్లాస్‌మెట్ అని గుర్తించారు. కారణాలు తెలుసుకున్న ఆశ్రమ పీఠాధిపతి విశ్రాంతి కోసం ఇక్కడే ఉండాలని సూచించారు.

**పోలీసు వర్గాల్లో ఉత్కంఠ:**

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉదాసీన ఆశ్రమం పీఠాధిపతి గురుశరణానంద మహారాజ్ శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమంలో బస చేసారని తెలుసుకున్న పోలీసు వర్గాల్లో ఉత్కంఠత చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రానికి స్వామి ఆశ్రమంలో మధుర స్వామి బస చేసి ఉన్నారని తెలుసుకున్న ఢిల్లి, తిరుపతి జిల్లా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక్కడ పరిస్థితిని డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐ గోపి వారి సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు.

**గురూజీ మహారాజ్ తిరుగుపయనం**

శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమంలో మానసిక ప్రశాంత కోసం తలదాచుకున్న గురుశరణానంద మహారాజ్ వివిధ వత్తిడులతో తమ సొంత ఆశ్రమానికి తిరుగుపయనమయ్యారు. సోమవారం ఉదయం నుంచి ఆశ్రమంలో ఉత్కంఠత చోటు చేసుకుంది. పోలీసుల హైరానాలతో సాగింది. అంతేకాక మధురలోని వారి ఆశ్రమంలో కూడా గందరగోళ పరిస్థితి చోటు చేసుకోవటంతో మహారాజ్ శిష్యబృందం ఒప్పించారు. దాంతో ఆశ్రమ ఆవరణలోని కృష్ణుని గుడిలో స్వామి విగ్రహాన్ని దర్శించుకున్నారు. అలాగే శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన చివరికి అన్యమనస్కంగానే తిరుగు పయనమయ్యారు. వారు చెన్నై వెళ్లి అక్కడ నుంచి మధురకు వెళ్లటానికి నిర్ణయించారు. సోమవారం నుంచి చోటు చేసుకున్న ఉత్కంఠతకు కొసమెరుపుగా తెర పడింది. కాగా శ్రీకాళహస్తీశ్వం స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
అష్టమి ఉ.9.31,
విశాఖ ఉ.10.43
వర్జ్యం మ.2.58-4.40,
దు.ఉ.8.31-9.22,
2) రా.11.49-12.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. వివాదాలకు, కోపతాపాలకు చాలాదూరంగా ఉండండి.

**వృషభం :** పారిశ్రామిక, రాజకీయ వర్గాలవారు విదేశీ పర్యటనలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వృత్తి - వ్యాపారాలు విస్తరిస్తారు.

**సింహం:** ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు పొందుతారు. ప్రయాణాలు చేస్తారు.

**కన్య :** ఋణబాధలనుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన పనులలో అవాంతరాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. బంధువుల కలయిక.

**వృశ్చికం:** అదనపు బాధ్యతలు మీదపడతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**ధనుస్సు:** పరపతి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికంగా వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** ఆత్మీయులనుండి వచ్చిన ఆహ్వానాలవల్ల ఆనందం కలుగుతుంది. వస్తు లాభం.

**మీనం :** మానసిక ప్రశాంతత. వృత్తి - వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అమరావతి నిర్మాణానికి యువజన క్రీడా మంత్రి

# రాంప్రసాద్ భారీ విరాళం


అమరావతి నిర్మాణానికి భారీ విరాళాన్ని చెక్ రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందిస్తున్న మంత్రి రాంప్రసాద్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నిర్మాణానికి రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి ప్రసాద్ భారీ విరాళం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అందజేసారు.సోమవారం ఆయన యువజన సర్వీసులపై సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించిన అనంతరం రూ.3,01,116 చెక్కును ముఖ్యమంత్రికి అందజేసారు. అమరావతి అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి అపూర్వమని ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ అన్నారు.ఆయన కృషికి తాను కుడా అండగా ఉండాలనుకుంటున్నట్లు తెలిపారు.ఇది పౌరునిగా తన స్పందన అన్నారు.అందుకే ఈ మొత్తం ఆయన మొదటి నెల జీతం అమరావతి నిర్మాణానికి ఇస్తున్నట్లు తెలిపారు.అమరావతి నగర నిర్మాణానికి నేడు యువజనోత్సవం సందర్భంగా ఉన్నత స్థానాల్లో ఉన్న ఎన్ఆర్ఐ యువత,జాతీయంగా ఉన్నత స్థాయిలో ఉద్యోగాల్లో,వ్యాపారాల్లో ఉన్న వారు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏపీకి కీ హర్ట్స్ లాంటివని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ రెండింటి నిర్మాణం మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం ముందుకు రావాలన్నారు.రాష్ట్రంలో యువజన క్రీడలను వృద్ధి చేసేందుకు,ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని అంతకు ముందు సీఎం చంద్రబాబు రవాణా,యువజన క్రీడాశాఖపై నిర్వహించిన సమీక్షలో వ్యాఖ్యానించారు. బస్సులో స్త్రీలకు ఉచిత ప్రయాణంపై స్పష్టమై విధానం అమలు చేస్తామన్నారు. జాతీయ రహదారులన్నింటిని అమరావతికి అనుసంధానం చేసే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అమరావతికి నేరుగా ఏ ప్రాంతం నుంచైనా సులభంగా చేరు మార్గాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

# రాష్ట్రంలో మద్యం ధరల తగ్గింపు

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన మద్యం విధారం రూపొందిస్తున్న ఏపీ ప్రభుత్వం ధరలు భారీగా తగ్గించే దిశగా చర్యలు చేపట్టనున్నది.మద్యం ధరలు తగ్గించడం ద్వారా అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి లిక్కర్ అక్రమ రవాణాను అరికట్టాలనుకుంటుంది.ఈ క్రమంలో తక్కువ ధర కేటగిరీలో ప్రముఖ బ్రాండ్ల క్వార్టర్ బాటిల్‌ను రూ.80 నుంచి రూ.90కే విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ధర తగ్గినా నాణ్యత మాత్రం బాగుండేలా అధికారులు చర్యలు తీసుకుంటూన్నరు. తక్కువ ధర కేటగిరిలో గత ప్రభుత్వం క్వార్టర్ బాటిల్‌ను రూ.200 కు విక్రయించింది. అప్పట్లో అధిక ధరలకు మద్యం కొనలేక యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. గత ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో గంజాయి వినియోగం పెరిగిందని అధ్యయంలో తేలినట్లు ప్రభుత్వం చెబుతోంది. అక్టోబర్ నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురానున్న ప్రభుత్వం ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు ఆయా చోట్ల అమలు చేస్తున్న మద్యం విధానాలను అధ్యయనం చేశారు. ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మద్యం కొనగోళ్లపై ఆయా కంపెనీలతో ఎక్సైజ్ శాఖ అధికారులు చర్చించారు. అన్ని రకాల ఎంఎన్‌సీ బ్రాండ్లకు అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల మొదటి వారంలో ప్రముఖ బ్రాండ్లుక అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# విజయవాడలో వివాహిత అనుమానాస్పద మృతి


మృతురాలు హైమవతి

**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నున్న పీఎస్ పరిధిలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. మహేశ్వరి టవర్స్ ఐదో అంతస్తు నుంచి దూకి స్పాట్‌లోనే చనిపోయింది. మృతురాలు కంద్రికకు చెందిన హైమావతి గా గుర్తించారు. పోలీసులు. భర్తతో విభేదాల కారణంగా దూరంగా ఉంటోంది హైమావతి. మహేశ్వరి టవర్స్ మహేష్ అనే యువకుడితో కలిసి సహజీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మహేష్ వేరే అమ్మాయితో మాట్లాడుతూన్నడని ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ విషయం శ్రీ నగర్ కాలనీకి చెందిన భవాని అనే స్నేహితురాలికి చెప్పుకుని బాధపడింది హైమావతి. భవానితో కలిసి మహేష్‌ను అడిగేందుకు వచ్చిన మహేశ్వరి టవర్స్ కు వెళ్లింది. కాసేపటికి తాము చూస్తుండగానే కిందకు దూకిందని హైమావతి కిందకు దూకిందని స్నేహితురాలు భవాని చెబుతోంది. అయితే ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పలు అనుమానాలు వ్యక్తమవుతుంది.

# విక్రమ్ సారాభాయ్ జీవితం స్ఫూర్తి దాయకం

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సారాభాయ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రవేత్తల ఆలోచనలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. అంతరిక్షంలో గణనీయమైన విజయాలకు విక్రమ్ సారాభాయ్ కృషే కారణమని, ఆయన స్ఫూర్తితో మరిన్ని పరిశోధనలు ఆవిష్కృతం కావాలని పవన్ ఆకాంక్షించారు.

# అన్యాక్రాంతమైన భూముల సమస్యలు పరిష్కారం

### - 45రోజులుపాటు రెవెన్యూ సదస్సులు: మంత్రి సత్యప్రసాద్



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోఅన్యాక్రాంతమైన భూములకు సంబంధించి రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 16వతేదీ నుండి 45రోజులు పాటు రెవెన్యూసదస్సులు నిర్వహించి, అందులో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి భయపడుతున్నారని, ఆ సమాచారం తన వద్దకు వచ్చిందన్నారు. ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. అలాంటి వారికోసం ప్రత్యేకంగా కాల్‌సెంటర్ ఏర్పాటుచేసి వారి నుండి ఫిర్యాదులను తీసుకుని ,పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని తెలిపారు. వందల సంవత్సరాలుగా అన్యాక్రాంతమైన అసైన్‌మెంట్ భూములును పరిశీలించి, వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తారని మంత్రి తెలిపారు. 2047 విజన్‌తో రాష్ట్రమేగాక దేశం కూడా అన్ని విధాలా అభివృద్ధిచెందాలని, నంబర్‌వన్‌గా ముందుకెళ్ళాలని ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ఆయన లక్ష్యం, ఆశయం నెరవేరేలా మంత్రులు కలసికట్టుగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రమేగాక దేశం కూడా మున్ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. విద్యుత్‌శాఖమంత్రి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలునచ్చే మెచ్చే విధంగా పాలన సాగిస్తున్నామని, గత ఐదేళ్ళలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి జరగలేదన్నారు. రాష్ట్రప్రజలపై తొమ్మిదిసార్లు ఛార్జీల భారం మోపిన వైసిపి ప్రభుత్వం కొట్టుకుపోయేలా ప్రజలు బుద్ధిచెప్పారన్నారు.

# సెంట్రల్ జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత

### - గంజాయి కేసులపై దృష్టి సారిస్తున్నాం - సైకియాట్రిస్టులను అందుబాటులో ఉంచుతాం: హోం మంత్రి వంగలపూడి అనిత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 12, (ప్రభాతవార్త) :** క్షణికావేశంలో చేసిన తప్పులలకు జైలు జీవితం గడుపుతున్న ఖైదీలు బయటకు వెళ్లాక నేర ప్రవృత్తి వైపు వెళ్లకుండా ఉండేందుకు ప్యూయల్ అవుట్ లెట్స్, ప్రిజన్స్ కేఫ్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర విపత్తుల నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఇన్నిస్‌పేట సమీపంలో ఉన్న సబ్ జైలు ఆవరణలో ఏపి ప్రిజన్స్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభించిన అనంతరం సెంట్రల్ జైలు, మహిళా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జైలు ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రిజన్స్ కేఫ్‌ని మంత్రి అనితి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హోం మంత్రి అనిత మాట్లాడారు. మానవతా దృక్పదంతో ఖైదీలకు మంచి ప్రవర్తన కలి ్గంచడంలో భాగంగానే ప్రిజన్స్ కేఫ్, పెట్రోలు బంకు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 16 సబ్ జైళ్లు, రెండు సెంట్రల్ జైళ్లు, ఒక స్పెషల్ జైలు ఉండగా, ఒక బోస్టన్ జైలు కడుతున్నట్లు వివరించారు. జైళ్లలో మొత్తం 3వేల 483 మంది ఖైదీలు ఉన్నారని,, ఉండాల్సిన సంఖ్య కంటే అధికంగా 700 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. రాజమండ్రిలో 1200 మంది సామర్థ్యానికి అదనంగా 50 మంది ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయి కేసులపై ఎక్కువ దృష్టి పెట్ట ్టమని, రాష్ట్రంలో 1700 మందిని అరెస్టు చేయగా, అందులో ఒక్క విశాఖలోనే వెయ్యి మందది వరకు ఉన్నారని అలాగే రాజమండ్రి జైలులో 376 మంది ఉన్నారని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి కేసుల్లో అరెస్టయిన వారి కోసం సైకియాట్రిస్టులను ఏర్పాటు చేసి. అవగాహన కల్పించడంతో పాటు డి ఎడిక్షన్ సెంటర్స్ కూడా పెట్టాలని భావిసు ్తన్నట్లు ఆమె చెప్పారు. సెంట్రల్ జైలు, మహిళా జైలు చూశాక అక ్కడి ఇబ్బందులు, సౌకర్యాలు గురించి తెలుసుకున్నామని ఆమె తెలిపారు. స్నేహ బ్లాక్ చూసిన తర్వాత భావోద్వేగానికి గురయ్యామని హోం మంత్రి అనిత చెప్పారు. ఈ రాష్ట్రాన్ని సుదర్ఘకాలం పాలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని చేయని నేరానికి 53 రోజుల పాటు జైలులో ఉంచడం దారుణమని అందుకే ఆయనని పెట్టి ్టన స్నేహ బ్లాక్‌ని చూడగానే తట్టుకోలేక పోయానని చెప్పారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.2కోట్ల 97లక్షలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మకు భక్తులు రు.2కోట్ల 97లక్షల 47వేల 668లను కానుకలుగా సమర్పించుకున్నారు. సోమవారం జరిగిన హుండీలెక్కింపులను ఇఓ కెఎస్ రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన కానుకల వివరాలను ఆయన తెలిపారు. బంగారం 410 గ్రాములు, వెండి 5కెజిల 280 గ్రాములు, విదేశీ కరెన్సి అయిన యుఎస్ఎ డాలర్లు 971 పౌండ్లు, ఆస్ట్రేలియా డాలర్స్ 875, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, ఒమన్ 3.5 రియాల్స్, 9బైంసాలు, కెనడా 35 డాలర్లు, యూరప్ 30 యూరోలు, మలేషియా రింగెట్స్ 62, సౌది రియాల్స్ 107, సౌతాఫ్రికా 50 గ్రాండ్స్, 280 థాయిలాండ్ భట్స్, 17 కతార్ రియాల్స్ తో పాటు ఆన్‌లైన్ ద్వారా రు.56,320ల ను భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారు. ఈ లెక్కింపుల్లో వన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు, ఆలయ డిప్యూటి ఈఓ లీలాకుమార్‌లు పాల్గొన్నారు. దుర్గ మ్మ ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్ ఎస్ సత్యనారాయణ పరిశీలించి పలు ఆదేశాలిచ్చారు. ముఖ్యంగా నిత్యాన్నదానం, ప్రసాదాలు తయారుచేసే పోటును పరిశీలించిన కమీషనర్ పలు వివరాలు ఇఓ కెఎస్ రామారావును అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపై పలు ఆదేశాలను ఇచ్చారు. అలాగే భద్రతా ఏర్పాట్లపై భక్తులకు ఆలయంలో అందుతున్న సేవలను ఇఓ ఆలయాధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారికి పలు సూచనలు చేశారు. దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సికింద్రాబాద్‌కు చెందిన బి భానుప్రసాద్, బి సత్యవతి దేవి, కుటుంబసభ్యులు రు.1,11,116ల విరాళాన్ని సోమవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు. దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా సోమవారం ద్వాభాష్యం కళ్యాణి శిష్యబృందం వారి సంగీత విభావరి ఆద్యంతం రసభరితంగా కొనసాగింది. దుర్గమ్మను కీర్తిస్తూ వారు గణగణమునకు పతియైన గణపతి దొరకు జయం, ఎట్లా నిన్నెత్తుకొందునమ్మ వరలక్ష్మి నిన్ను, లక్ష్మి రావే మా యింటికి, భవానీ శంకరీ పార్వతి, మహిషాసుర మర్ధని భువనామన మోహిని, కృష్ణలాలి నందుని కృష్ణలాలి, వరలక్ష్మి మాయమ్మ సిరులీయమ్మ అంటూ ఆలపించిన కీర్తనలు డోలలాడించాయి.

# 2019 ఎన్నికల కేసుల్లో టిడిపి నేతలు కోర్టుకు హాజరు



**తిరుపతి,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నియోజకవర్గంలో అసెంబ్లీ పరిధిలో 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన గొడవలకు సంబంధించిన కేసులో తిరుపతి టిడిపి నేతలు సోమవారం కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో అప్పటి తిరుపతి తూర్పుపోలీసులు నమోదు చేసి ఇందులో టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, పుష్పావతియాదవ్, కృష్ణయాదవ్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ సుధారాణి, సూరాసుధాకర్‌రెడ్డి తదితరులు కోర్టుకు మొదటి వాయిదాకు హాజరయ్యారు.

# ఆటో పార్కు ఏర్పాటుచేయాలి

### - 24వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు తరలి వచ్చిన ప్రజలు



**మంగళగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్నామంటే చాలు...క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప ్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.దీంతో తమ కష్టాలు విన్నవించ ుకునేందుకు "ప్రజాదర్బార్"కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎంఎస్ఎంఈ ఆటోపార్కు ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నిషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిసి కోరారు.మంచానికి పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరిక చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు.భర్తలేని తాను ముగ్గ ్గురు పిల్లలతో 26 ఏళ్ళుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తునా ్ననని,ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెరువు మరియమ్మ కోరారు.విద్యుత్ బిల్లు అధికంగా వచ ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్దరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు.హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికేట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు. ఎంపిఏ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు.ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ జిల్లాలో జరిగిన భూఆక్రమాలపై విచారణ చేసి సామాన్యులమై తమకు న్యాయం చేయాలని విశాఖజిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందని కె.అప్పారావు,కె.శ్రీను,కె.అప్పలరాజు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.వంశపారంపర్యం గా తమకు సంక్రమిం చిన భూములను గత ప్రభుత ్వ అండతో వైసిపీ నేతలు కబ్జా చేశారని,అధికారులకు ఫిర్యాదుచేసిన పట్టించు కోలేని ఆవేదన వ్యక్తంచేశారు.

విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు.

## తిరుమల సమాచారం

# 16న తిరుచానూరు పద్మావతి ఆలయంలో వరలక్ష్మీవ్రతం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసంలో వచ్చే రెండవశుక్రవారం వరలక్ష్మీవ్రతం జరుపుకోవడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరు చానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరిపించేందుకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నారు. తిరు చానూరులోని ఆస్థాన మండపంలో 16న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ వ్రతం జరగనుంది. పద్మావతి అమ్మవారు స్వర్ణ రథంపై ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వరలక్ష్మీవ్రతం కరపత్రాలను సోమవారం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్ ,ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ పాల్గొన్నారు.

# మొదటిఘాట్ రోడ్డుపైనే వన్యప్రాణుల సంచారం!

### - కాలినడక మార్గాల్లోనూ అలర్ట్ అయిన టిటిడి



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్త ప్రతినిధి:** దట్టమైన శేషాచలం కొండల మధ్యలో తిరుమలకు ఉన్న రెండు ఘాట్‌రోడ్లలో మొదటిఘాట్ రోడ్డుపైనే చిరుత పులులు, ఏనుగులు, ఎలుగు బంట్లు సంచారం ఎక్కువగా ఉంటుంది. తరచూ ఈ ఘాట్‌లో అటు వాహనదారులు,ఇటు కాలి నడక భక్తులు కలిసే ఏనుగుల ఆర్చి వద్ద, ఏడవమైలు ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో చిరుతపులులు రోడ్డుదాటుతూ కనిపిస్తుండటం జరుగుతుంది. తిరుమల పుణ్యక్షేత్రం కావడంతో ఉదయం నుండి రాత్రి వరకు తిరుమలకు టిటిడి ఉద్యోగులు, స్థానికులు, వ్యాపారులు, ఇతరత్రా పనులపై ద్విచక్రవాహనాలపై అత్యధికంగా ఘాట్‌రోడ్లపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ సమయాల్లో చిరుతపులులు తరచూ వాహనదారులకు కంటపడుతున్నాయి. అయితే సమాచారం అందుకుని టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు శబ్దాలు చేస్తూ వాటిని అడవిలోకి మళ్ళించేస్తారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం వన్యప్రాణులు సంతానోత్పత్తి జరుపుకునే సమయం కావడంతో ఆగస్ట్, సెప్టెంబర్‌మాసాల్లో వన్యప్రాణులు, చిరుత పులులు, ఎలుగుబంట్లు, అడవిలో ఒకచోట నుండి మరోచోటుకు సంచరిస్తూ కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లపై కనిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఏకంగా ద్విచక్రవాహన దారులను రాత్రి 9గంటల వరకే అనుమతించాలని టిటిడి నిర్ణయించింది. భక్తులేగాక స్థానికులు, వ్యాపారులు, టిటిడి ఉద్యోగులు విధులు ముగించుకుని సాయంత్రం తరూవాత ఘాట్‌లో ద్విచక్రవాహనాలపై తిరుపతికి దిగుతుంటారు. రాత్రి 11గంటల వరకు ఇలా వాహనాల్లో దిగుతుంటారు. వీరికి పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేసింది. ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను ఘాట్‌లో అనుమతిస్తామని ప్రకటించింది. అలాగే అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూన్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు కదలికలను గమనించేలా మరిన్ని సిసి ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శేషాచలంలో 200కుపైగా చిరుతపులులు, వందకుపైగా ఏనుగులు సంచారంఉందని తెలుస్తోంది. ఈ రెండు నెలలు కీలకం కావడంతో మొదటిఘాట్‌లో మరింత అప్రమత్తంగా ఉండాలని వాహనదారులను హెచ్చరించింది.

# 18న కల్యాణోత్సవసేవ రద్దు



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చ తోరణంగా విరాజిలు ్లతున్న తిరుమలలో స్వామివారి ఆలయంలో ఈనెల 18వతేదీ ఆదివారం కల్యాణోత్సవం సేవ రద్దుచేసినట్లు టిటిడి ప్రకటించింది. ఈనెల 15వతేదీ నుండి 17వరకు మూడురోజులు స్వామివారి ఆలయంలోపల కల్యాణోత్సవమండపంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. 17వతేదీ రాత్రివరకు వైదిక కార్యక్రమాలు సంపంగిప్రాకారంలో జరుగుతాయి. ఈ కారణంగా 18వతేదీ ఆదివారం కల్యాణోత్సవాన్ని టిటిడి రద్దుచేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరింది.

# తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలపై ఆంక్షలు !

### - చిరుతపులుల సంచారంతో రాత్రి 9గంటల వరకే అనుమతి

### -సెప్టెంబర్ నెలాఖరువరకు ఇవే నిబంధనలు



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతంలో ఆగస్ట్-సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తి జరుపుకునే అవకాశం ఉన్నందున తిరుమల ఘాట్‌రోడ్లలో రాత్రి 9గంటలవరకే ద్విచక్రవాహనాలు అనుమతి ఉంటుంది. ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో, తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో ద్విచక్రవాహనాల ప్రయాణానికి టిటిడి అధికారులు ఆంక్షలు విధించారు. గతంలో మొదటిఘాట్‌లోనేగాక రెండోఘాట్‌లోనూ, కాలినడక మార్గంలోనూ ఆగస్ట్, సెప్టెంబర్‌మాసాల్లో భక్తులపై చిరుతపులులు దాడిచేయడం, ఏకంగా చిన్నారులను హతమార్చిన ఘటనలు విధితమే. ఈ నేపధ్యంలో ఆదివారం రాత్రి మళ్ళీ మొదటిఘాట్‌లో చిరుతపులి సంచారంతో తాజాగా ద్విచక్రవాహనదారులపై టిటిడి విజిలెన్స్,సెక్యూరిటీ విభాగం, టిటిడి అటవీశాఖ అధికారులు కీలక నిర్ణయం తీసుకుని ఆంక్షలు అమలుచేశారు. ఈ ఆంక్షలు రానున్న సెప్టెంబర్ 30వతేదీ వరకు అమలులో ఉంటాయని టిటిడి తెలిపింది. మొదటిఘాట్‌లో చిరుతపులి సంచారం వాహనదారులకు కనిపించడంతో భయంనెలకొంది. అంతేగాక ఈ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తికి అనువైనది కూడా కావడంతో అటవీప్రాంతంలో సంచరిస్తూ దారితప్పి ఇలా ఘాట్‌రోడ్లపై, నడకమార్గాల్లో వస్తుంటాయని ప్రాథమికంగా నిర్ధారించారు. గతంలో జరిగిన తప్పిదాలు, పొరబాట్లు జరగకుండా ముందుజాగ్రత్తగా టిటిడి అధికారులు కూడా ఆంక్షలు అమలుచేసేదిశగా కదిలారు. సోమవారం రాత్రి నుండే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చాయి. శేషాచలం అటవీప్రాంతం తిరుమల సప్తగిరులను ఆనుకుని ఉండటం, తిరుపతివైపు మంగళం,కరకంబాడి, మామండూరు, కుక్కలదొడ్డివరకు వ్యాపించిఉంది. ఇటు చంద్రగిరి, శ్రీవారిమెట్టు, ఏ.రంగపేట, భాకరాపేట, పీలేరువరకు శేషాచలం అడవులు ఉన్నాయి.

ప్రధానంగా తిరుపతివైపు కపిలతీర్థం, మంగళం, కరకంబాడివైపు ఉన్న అటవీ ప్రాంతంలో చిరుతపులులు, ఎలుగుబంట్లు. ఏనుగులు సంచారం ఎక్కువగా ఉంది. ఈ నేపధ్యంలో రెండు ఘాట్‌రోడ్లపై రాత్రి 9గంటల తరూవాత ద్విచక్రవాహనాలను అనుమతించడం జరగదని టిటిడి తెలిపింది. తిరుమల,తిరుపతి స్థానికులు ఈ మార్పును గమనించి సహకరించాలని టిటిడి అధికారులు కోరారు.

వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# ఒలింపిక్స్‌లో భారత్‌కు నిరాశే!

ఒలింపిక్స్ క్రీడల్లో భారత సత్తా చాటిచెపుతారనుకున్న మన క్రీడాకారులను దురదృష్టం వెంటాడింది. అనుకోని పరిస్థితులు, రెజ్లింగ్‌లో ఎదుర్కొన్న అనుభవాలు వెరసి మన క్రీడాకారుల్లో క్రీడోత్సాహాన్ని దెబ్బతీసాయని చెప్పాలి. మొదటిపది స్థానాల్లో అయినా నిలుస్తుందని భావించిన భారత్ క్రీడాభిమానులకు తీవ్ర నిరాశే ఎదురయింది. ఏకంగా 71వ స్థానానికి భారత్ పరిమితం అయింది. మొదటి ఐదు స్థానాల్లో అయితే అమెరికా, చైనా, జపాన్, గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్‌లే నిలిచాయి. వాస్తవానికి ఫ్రాన్స్‌లో జరిగిన ఈ ఒలింపిక్స్ క్రీడల్లో నిబంధనల చట్రంలో మన క్రీడాకారులు కూరుకుపోయారన్నది అంగీకరించాల్సిందే. కొందరు నిబంధనలు అతిక్రమించారనో, బరువు ఎక్కువ ఉన్నారనో ఇలా అనర్హత వేటుకు గురై తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారనే చెప్పాలి. చావుతప్పి కన్ను లొట్టబోయి అన్నట్లు ఆరు పతకాలతోనే తృప్తిపడాల్సి వచ్చింది. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణపతకంతో భారత ప్రతిష్టను దశదిశలా వ్యాపించిన క్రీడాకారుడు నీరజ్‌చోప్రా. మన దేశమే కాకుండా ప్రపంచదేశాలు కూడా అతని క్రీడా పటిమకు నోరెళ్లబెట్టాయి. అలాంటిది ఈసారి ఒలింపిక్స్‌లో కేవలం రజతపతకానికే పరిమితంకావాల్సి వచ్చింది. ఫైనల్‌స్థాయికి చేరుకునే దశలో ఇక కుస్తీలో భారత్‌కు స్వర్ణం ఖాయం అని అందరూ భావించారు. ఆ దశలో కేవలం 100 గ్రాములు బరువు ఎక్కువ ఉన్నారంటూ అనర్హత వేటు వేయడంతో స్వర్ణం సాధిస్తామన్న కోటి ఆశలతో ఉన్న ఈ క్రీడాకారిణి మనోధైర్యం పూర్తిగా దెబ్బతిన్నది. ఏకంగా క్రీడలకే గుడ్‌బై చెపుతున్నానంటూ మాటలకందని మనోవేదనతో వెల్లడించింది. దేశం మొత్తం ఆమెవైపు నిలిచింది. భారతప్రభుత్వం కూడా ప్రత్యేక న్యాయకోవిదుడిని నియమించి ఆమె తరపున చేయాల్సినంతా చేసింది. అయినా కూడా పతకం ఆమెను వరించలేదు. క్రీడలు ముగిసాయి. పతక విజేతలు తమతమ దేశాలకు పెట్టేబేడా సర్దుకుని వెళ్లిపోతున్నారు. ఈతరుణంలో కూడా మూడురోజుల తర్వాత వెల్లడిస్తామని క్రీడా ట్రిబ్యునల్ స్పష్టంచేయడం అందరినీ నివ్వెరపోయేలా చేసింది. ఇక పతకాల పరంగాచూస్తే భారత్‌కు హాకీలో కాంస్యం, అథ్లెటిక్స్ అంటే జావెలిన్‌త్రోలో రజతపతకం. ఇక షూటింగ్‌లో అయితే మూడుపతకాలు కూడా కాంస్య పతకాలే లభించాయి. కుస్తీపోటీల్లో చివరివరకూ పోరాడినా మనకు కాంస్యంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఒలింపిక్స్‌లో ఉగ్రూతలూగించిన క్రీడాకారులను ఈసారి క్రీడల్లో నిరాశా నిస్పృహలు వెంటాడాయి. టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో అయితే లవ్లీనా బోర్గోహైన్ కాంస్యం సాధించింది. మీరాబాయి చాను రజతపతకం సాధించి పతకాలను బోణీ చేసింది. అలాగే బ్యాడ్మింటన్‌లో కూడా పివి సింధు కాంస్యపతకం సాధించింది. రెజ్లింగ్‌లో రవికుమార్ దహియా, భారత హాకీటీమ్ కాంస్యపతకాలు సాధించి భారతప్రతిష్టను ఇనుమడింపచేసారు. నీరజ్‌చోప్రా బెల్లంవీరుడిగా పసిడిపతకం ఒడిసిపట్టుకున్నాడు. భజరంగ్‌పూనియా అయితే ఒలింపిక్స్‌లో ఆరో పతకంచేతపట్టుకున్నాడు. గతంకంటే మెరుగుపడి పతకాలు మరిన్నిసాధిస్తారని భావించిన క్రీడాభిమానులకు మన క్రీడాకారులు ఝలక్ ఇచ్చారు. కేవలం ఆరే ఆరు పతకాలతో వెనుదిరగాల్సి వచ్చింది. బ్యాడ్మింటన్‌లోమనకు పతకం ఖాయం అనుకున్న తరుణంలో పివి సింధుకూడా క్రీడా ప్రపంచాన్ని నిరాశపరిచింది. మొత్తంగాచూస్తే భారత్ లోజరిగిన కొన్ని సంఘటనలు కూడా మనం మరిచిపోకూడదు. ఇవన్నీ పక్కనపెడితే ఫ్రాన్స్ ఒలింపిక్స్‌లో వినేశ్ ఫొగట్‌పై పడిన వేటు అన్నివర్గాలకు ఆందోళన కలిగించింది. ఫైనల్స్‌కు చేరి పసిడిపతకం వచ్చేస్తుందని ఫొగట్‌తోపాటు రెజ్లింగ్ అభిమానులు అందరూ కూడాగట్టినమ్మకంతో ఉన్నారు. ఫైనల్స్‌కు ముందు శరీరకొలతలు, బరువు, ఇతర కొలమానాలన్నింటినీ తీసుకోవడం అనేది ఒలింపిక్స్ నిబంధనల్లో సాధారణమే. అంతకుముందురోజు వరకూ నిద్రాహారాలు మాని బరువు తగ్గిన ఫొగట్ తీరా కొలతలు తీసుకునే సమయంలో 100 గ్రాములు ఎక్కువ ఉందని పక్కన పెట్టేసారు. రియో ఒలింపిక్స్‌లో గాయంతో పోటీలనుంచే వైదొలిగిన ఫొగట్ టోక్యో ఒలింపిక్స్‌లో మాత్రం ఆస్థాయికి తగినట్లు రాణించలేకపోయింది. అందుకు ఆమె శారీరక పరిస్థితులే కారణం. కానీ ప్యారిస్ ఒలింపిక్స్‌లో అర్హత సాధించేందుకు ముందు రోడ్డెక్కాల్సి వచ్చింది. ఆ తర్వాత న్యాయస్థానం ఆశ్రయించి పెద్ద పోరాటమే చేసింది. ఇవన్నీ కూడా ఆమె మానసికస్థితిపై ప్రభావం చూపించాయని క్రీడా నిపుణులవాదన. మొక్కవోని దీక్షతో మోకాలికి శస్త్రచికిత్సను కూడా చేయించుకున్నప్పటికీ తగ్గని క్రీడాస్ఫూర్తితో 50 కిలోల విభాగంలో పోటీకి అర్హత సాధించి అహరహం శ్రమించింది. చివరకు ఫైనల్స్‌కు చేరుతున్న తరుణంలోనే ఆమె పగలు రాత్రి పడిన కష్టం ఆవిరైపోయింది. 53 కిలోల విభాగంలో కష్టమని భావించి పగలు రాత్రికష్టపడి నిరంతర వ్యాయామంతో బరువు తగ్గి 50 కిలోలకు అర్హత సాధించింది. జపాన్, ఉక్రెయిన్, క్యూబా బాక్సర్లను చిత్తుచేసి ఫైనల్‌లోకి ప్రవేశించింది. రెజ్లింగ్ రింగ్‌లోకి వెళ్లే ముందే ఎక్కువ బరువు రూపంలో ఆమెను దురదృష్టం వెంటాడింది. గంపెడాశలతో పారిస్‌కు వెళ్లిన వినేశ్‌చివరకు అంతులేని నిరాశతో వెనుదిరిగింది. ఇప్పుడు మూడురోజుల తర్వాతకాంస్యం నీదేనని పారిస్ ఒలింపిక్స్ క్రీడాట్రిబ్యునల్ చెప్పినావినేశ్‌కు తీసుకునేందుకు మనస్కరించదనే చెప్పుకోవచ్చు. మొత్తంగా చూస్తే ఈసారి ఒలింపిక్స్‌లో మనక్రీడాకారులు రాణించలేకపోవడానికి కారణం వారిప్రతిభ ఒక్కటేకాదని చెప్పాలి. వారిని వెంటాడిన పరిస్థితులు, మానసిక నైరాశ్యంకూడా కొంత తోడయిందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తనభావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కానీ విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనం అవుతాయి.



సాలస్ట్

# ప్రజావాక్కు



## సమయం వృధా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్లు శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృధా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకోని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. జీవితమంటే సుఖదుఃఖాల సంగమం. అపజయానికి కుంగిపోకుండా విజయానికి తొలిమెట్టుగా భావించాలి. వ్యసనాలను పాతిపెట్టాలి. కృషిని ఎక్కుపెట్టాలి. క్రమశిక్షణకు అలవాటు పడిన వారికి లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## తల్లిదండ్రులే మానసిక నిపుణులవ్వాలి

నేటి సమాజంలో తల్లిదండ్రులు కేవలం పిల్లల సంరక్షకులుగా మాత్రమే కాకుండా, వారి మానసిక నిపుణులుగా కూడా మారవలసిన అవసరంఉంది. పిల్లల శారీరక, మానసిక, ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపడంతల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. సమాజంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, భావోద్వేగాలు, ఆలోచనా విధానం సరిగ్గా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులు తమ పిల్లల ఆహారపుఅలవాట్లు, ప్రవర్తన, డబ్బులవినియోగం, ఆరోగ్యం, స్నేహితులు, ఇంటర్నెట్ వాడకం వంటి అంశాలను జాగ్రత్తగా గమనించాలి. ధూమపానం, మద్యపానం లేదా ఇతర మత్తుపదార్థాల వినియోగంవల్ల నోటిలో తారసపడే మార్పులను, తల్లిదండ్రులు సకాలంలో గుర్తిస్తే, పిల్లల జీవనశైలిలోని చెడు అలవాట్లను గుర్తించాలి.

-బడగల సురేష్, శ్రీకాకుళం జిల్లా

## భవిష్యత్ ఒలింపిక్స్‌పై దృష్టిపెట్టాలి

అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఒలింపిక్స్‌లలో మనదేశం ఆశించిన విధంగా పథకాలు సాధించలేకపోయింది. దేశంలో క్రీడా రంగంలో ప్రతిభ కలిగిన వారు చాలా మంది ఉన్నారు. వారికి ఆదాయ రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించి వారికి సరైన సౌకర్యాలు కల్పిస్తే భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించే అవకాశం ఉంటుంది. ఇకనైనా క్రీడలలో నైపుణ్యం ఉన్న వారిని ప్రోత్సహించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని పనులు ఒకే టీచర్ చేయాలి. అందరికీ ఒకే టీచర్ చెప్పాలి. విద్యార్థినీ విద్యార్థులను క్లాసిఫికేషన్ చేయడానికి ప్రతిభగలవారు ప్రతిభాహీనులుగావిభజించి చూడడానికి ప్రభుత్వ పాఠశాలలో అవకాశం ఉండదు. ఒక డాక్టర్ తప్పు చేస్తే ఒక ప్రాణం పోతుంది. ఒక ఇంజినీర్ తప్పు చేస్తే కొన్ని కట్టడాలు కూలిపోతాయి. ఒక టీచర్ తప్పు చేస్తే కొన్ని తరాలు నాశనం అవుతాయి. డాక్టర్లు, ఇంజినీర్లు, టీచర్లు ప్రతిభగలవాలై ఉండాలి. ప్రతిభగల టీచర్లే ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తారు. అయినా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులనుచదివించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటంలేదు. పిల్లల ఆలనాపాలనాపాఠశాలల్లో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులేదే.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## స్థిర ఆదాయ దేశంగా మారాలి

ఇటీవల విడుదలైన ఒక ప్రఖ్యాత రిపోర్టులో భారత్ మధ్యాదాయా దేశం హోదానుండి అల్పాదాయా దేశం వైపుగా ప్రయాణంచేస్తుంది అనే ప్రమాదఘంటిక భారత ఆర్థికవృద్ధి ప్రయాణంలో ఒక గట్టిహెచ్చరిక. అసంఘటిత రంగ కార్మికుల నిజాదాయాలు పెరగకపోవడం, అసంఘటిత రంగంపైన దృష్టిపెట్టకపోవడం, దానికి అనుగుణంగా విధానాల రూపకల్పన జరగకపోవడం మూడు గ్రామీణ ఆర్థికాన్ని నిలబెట్టే ప్రత్యేక ప్రణాళిక లేకపోవడం ఒక కారణంగా కూడా తోస్తోంది. ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ప్రతిపాదించిన ప్రధానమంత్రి ప్యాకేజీ పథకంలో కూడా స్పష్టత లోపించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతంచేయాలి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలే ఇవ్వడం ఉపాధి హామీని మరింత బలోపేతం చేయడం ద్వారా నిజ ఆదాయం పెంచడం సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

## మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

భారత రైల్వేశాఖలో దక్షిణ మధ్యరైల్వే అన్నివిషయాల్లో ఎంతో సమర్థవంతంగా పనిచేసేది. ప్రత్యేకంగా సికింద్రాబాద్ నుండి బయలుదేరే ఏసి భోగిల్లోని లావేటరీలో నీరు వచ్చే పుష్‌బటన్‌లు, కింది వాషర్లు కూడా ఏమాత్రం నీరు రాకుండా ఉండే పరిస్థితి అతిబాధాకరం. ఇప్పటికే ప్రజలు మూడవ ఎసినీ తప్పని పరిస్థితుల్లో తీస్తున్నారు. క్లీన్ ట్రెయిన్ స్టేషన్ అనే నినాదం రాబడి వచ్చే రైల్లో కనీసం నీరు లేని బోగీలను సిద్ధం చేయకుండా తనిఖీ చేయడం అన్ని స్థాయిలను చేపట్టాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

# బంగ్లా పరిస్థితులు ఎటుమారుతాయి?

**హిందువులను, మైనార్టీలనూ, బౌద్ధమతస్థులను నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్న తరుణంలో ఏమాత్రం కొత్త ప్రభుత్వానికి భారతప్రభుత్వం దగ్గర కావడానికి ప్రయత్నించినా భారతదేశంలో చాలా మందికి మింగుడుపడదు. అదీకాకుండా అదును చూసుకొని పాకిస్థాన్, చైనాలు ఈ సందర్భంగా గిల్లికజ్జాలు పెట్టుకోవడానికి ప్రయత్నించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దౌత్యపరంగా కరెక్టు సంబంధాలు కొనసాగించడంవేరు, హసీనా ప్రభుత్వంతో ఉన్నంత సన్నిహితంగా కొత్త ప్రభుత్వంతో ఉండటానికి ప్రయత్నించడం వేరు. భారతదేశం కత్తిమీద సాము చేయక తప్పదు. అయితే రాజకీయాలు ఎప్పుడూ ఒకేతీరుగా ఉండవు. అంతర్జాతీయంగా అనేక కారణాలవల్ల అనేక మార్పులు సంభవించవచ్చు. హసీనా పట్ల సానుభూతి పవనాలు క్రమేపీ ఆమె దేశంలోనే కాకుండా, గ్లోబల్ పరిస్థితులను బట్టి ఇతరదేశాలలో కూడా సంభవించవచ్చు. మార్పుకాలానికి సహజం. బంగ్లాదేశ్ భవిష్యత్తు ఏవిధంగా ఉంటుందో, వేచి చూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

హసీనా బంగ్లాదేశ్‌లో పదవీచ్యుతురాలు కావటంవల్ల భారత దేశానికి ఏం జరగబోతున్నదని చాలా మంది జర్నలిస్టులతోపాటు పేరుగల మీడియా ప్రతినిధులు కూడా దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలోని దౌత్యనిపుణులు సమస్య జటిలతను బేరీజు వేస్తూ సరైన అంచనాలకు ఇప్పటివరకూ రాలేకపోతున్నారు. ఆమె భవిష్యత్తు ఎలా ఉండబోతున్నదీ అన్న ప్రశ్నకు జవాబు చిక్కటం లేదు. భారతదేశం ఆమెకు ఉండటానికి వీలు కల్పించడం కూడా కొన్ని దేశాలు తప్పుపడుతున్నాయి. అసలు బంగ్లాదేశ్‌లోని ప్రభుత్వంతో ఏవిధమైన సంబంధాలు భారతదేశం కలిగి ఉండాలన్నది కూడా దౌత్యనిపుణులు ఇప్పటివరకూ నిర్ధారించలేకపోతున్నారు. హసీనా బంగ్లాదేశ్ వదిలి వెళ్లడం, భారత దేశానికి రావటం పెద్ద సమస్యగానే భావించక తప్పదు. ఆర్థికరంగంలో బార్డర్ సెక్యూరిటీపరంగా, డిఫెన్సు, వాణిజ్యం, ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొల్పే విషయంలో ఇలా ఎన్నిరంగాలలోనూ ఈ మధ్యకాలంలో ఇరు దేశాలు మంచి ప్రగతిని సాధించాయి. 2009లో బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా పగ్గాలు చేతపట్టిన తర్వాత మనదేశంతో మంచి సంబంధాలు పెంచుకోవాలని ఆమె అభిలషించింది. టెర్రర్ కాంప్స్ (ఆమె దేశంలోనివి- బార్డర్స్‌లో ఉన్నవి) నిర్దాక్షిణ్యంగా తొలగించడంలో కృతకృత్యురాలైంది. భారత దేశం పట్ల నేరపూరిత చరిత్రగల వారిని ముఖ్యంగా 20 మందిని దేశం నుంచి బహిష్కరించింది. అంతకుమునుపు ఉన్న ప్రధానమంత్రి ఖలీదా జియా గవర్నమెంట్‌లాకాకుండా హసీనా బార్డర్ టెన్షన్స్, ఇల్లీగల్ ఇమ్మిగ్రంట్స్ వల్ల ఏర్పడిన ఇబ్బందులు విజయవంతంగా డీల్ చేసింది. పెట్రోలింగ్ (బార్డర్ల దగ్గర) ఒప్పందం 2015 చారిత్రాత్మక ఒప్పందం (లాండ్ బౌండరీకి సంబంధించినది) భారతదేశంతో హసీనా ప్రభుత్వం చేసుకుంది. మోడీ -మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాలు బంగ్లాదేశ్‌కు అరమరికలు లేకుండా వాణిజ్యపరంగా కన్సెషన్స్, తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్టుతో ఆర్థిక సహకారం ఇవ్వడం వల్ల ఆర్థిక పురోభివృద్ధి బంగ్లా సాధించగలిగింది. మన సహకారం వల్ల ఆ పొరుగు దేశాల కంటే మిన్నగా ఆర్థికాభివృద్ధి సాధించిన దేశంగా అంతర్జాతీయ ఖ్యాతిని బంగ్లాదేశ్ గడించగలిగింది. రెండు దేశాలూ వాణిజ్యాన్ని పరస్పర సహకారం వల్ల కనెక్టివిటీ బాగా వృద్ధి చేసుకోగలిగాయి. డిఫెన్స్ పరంగా సహకారాన్ని ఇద్దరు అధినేతలు ఇరు దేశాల మధ్య ఉండేట్లు ఒక నిర్ణయాన్ని తీసుకొని ఆచరణ సూత్రాలు రూపొందించారు. ఒక విధంగా హసీనా దేశంలో కఠినంగా వ్యవహరించే విధానంతోపాటు మీడియాను కంట్రోల్ చేయడం, అథారిటీని చెలాయించడం, సివిల్ సొసైటీ గ్రూప్స్ మీద వందల కొద్ది కేసులు పెట్టడం లాంటివి చేసినా అంతర్గత వ్యవహారంగానే భావించిన భారతదేశం సపోర్టు ఇవ్వడం మానుకోలేదు. అంతర్జాతీయ విషయాల్లో భారతదేశంతోపాటు బంగ్లా ఉండడం ఆనవాయితీగా మారింది. సార్క్ బాయ్‌కాట్‌తోసహా (పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా) అన్నిట్లోనూ బంగ్లా అప్పట్లో ఇండియాతోపాటు నిలవటం విశేషం. అయితే ఈమధ్య జరిగిన పవర్ ఒడంబడికతోసహా చాలా ఒడంబడికలు ఈ కొత్త ప్రభుత్వం ఆచరిస్తుందో లేదో చూడాల్సిన పరిస్థితి మనదేశానికి కలగటం నిజంగా దురదృష్టకరం. ప్రధానమంత్రిగా మహమ్మద్ యూనస్ ప్రమాణస్వీకారోత్సవాన్ని ఇండియన్ హైకమిషనర్



ఢాకాలో హాజరై మోడీప్రభుత్వం ఏ విధంగా కొత్త ప్రభుత్వాన్ని డీల్ చేస్తుందో చెప్పకనే చెప్పారు. అయితే మోడీ ప్రభుత్వం కొత్త ప్రభుత్వంతో నార్మల్ సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కొన్ని అవరోధాలున్నాయి. హసీనా మన దేశంలో ఉండడం ఢాకాలోని కొత్త ప్రభుత్వానికి సహజంగానేనచ్చదు. అందుకనే అనుమానాస్పద రీతిలోనే మన దేశం దౌత్యపరంగా వేసే ప్రతి అడుగునూ బంగ్లా గమనిస్తూ చర్యలు తీసుకుంటుంది. జయశంకర్ మన విదేశాంగశాఖ మంత్రి పార్లమెంట్‌లో ఇచ్చిన ప్రకటనలో హసీనా ఇండియాకు రావటం 'ఆ క్షణం'లో జరిగింది. బంగ్లాదేశ్‌లో హసీనా మీద ఉన్న కోపం తగ్గేంతవరకు ఉన్న తర్వాత మరో చోటికి వెళ్లవచ్చు అని నర్మగర్భంగా చెప్పినట్లయింది. హసీనా కూడా ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ప్రకటనలో తన పదవి పోవడానికి అమెరికా కుట్ర చేసిందని, బంగ్లాదేశంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని హస్తగతం చేసుకోవడానికి బంగాళాఖాతంలో పట్టుకోసం శతవిధాల ప్రయత్నించిందని, కాని ఒప్పుకోకపోవడం వల్ల తన సార్వభౌమాధికారాన్ని తాకట్టుపెట్టకపోవడం వల్ల ఈ పరిణామం సంభవించిందని స్పష్టపర్చారు. పరిస్థితులు త్వరలోనే చక్కబడుతాయని, తాను మళ్లీ బంగ్లాదేశానికి వెళ్తానని కూడా చెప్పారు. ఒకవేళ కొత్త గవర్నమెంట్ ఆమెను ఇండియానుంచి బహిష్కరించాలని కోరితే పరిస్థితులుఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఎన్నికలు జరుపుతే ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పలేం. ఒకవేళ బి.యస్.పి గెలుస్తే జియాతో ఇండియా డీల్ చేయడం అంత తేలిక కాదు. ఆమె పరిపాలన ఉన్న 2001-2006 సంవత్సరాల కాలంలో హింసావాదం పెచ్చరిల్లింది. ముఖ్యంగా ఏంటీ ఇండియా వాదులు రాజ్యమేలారు. చైనా, పాకిస్థాన్ ప్రభుత్వాలు జియాతో సన్నిహితంగా మెలిగాయి. కొత్త ప్రభుత్వం ఏవిధమైన విధానాలతో భారతదేశంతో సంబంధాలు నెరుపుతుందో చూడాలి. మోడీ భారతీయులకు ముఖ్యంగా మైనార్టీలకు హిందువులకు పూర్తి రక్షణ కల్పించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరటం, ఢాకాలోని వారికి నచ్చినట్లు లేదు. వందల కొద్ది చంపబడ్డారు. మోడీ అయిదుగురు సభ్యులతో ఈ సమస్యను విశ్లేషించడానికి, నియమించడం కూడా ఢాకాకు రుచించినట్లు లేదు. హసీనా గవర్నమెంట్‌తో సఖ్యత లేని అమెరికా ఏవిధంగా ఈ పరిస్థితులలో వ్యవహరిస్తుందో వేచి చూడాలి. హసీనా స్పష్టంగా అమెరికాయే తన పదవి కోల్పోటానికి కారణం అని చెప్పటంతో మరింతగా క్లిష్ట పరిస్థితులు అమెరికాతో హసీనాకు ఏర్పడ్డాయి. బహుశా కొత్త ప్రభుత్వంతో అమెరికా సన్నిహితంగా మెలగవచ్చు. పాకిస్థాన్ కూడా కొత్త ప్రభుత్వానికి దగ్గరవుతుంది. హసీనా చైనాతో మంచి సంబంధాలనే ఏర్పరుచుకుంది. చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌తో కలవడం, బెల్ట్ అండ్ రోడ్ ప్రతిపాదనను పరిశీలించడం హసీనా చైనాకు దగ్గరవడానికి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు చేశారు. అయినా సరే, చైనా కొత్త ప్రభుత్వంతో సఖ్యతగా ఉండే అవకాశాలే మెండుగా ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారతదేశం సఖ్యతతో గడపడానికి చాలా ఇబ్బందులు పడాల్సివస్తుంది. మనవారిని ముఖ్యంగా హిందువులను, మైనార్టీలనూ, బౌద్ధమతస్థులను నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్న తరుణంలో ఏమాత్రం కొత్త ప్రభుత్వానికి భారతప్రభుత్వం దగ్గర కావడానికి ప్రయత్నించినా భారత దేశంలో చాలా మందికి మింగుడుపడదు. అదీకాకుండా అదును చూసుకొని పాకిస్థాన్, చైనాలు ఈ సందర్భంగా గిల్లికజ్జాలు పెట్టుకోవడానికి ప్రయత్నించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. దౌత్యపరంగా కరెక్టు సంబంధాలు కొనసాగించడం వేరు, హసీనా ప్రభుత్వంతో ఉన్నంత సన్నిహితంగా కొత్త ప్రభుత్వంతో ఉండటానికి ప్రయత్నించడం వేరు. భారతదేశం కత్తిమీద సాము చేయక తప్పదు. అయితే రాజకీయాలు ఎప్పుడూ ఒకే తీరుగా ఉండవు. అంతర్జాతీయంగా అనేక కారణాల వల్ల అనేక మార్పులు సంభవించవచ్చు. హసీనా పట్ల సానుభూతి పవనాలు క్రమేపీ ఆమె దేశంలోనే కాకుండా, గ్లోబల్ పరిస్థితులను బట్టి ఇతర దేశాలలో కూడా సంభవించవచ్చు. మార్పు కాలానికి సహజం. బంగ్లాదేశ్ భవిష్యత్తు ఏవిధంగా ఉంటుందో, వేచి చూడక తప్పదు. •

# 'తల్లికి వందనం' ప్రభుత్వ బడులకే ఇవ్వాలి

వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రతీ సంవత్సరం తగ్గిపోతున్నది. గత ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయకుండా ఉన్న ఉపాధ్యాయులనే రేషనలైజేషన్ పేరుతో సర్దుబాటు చేసింది. దీంతో ఉపాధ్యాయులపై విపరీతమైన పనిఒత్తిడి ఏర్పడింది. ప్రైమరీ స్కూళ్లలోని 3,4,5 తరగతులను విలీనం పేరుతో సమీపంలోని ఉన్నత పాఠశాలలో కలపడం వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ప్రాథమిక పాఠశాలలు దాదాపు 15వేల వరకు పిల్లలు లేక ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. దీంతో గత ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసింది. విద్యార్థులకు ప్రతీ సంవత్సరం ఉచితంగా పుస్తకాలు, షూస్, నోట్‌బుక్స్, సాక్స్, బెల్ట్స్, బ్యాగులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. స్కూళ్లలో చదివే పిల్లలున్న తల్లులకు అమ్మఒడి పేరుతో నగదు బదిలీ చేస్తే ఆ డబ్బులను తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులుగా చెల్లించారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు కూడా ప్రైవేట్ స్కూళ్ల వైపు తరలిపోయారు. పరోక్షంగా అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విలీన ప్రక్రియ కూడా సర్కారు బడికి శాపంగా మారింది. ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో కలిపారు. దీనివల్ల ప్రాథమిక పాఠశాలల్లో 1,2 తరగతుల విద్యార్థులు 20 మందిలోపే ఉంటున్నారు. దీంతో ఒక్క ఉపాధ్యాయులే ఈ పాఠశాలల్లో ఉంటున్నారు. ఫలితంగా పిల్లలను ప్రభుత్వ బడికి పంపడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. గత మూడేళ్లకాలంలో ప్రభుత్వం బడికి వెళ్లే విద్యార్థులు దాదాపు పది లక్షల మంది తగ్గిపోయారు. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 45,60,041 మంది చదివారు. 2022-23 నాటికి 39,96,0645 పడిపోయింది. 2023-24 విద్యా సంవత్సరంలో మరింత తగ్గి 38లక్షలకు పడిపోయింది. ప్రస్తుతం విద్యాసంవత్సరం ప్రభుత్వ బడుల్లో 35.20లక్షల మంది విద్యార్థులే ఉన్నారు. ఇలా ప్రతిసంవత్సరం సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమవుతున్నారు. స్కూళ్ల మెర్జింగ్ వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరడం లేదని గతంలో ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఫలితం కనిపించలేదు. కానీ ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎన్నికల ప్రచారం సందర్భంలో స్కూళ్ల మెర్జింగ్ జీఓ 117ను రద్దు చేసి ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులను ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తామంటున్న తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అమలయ్యేలా చూడాలి. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయులు పోస్టులుకూడా పెరిగేందుకు దోహదం చేస్తుంది. ఇటీవల ప్రభుత్వం జూన్ నెలలో విద్యాప్రవేశం పేరుతో ప్రతీ ప్రభుత్వ పాఠశాలల నుంచి డేటా సేకరించింది. ఇందులో గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుతగ్గడానికి కారణాలు, ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన చర్యలపై విశ్లేషణ చేసి దీక్షా యాప్‌లో నమోదుచేశారు. ఇందులో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, తల్లిదండ్రులు కమిటీ సభ్యులుంటారు. అయితే పేరుకే కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు కలుగవు. ప్రభుత్వం దృఢ సంకల్పంతో స్కూళ్లల్లో నమోదు పెంచడానికి కృషి చేయాలి. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చించి వాటికి తగిన కార్యాచరణ ప్రణాళిక, చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వపాఠశాలలో చదివేవారికే మాత్రమేఅమలు పరచాలి. నెలవారిప్రైవేట్ పాఠశాల ఫీజులు కట్టడానికి సిద్ధపడి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించినవారికి ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వడం అనేది ఓట్ల రాజకీయం మాత్రమే అవుతుంది. తల్లికి వందనం అదికూడా ఒకసారి ఇవ్వకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నెలవారీ విద్యార్థుల హాజరు ఆధారంగా వారి ఖాతాలకు జమ అయ్యే విధానంలో అమలు చేయాలి. •

# అవయవదానంతో అమరజీవులవుదాం



ఐ.ప్రసాద రావు

మానవాళి అంతా అవయవ దానానికి ముందుకువస్తే, మానవులు మరణాన్ని జయించినట్లే అన్న శ్రీశ్రీ వాస్తవ రూపం ధరిస్తే, యేటా మన దేశంలో ఐదు లక్షల అవయవాల లోపాలతో మరణించే వారిని సజీవంగా నిలపగలం. మనదేశంలో రెండు లక్షల 20వేల మంది మూత్రపిండాలు, కాలేయం పాడై, గుండె సమస్యలతో 50వేలు, ఊపిరితిత్తుల సమస్యలతో 20వేలు, కళ్లు, ఇతర అవయవాలు సక్రమంగా పనిచేయక, పాడై సుమారు ప్రతీ సంవత్సరం ఐదు లక్షల మంది అకాల మరణం పొందుట బాధాకరం. ఇటువంటి వారికి సహాయం చేయడానికి, అవయవాల దానం చేయుటకు వీలుకల్పిస్తూ 1994లో మరి కొన్ని మార్పులతో 2011లో ప్రభుత్వాలు చట్టాలు చేశారు. అవగాహన కలిగి, అందరూ అవయవాల దానానికి ముందుకు రావాలనే ప్రపంచవ్యాప్తంగా ఈ అవయవ దానం దినోత్సవం జరుపుకుంటారు. 1954లో తన సోదరుడికి 'మూత్ర పిండం' ఇచ్చుట ద్వారా 'రోనాల్డ్ లీ హెరిక్' ప్రపంచంలో మొట్టమొదటి అవయవదానం చేసిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచాడు. 79 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు జీవించి, ఇటీవలే మరణించాడు. ఈయనకు ఆపరేషన్ చేసిన వైద్యుడు 'జోసెఫ్ ముర్రే'. 1990లో నోబెల్ బహుమతి అందుకున్నారు. 107 సంవత్సరాల వయసులో 'కార్నియా' దానం చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచిన స్కాట్లాండ్ మహిళ ఎల్లప్పుడూ చరిత్రలో నిలిచిపోతుంది. అర్జెంటీనా దేశంలో 18 సంవత్సరాలు నిండిన వారు అవయవదానం చేయవచ్చు అని చట్టంచేశారు. ఎక్కువగా స్పెయిన్, ఆస్ట్రేలియా, బెల్జియం దేశాల్లో అవయవదానం చేసేవారు ఉన్నారు. అయితే ప్రతీ పది లక్షల మందిలో 46.91 శాతంతో 'స్పెయిన్' దేశం అవయవాల దానంతో మొదటిస్థానంలో ఉండుట ఆదర్శనీయం. అమెరికా 36.88 శాతం క్రొయేషియా 34.63 శాతం, పోర్చుగల్ 33.8 శాతం, ఫ్రాన్స్ 33.25 శాతం మంది ప్రతీ మిలియన్ జనాభాలో అవయవదానం చేయడానికి ముందుకు వచ్చుట ఆహ్వానించదగ్గ పరిణామం. మన ఉపనిషత్తుల ప్రకారం 'పరోపకారం ఇదం శరీరం' అనేవాక్యం ఉన్నది. దీనిని పాటించాలి. మాటలకే పరిమితం అవుతూ, క్రియారూపంలో దూరంగా ఉండటం జరుగుతుంది. అందుచేతనే భారతదేశంలో అవయవాల దానం చేసేవారు ప్రతీ ఒక మిలియన్ జనాభాలో కేవలం 0.86 శాతంగా ఉండుట అత్యంత శోచనీయం. కనీసం ఒక శాతంగా మనదేశంలో దాతలు ముందుకువస్తే, ప్రస్తుతం ఉన్న మరణాలను తగ్గించవచ్చు అని వైద్యులు తెలుపు



తున్నారు. ప్రతీ సంవత్సరం మూత్రపిండాలు మార్పిడి ఐదువేల మందికి, వెయ్యి మందికి లివర్, 50పైబడి గుండె మార్పిడి చేస్తూ ప్రాణాలు కాపాడుతున్నారు. దేశంలో తమిళనాడు మొదటిస్థానంలో తెలంగాణ రాష్ట్రం అవయవదానంలో తదుపరి స్థానంలో నిలుచుట ఆనందదాయకం. అవయవ దానం ఒక సామాజిక ఉద్యమంగా మొదలవ్వాలి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, మతసంస్థలు కూడా ప్రజలను చైతన్యవంతులను చేసి, అవయవదానంపై అవగాహన పెంచాలి. ఒక వ్యక్తి తన అవయవాలు దానం చేయడం ద్వారా ఎనిమిది మందిని బతికించగలడు అనేసత్యాన్ని తెలియచేయాలి. ముఖ్యంగా బ్రెయిన్‌డెడ్ వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించుట ద్వారా ఎక్కువ ప్రయోజనాలు సమకూరుతాయి. యేటా మనదేశం రోడ్డు ప్రమాదాలతో 1,50,000 ఒక లక్షా యాభైవేల మంది మరణిస్తున్నారు. ఇటువంటి వారి నుండి కూడా వారి కుటుంబ సభ్యులు అనుమతితో అవయవాలు సేకరించి, అవసరతతో ఉన్న వారికి అమర్చి ప్రాణాలు కాపాడేందుకు పలు చర్యలు చేపట్టాలి. ఈ అవయవదానం రెండు రకాలుగా ఉంటుంది. లైవ్ డొనేషన్' బతికి ఉండగా తనలోని ఒక కిడ్నీ, లివర్ భాగం వంటివి వైద్యుల పర్యవేక్షణలో ఇచ్చుట. కేడెవర్ డొనేషన్ అనగా బ్రెయిన్ డెడ్ కేసుల్లో కుటుంబ సభ్యుల అంగీకారంతో తీసుకొనేవి. ఇవి అవయవదానాలన్నీ చట్ట ప్రకారంగా, వ్యక్తులు, కుటుంబ సభ్యులు అంగీకారంతోనే జరగాలి. తీవ్రంగా గుండె, కిడ్నీ, లివర్, హెచ్ఐవి, డయాబెటిస్, క్యాన్సర్ తదితర సమస్యలు ఉన్నవారు అవయవదానం చేయరాదు. వైద్యుల సూచనలు మేరకు జరగాలి. అదే సమయంలో ప్రలోభాలకు, మోసాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అక్రమార్కుల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి. మనదేశంలో ప్రతీరోజూ వివిధ అవయవాల సమస్యలతో 300 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సంవత్సరానికి 9.5 లక్షల మంది మరణిస్తున్నారు అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మరణాలు అరికట్టేందుకు కేవలం ఒక లక్ష మంది డొనర్స్‌గా ముందుకు వస్తే ఎన్నో లక్షల మంది ప్రాణాలను నిలపవచ్చు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు తన మరణాంతరం శరీరాన్ని మెడికల్ కాలేజీకి అప్పచెప్పే విధంగా చేశారు. ఈ 2024 సంవత్సరం 'డోన్ట్ లీవ్ యువర్ లవ్డ్ వన్స్ ఇన్ డవుట్' అనే థీమ్‌తో జరుపుతున్నారు. కావున ఈ ఆధునిక కాలంలో విద్య ద్వారా అవగాహన పెంచుకుని, శాస్త్రీయంగా ఆలోచన చేసి, ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టడంలో ఆరోగ్యవంతులుగా ఉన్న మనలో కొందరు దానం చేస్తే మరణించినను, సజీవంగా అమరత్వం కలిగి ఉంటామని తెలియచేయటమే ఈ దినోత్సవం ప్రాధాన్యత. సమీపంలో ఉన్న అవయవదాన కేంద్రాలు, వైద్యులను సంప్రదించి అవసరతలో ఉన్నవారికి పునర్జన్మ ప్రసాదిద్దాం. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# జాతీయ రహదారులు ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదు..

### తీవ్రంగా స్పందించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** శంభు సరిహద్దును పాక్షికంగా తెరవడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సరిహద్దును తెరవాలని ఆదేశించింది.ఈవిషయంలో పంజాబ్, హర్యానా డిజిపిలు వారంలోగా సమావేశం నిర్వ హించి.. సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించింది. వాస్తవానికి గత కొంతకాలంగా ఎంఎస్‌పి చట్టం డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ యేడాది ఫిబ్రవరిలో రైతులు ఢిల్లీకి వెళ్లేందుకు యత్నించగా.. హర్యానా సర్కారు రైతులను శంభు సరిహద్దులో బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నది. అప్పటి నుంచి రైతులు అక్కడే బైఠాయించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. శంభు సరహద్దులో ఒక లైన్ సాధారణ ప్రయాణికుల కోసం తెరవవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పాటియాలా, అంబాల జిల్లాల ఎస్పీలతో వారంలోగా సమావేశం కావాలని హర్యానా, పంజాబ్ డిజిపిలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ట్రాక్టర్లను రోడ్లపై నుంచి తొలగించేదుకు రైతులను ఒప్పించాలని హర్యానా సర్కారుకు సూచించింది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు రాజకీయేతర వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేసి రైతులతో సమావేశాలను నిర్వహించడంపై సుప్రీంకోర్టు అభినందించింది. హైవేలు ఉన్నది ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. అంబులెన్సులు, అవసరమైన సేవలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, బాలిక విద్యార్థులు, సమీప ప్రాంతాల స్థానిక ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడానికి శంభు వద్ద రహదారిని పాక్షికంగా తెరవడం అవసరమని పేర్కొన్నది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు సంబంధించి చట్టాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 13 నుంచి రైతులు నిరసన తెలుపుతున్నారు. శంభు సరిహద్దులోని బారికేడ్లను వారంలోగా తొలగించాలని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశించడాన్ని సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఫిబ్రవరిలో అంబాలా-న్యూఢిల్లీ జాతీయ రహదారిపై సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీకి కవాతు నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.



## బంగ్లాదేశ్‌లో అస్థిరత..
# మధ్యప్రదేశ్‌కు భారీ నష్టం

**భోపాల్, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌లో కొన్నాళ్లుగా నెలకొన్న రాజకీయ సంక్షోభం వల్ల.. ఆ దేశంతో వాణిజ్యం నిర్వహిస్తున్న భారతీయ రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యప్రదేశ్‌లోని ఆవాల పంటను వేసే రైతులకు ఇప్పుడు ఇక్కట్లు వచ్చాయి. ఎందుకంటే.. ఆవాలకు చెందిన పంట.. గ్వాలియర్-ఛంబల్ లోయల్లో ఎక్కువగా పండుతుంది. అయితే ఆ ఆవాల నుంచి తీసిన డీ ఆయిల్డ్ కేక్ (డిఒసి)ను ఎక్కువగా బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో.. ఆవాలకు చెందిన డీ ఆయిల్డ్ కేక్ ఎగుమతి నిలిచిపోయింది. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లో సుమారు 15 కోట్ల నష్టం వాటిల్లింది. ఇంకా సుమారు 20 వేల మంది రైతుల జీవనం దెబ్బతింటోంది. ఆవాలకు చెందిన డిఒసిని.. బంగ్లాదేశ్‌లో పౌల్ట్రీ, ఫిష్, యానిమల్ ఫీడ్‌గా వాడతారు. ఛంబల్ ప్రాంతంలో సుమారు 50 ఆవాల ఆయిల్ మిల్స్ ఉన్నాయి. దీంతోపాటు రాజస్థాన్, యుపిలో మరో 150 మిల్లులు ఉంటాయి. ఈ మిల్లుల్లో తయారయ్యే 90 శాతం డిఒసి బంగ్లాదేశ్‌కు ఎగుమతి అవుతుంది. బంగ్లాదేశ్‌లో వ్యాపారం నిలిచిపోవడంతో.. తమ వద్ద మిల్స్ స్తంభించిపోయినట్లు మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ జిందాల్ తెలిపారు. గ్వాలియర్ ప్రాంతంలో ప్రతిరోజు సుమారు 3500 టన్నుల డిఒసిని ఉత్పత్తి చేస్తారు. సాంకు, రైరు రైల్వే స్టేషన్ల ద్వారా ఆ ఉత్పత్తులను బంగ్లాదేశ్‌కు తరలిస్తారు. ప్రతినెలా ఆ ఎగుమతి విలువ సుమారు 150కోట్లు ఉంటుంది. దీంతోపాటు రైల్వే శాఖకు సుమారు కోట్లల్లో నష్టంవస్తోంది. అకస్మాత్తుగా ఉత్పత్తి నిలిచిపోవడం, ఎగుమతి స్తంభించడంవల్ల వేలసంఖ్యలో ఉద్యోగుల్ని ఇళ్లకు పంపాల్సి వచ్చినట్లు సంజీవ్ జిందాల్ తెలిపారు.

# జైలు నుంచి ఎల్జీకి కేజ్రీవాల్ లేఖ..
## అధికార దుర్వినియోగమేనంటున్న అధికారులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఢిల్లీ మద్యం కేసులో జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ జైలు అధికారులు పేర్కొన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. జైల్లో ఉన్న కారణంగా ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో తన స్థానంలో ఢిల్లీ మంత్రి అతిశీ జెండా ఎగురవేస్తారని పేర్కొంటూ గవర్నర్ వికె సక్సేనాకు కేజ్రీవాల్ లేఖ రాశారు. జైలు అధికారులు సిఎం చర్యలను ఖండించారు. ఆయన జైలు నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం జైల్లో ఉన్న వ్యక్తి తన వ్యక్తిగత విషయాలను మాత్రమే లేఖలో పేర్కొనాల్సి ఉంటుంది. కానీ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఎల్జీకి లేఖ రాశారు. స్వాతంత్ర్య వేడుకల గురించి అందులో ప్రస్తావించారు. ఇది పూర్తిగా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. అందుకే ఈ లేఖ బయటకు వెళ్లలేదు అని వర్గాలు వెల్లడించాయి. అయితే లేఖ ఎల్జీ కార్యాలయానికి చేరుకోలేదు. అయినప్పటికీ అందులోని విషయాలు ఎలా లీక్ అయ్యాయన్న విషయం చర్చనీయాంశంగా మారింది. దీంతో కేజ్రీవాల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించకపోతే చర్యలు చేపడతామని అధికారులు చెబుతున్నారు. కాగా జైలు నుంచి తనను విడుదల చేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. తమకు మెయిల్ అభ్యర్థన పంపాలని భారతప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు.

# రాహుల్ గాంధీ ప్రమాదకరమైన వ్యక్తి
## ఎంపి కంగనారనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** సినీనటి, బిజెపి ఎంపి కంగనారనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. రాహుల్‌గాంధీ చాలా ప్రమాకరమైన వ్యక్తి. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిర పరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకుని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమీని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్‌గాంధీ స్పందిస్తూ సెబీ పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు. ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే ఎవరు జవాబుదారిగా ఉంటారు. ప్రధాని మోడీనా, సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా? అని ఎక్స్ వేదికగా పశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.



## జపోరిజియా అణువిద్యుత్ కేంద్రంలో భారీగా మంటలు..
# నిందించుకొంటున్న రష్యా, ఉక్రెయిన్

**కీవ్, ఆగస్టు 12:** ఐరోపాలో అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రాల్లో ఒకటైన ఉక్రెయిన్‌కు చెందిన జపోరిజియాలో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రస్తుతం ఈ ప్లాంట్ నియంత్రణ రష్యా అధీనంలో ఉంది. ఈ ప్లాంట్‌లో మాస్కో దళాలే పేలుళ్లకు పాల్పడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. వారు కీవ్‌ను బ్లాక్ మెయిల్ చేసేందుకు ఈ చర్యకు పాల్పడ్డారన్నారు. మరోవైపు రష్యా మాత్రం ఉక్రెయిన్ దళాలు ప్రయోగించిన ఫిరంగి గుండ్ల కారణంగానే మంటలు వ్యాపించాయని చెబుతోంది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సిబ్బంది కూడా ఉన్నారు. ప్రస్తుతానికి ఎటువంటి అణు లీక్‌చోటుచేసుకోలేదని చెప్పారు. మంటలు వ్యాపించిన ప్రదేశానికి తమను వెళ్లనీయాలని కోరారు. మరోవైపు ఆ అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించిన కూలింగ్ టవర్‌లో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని అక్కడ విధులు నిర్వహిస్తున్న రష్యా నియమిత గవర్నర్ యూవ్‌గెవ్‌నీ బాలిటెస్కీ పేర్కొన్నారు. తమ దళాలు వాటిని సోమవారం నాటికి పూర్తిగా ఆర్పేశాయని వెల్లడించారు. 2022లో రష్యా దళాలు ఈ అణుకేంద్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకొన్నాయి. దీంతో రెండేళ్ల నుంచి ఇక్కడ విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. మొత్తం ఆ రియాక్టర్లను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కోల్ట్ షట్‌డౌన్‌లో ఉంచారు. తాజాగా ఈ ప్లాంట్ కూలింగ్ టవర్‌పై డ్రోన్ దాడిని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిపుణులు ఎక్స్‌లో వెల్లడించారు.



# అవినీతి కేసులో నిర్దోషిగా యూనస్

**ఢాకా, ఆగస్టు 12:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మూడు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ యూనస్‌కు ఓ అవినీతి కేసు నుంచి విముక్తి లభించింది. కేసులో ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని 'అవినీతి నిరోధక మిషన్' దాఖలు చేసిన దరఖాస్తును ఢాకాలోని ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి మహ్మద్ రబిల్ ఆలం ఆమోదించారు. కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఉన్న మరో కేసులోనూ యూనస్‌ను ముగ్గురు ఉన్నతాధికారులను నిర్దోషులుగా తేలుస్తూ ఢాకాలోని మరో న్యాయస్థానం ఈ నెల 7న ఉత్తర్వులిచ్చింది. షేక్ హసీనా పాలనలో యూనస్‌పై డజన్లకొద్దీ కేసులు నమోదైన విషయం తెలిసిందే. 2007లో సైనిక మద్దతులో ఏర్పడిన ప్రభుత్వం హసీనాబంగ్లాదేశ్‌లో ఉన్నప్పుడు హసీనా కారాగారం పాలయ్యారు. తానోక పార్టీ పెడతానని యూనస్ ఆ సమయంలో ప్రకటించడం హసీనాకు ఆగ్రహం కలిగించిందని, అందుకే పలుకేసులు మోపారని ప్రచారంలో ఉంది.

# వరుసగా ఆరోసారి అగ్రస్థానంలో 'ఐఐటి మద్రాస్'




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ఉత్తమ విద్యాసంస్థల జాబితాను కేంద్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. ఇందులో 'ఐఐటి మద్రాస్' మరోసారి ది బెస్ట్ అనిపించుకుంది. అత్యుత్తమ విద్యాసంస్థగా వరుసగా ఆరో ఏడాది అగ్రస్థానంలో నిలిచింది. ఇక, ఉత్తమ విశ్వవిద్యాలయాల విభాగంలో ఐఐఎస్‌సి బెంగళూరు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ కింద రూపొందించిన ఈ జాబితాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ నేడు విడుదల చేశారు. యూనివర్సిటీలు, కాలేజీలు, రీసర్చ్‌ఇన్‌స్టిట్యూషన్లు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, మెడికల్ ఇలా మొత్తం 13 విభాగాల్లో ర్యాంకులను ప్రకటించారు. విద్యాసంస్థల్లో అందిస్తోన్న విద్యాబోధన, కల్పిస్తున్న సౌకర్యాల ఆధారంగా 2016 నుంచి ఈ ర్యాంకులను కేంద్రం ప్రకటిస్తోంది. మొత్తంగా ఉన్నత విద్యాసంస్థల్లో ఐఐటి మద్రాస్ మొదటి స్థానంలో ఉండగా ఐఐఎస్‌సి బెంగళూరు రెండు, ఐఐటి బాంబే మూడో స్థానంలో ఉన్నాయి. టాప్ 10లో ఎనిమిది ఐఐటీలు, ఎయిమ్స్ ఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీకి చోటు దక్కింది. విశ్వవిద్యాలయాల పరంగా ఐఐఎస్‌సి బెంగళూరు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నాయి. కళాశాలల విభాగంలలో హిందూకాలేజీ, మిరాండా కాలేజీ, సెయింట్ స్టీఫెన్ కాలేజీ టాప్ 3లో ఉన్నాయి. ఇవన్నీ ఢిల్లీలోనే ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఐఐటి మద్రాస్ వరుసగా 9వ సారి మొదటి స్థానం దక్కించుకుంది. ఐఐటి ఢిల్లీ, ఐఐటి బాంబే తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐఐటి హైదారబాద్ ఎనిమిదో స్థానంలో ఉంది. ఫార్మసీ విభాగంలో జామియా హమ్‌దర్ద్ మొదటి స్థానంలో ఉంది. హైదారబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ రెండోస్థానం దక్కించుకుంది. బిట్స్ పిలానీ మూడో స్థానంలో నిలిచింది.

# 130 మంది ఆచూకీ కోసం ఎడతెగని గాలింపు




**వయనాడ్, ఆగస్టు 12:** కేరళలోని వాయనాడు జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో నెలకొన్న ప్రకృతి భీభత్సంలో ఇప్పటికీ కానరాని 130 మంది ఆచూకీకోసం ఇప్పటికీ గాలింపుచర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. 200కిపైగా మృతదేహాలను గుర్తించారు. ఇప్పటికీ మరికొందరి జాడ కనిపించలేదు. దీనితో రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. సుమారు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు వెల్లడించారు. వీరికోసం చలియార్‌నది పరిసర అటవీప్రాంతాల్లో ముమ్మరగాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. వయనాడ్‌లో జులై 30న కొండచరియలు విరిగిపడిన ఘటనలో 229 మంది చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వీరిలో 51 మందిని ఇంకా గుర్తించాల్సి ఉందని తెలిపింది. వీరికి సంబంధించిన డిఎన్‌ఎ నివేదిక ఆగస్టు 13లోగా వచ్చే అవకాశం ఉంది. మరోవైపు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని ప్రభుత్వం ప్రకటించింది. వీరికోసం గడచిన రెండు వారాలుగా ముమ్మరగాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్‌ఎఫ్, పోలీస్, అగ్నిమాపక అటవీశాఖలకు చెందిన 100 మంది సభ్యుల బృందం వరదలు చోటుచేసుకున్న ప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. చలియార్‌నది పరీవాహకప్రాంతాలు, సమీప అడవులపై దృష్టిసారించినట్లు ఎడిజిపి ఎంఆర్ అజిత్‌కుమార్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను ఇప్పటికే ఒకసారి గాలించామని తాజాగా నది దాని తీరప్రాంతాలపై దృష్టిపెడుతున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తికాగా ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతు న్నదన్నారు. అయితే నీటిస్థాయిలు తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. భారీ వర్షం కారణంగా సెర్చ్ ఆపరే షన్‌కు అంతరాయం కలుగుతోందన్నాయి. అయితే సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీరభాగాలు లభించినట్లు స్థానికంగా ప్రత్యక్ష సాక్షులు కొందరు వెల్లడించారు.

## అసోంలో భక్తులతో వెళుతున్న కారును ఢీకొన్న ట్రక్కు
# ఐదుగురు దుర్మరణం, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



**కోక్రాఝార్, ఆగస్టు 12:** అసోంలోని కోక్రాఝార్ జిల్లాలో సోమవారం ఉదయం భక్తులతో వెళుతున్న ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో అయిదుగురు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గోస్సియాగాన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కాచుగాన్‌లో జాతీయ రహదారి 27పై మహామాయ ఆలయ సమీపంలో వేగంగా వెళుతున్న ట్రక్కు భక్తులతో వెళుతున్న కారును బిష్మూరి వద్ద ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అయిదుగురు భక్తులు ఘటనా స్థలంలోనే మృతి చెందగా మరొకరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో తన ట్రక్కుతో వేగంగా కారును ఢీకొట్టి వాహనంతో సహా డ్రైవర్ పారిపోయాడని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులోని మరో ఇద్దరు కూడా తీవ్రంగా గాయపడ్డారు. మృతులను సుక్రాన్ రాయ్ (20), జైరాయ్ (11), బప్పి ఘోష్ (21), వాసుదేవ్ రాయ్(22), నబా ఘోష్(26)గా పోలీసులు గుర్తించారని, వీరంతా గోస్సాయిగాన్ సబ్‌డివిజన్ పరిధిలోని హాథీగఢ్ గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. కాగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించారని, వారి పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ప్రమాదస్థలికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారని, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అతిపెద్ద పౌరరవాణా డ్రోన్‌ను పరీక్షించిన చైనా




**బీజింగ్, ఆగస్టు 12:** చైనా అతిపెద్ద పౌర రవాణా డ్రోన్‌ను పరీక్షించింది. ఇది రెండు టన్నుల సరుకులను తీసుకొని ప్రయాణించగలదు.చైనా డ్రోన్ల విషయంలో వేగంగా పురోగతి సాధిస్తోంది. తాజాగా అతిపెద్ద పౌర రవాణా డ్రోన్‌ను పరీక్షించింది. దీనిని ఆ దేశానికి సిచువాన్ టెంగ్డెన్ సైన్స్ టెక్ ఇన్నోవేషన్ సంస్థ తయారు చేసింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా డ్రోన్ల తయారీ, విక్రయాల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. రెండు ఇంజిన్లతో పనిచేసే ఈ గ్రోన్ ఏకంగా 2 టన్నుల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. సిచవాన్ ప్రావిన్సులో జరిగిన ఈప్రయోగం సందర్భంగా దాదాపు 20నిమిషాల పాటు అది ప్రాయణించింది.ఈ డ్రోన్ రెక్కల పొడవు 16 మీటర్లు ఎత్తు15 అడుగులు ఉంది. పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే దీనిని నిర్మించారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగించే సెస్నా 172 విమానం కంటే కొంచెం ఎక్కువ పొడవే ఉంటుంది. ఇప్పటికే చైనా జూన్‌లో ఏవియషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ తయారు చేసిన హెచ్100 అనే కార్గో డ్రోన్‌ను పరీక్షించింది. ఇది దాదాపు 700 కేజీల బరువు తీసుకొని ..520 కిలోమీటర్లు ప్రయాణించింది. వచ్చే ఏడాది టీపీ 2000 అనే యూఏవీని పరీక్షించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది 2 టన్నుల పేలోడ్‌తో 2,000 కిలోమీటర్లు ప్రయాణించగలదని అంచనాలు వేస్తున్నారు. చైనా ప్రభుత్వం ఇటీవల కాలంలో ఆల్టిట్యూడ్ ఎకానమీ (తక్కువ ఎత్తులో కార్యకలాపాలు నిర్వహించే ఆర్థిక వ్యవస్థ)ను కూడా బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఇది 2023 నాటికి నాలుగు రెట్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుతుంది. ఆ దేశ ఏవియేషన్ రెగ్యులేటరీ అంచనా వేసింది. దీనిని ప్రయాణికులను, సరుకులను రవాణా చేయాలని పేర్కొంది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ గ్వాంగ్జకు చెందిన ఈ హంగ్ హోల్టింగ్స్ అనే సంస్థకు చెందిన మానవ రవాణా డ్రోన్‌కు అనుమతులిచ్చింది. 2023 నాటికి చైనాలో దాదాపు 2,000కు పైగా సంస్థలు డ్రోన్ల తయారీ డిజైన్‌లో పనిచేస్తున్నాయి.

# తుర్కియేలో బయటపడిన 13,000 యేళ్లనాటి రాతి క్యాలెండర్!



**అంకారా, ఆగస్టు 12:** తుర్కియేలో పరిశోధనలు చేస్తున్న సమయంలో 13,000 ఏళ్లనాటి రాతి క్యాలెండర్ బయటపడినట్లు పురావస్తు శాస్త్రవేత్త తెలిపారు. ప్రపంచంలోని అతిపురాతనమైన క్యాలెండర్ దక్షిణ తుర్కియోలో లభ్యమైంది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తుర్కియేలోని గ్లోబెక్లి టెపే వద్ద పురావస్తు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న తుర్కియేలోని గ్లోబెకి టెపే వద్ద పురావస్తు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న సమయంలో ఒక రాతి స్తంభం బయట పడింది. దానిపై సూర్యచంద్రులకు సంబంధించినవని పేర్కొన్నారు. ఇటువంటి చిహ్నాలను సుమారు 10,850 బి.సి.లో చెక్కి ఉంటారని భావిస్తున్నారు. అప్పట్లో దీనిని ఓ క్యాలెండర్‌గా ఉపయోగించి ఉండొచ్చన్నారు. ఈ స్తంభంపై 365 వి-ఆకారపు చిహ్నాలు చెక్కి ఉన్నాయని, అందులో ఒక్కోవి ఒక్కోరోజును సూచిస్తోందని పేర్కొన్నారు. ఇందులో 12 చంద్ర నెలలు అదనంగా 11 రోజులు ఉన్నట్లు వివరించారు. అంతే కాకుండా ఓ పక్షిలాంటి ఆకారం చెక్కి దాని దానిచుట్టూ ఒకే విధమైన వి ఆకారపు చిహ్నాలు రూపొందించారని ఇవి అప్పటి కాలాలను సూచిస్తున్నాయని వెల్లడించారు. ఇటువంటి క్యాలెండర్ల ద్వారా అప్పటి వారు కాలాలను, వాతావరణాన్ని అంచనా వేసి ఉంటారని తెలిపారు. ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేస్తున్న రచయిత మార్టిన్ స్వెట్‌మాన్ ఈ స్తంభం గురించి మాట్లాడుతూ, ఇందులోని చిహ్నాలు అప్పటి పర్యావరణ వ్యవస్థలకు ఆధారాలు అని పేర్కొన్నారు. వీటి ఆధారంగా ఆదిమానవులు ప్రపంచాన్ని ఎలా గమనించేవారు? తిదితర విషయాలు,వారి ఖగోళ, సాంస్కృతిక పద్ధతులు తెలుస్తాయని పేర్కొన్నారు.

# నిందితుడు ఆసుపత్రి ఉద్యోగి కాదు..పోలీస్ వలంటీర్



**కోల్‌కత్తా, ఆగస్టు 12:** నగరంలోని ఆర్జీకార్ వైద్య కళాశాల బోధనాసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారంచేసిన యువకుడు సంజయ్‌రాయ్ ఆసుపత్రి ఉద్యోగి కాదని బయటి వ్యక్తిని అయితే తరచూ క్యాంపస్‌లోని భవనాల్లో కనిపిస్తుండేవాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. కోల్‌కత్తా పోలీసులకు సంజయ్‌రాయ్ సివిల్ వలంటీరుగా పనిచేసాడని తేలింది. సివిక్ వలంటీర్లు అంటే వివిధ రకాల పనులకోసం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రకృతి ఉపద్రవాల్లో సహకరించేందుకుగాను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకుంటుంటారు. నెలసరి 12వేల రూపాయలు చొప్పున చెల్లింపులు చేస్తారు. ఈ వలంటీర్లు రెగ్యులర్ పోలీసులకు వర్తించే ఎలాంటి సదుపాయాలు ఉండవు. 2019లో కోల్‌కత్తా పోలీస్ శాఖలో డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ వలంటీరుగా నియమితుడయ్యాడు. ఆ తర్వాత ఆర్జీకార్ మెడకల్‌కళాశాల ఆసుపత్రి పోలీస్ ఔట్‌పోస్టుకు బదలీ అయ్యాడు. ఇక కళాశాలలో అన్ని విభాగాల్లో అందరితోనూ పరిచయాలు పెంచుకున్నాడు. రోగుల ప్రవేశానికి సంబంధించి పై అధికారుల వద్ద పైరవీలుచేసి కొంతమేర రాకెట్ నడిపించాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. అలాగే నర్సింగ్‌హోం సమీపంలోనే రోగుల బంధువులకు పడకలు ఏర్పాటుచేసి వారినుంచి ఛార్జిలు వసూలు చేసేవాడు. రెగ్యులర్ పోలీస్ కాకపోయినా రాయ్ తన పలుకుబడిని ఉపయోగించి పోలీస్ బ్యారక్‌లలోనే ఉండేవాడు. కోల్‌కత్తాపోలీస్ అని రాసి ఉన్న టిషర్టు ధరించి తిరుగుతుండేవాడు. ఆతడి బైక్‌కు కూడా కెపిట్యాగ్ ఉండేది. తనకుతానుగా కోల్‌కత్తాపోలీస్ అని చెప్పుకుని తిరుగుతుండేవాడు. అరెస్టుచేసిన పోలీసులకు వెంటనే నేరం అంగీకరించాడు. కావాలనుకుంటే నన్ను ఉరితీయండి అంటూ బదులిచ్చినట్లు తెలుస్తోంది. ఆతని ఫోన్ మొత్తం పోర్న్ విడియో క్లిప్‌లతో నిండిపోయి ఉందని పోలీసులు తెలిపారు.



# రూ. 32వేలు పంపాలని బ్లాక్‌మెయిల్: సుప్రీయా సూలే

**ముంబయి, ఆగస్టు 12 :** సైబర్ కేసులు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. నేరగాళ్ల బారిన ప్రముఖ వ్యక్తులు పడుతున్నారు. నంబర్ తీసుకొని,బెదిరిస్తున్నారు.భయపడ్డారో ఇక అంతే సంగతులు ఎన్సీపీ నేత, భారమతి ఎంపీ సుప్రియా సూలే కూడా సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. ఆమె వాట్సప్ నంబర్ హ్యాకయ్యింది. సోషన్ మీడియాలో ట్వీట్ చేశారు. 400 డాలర్లు పంపించాలని కోరారట. మన కరెన్సీ లో రూ.32వేలు పంపించాలని అడిగారట. అకౌంట్ నెంబర్ కూడా పంపించారని సుప్రియా సూలే వివరించారు. సుప్రియా సూలే ఒక్కరే కాదు ఎన్సీపీ జనరల్ సెక్రటరీ అదితి వాట్సప్ నంబర్ కూడా హ్యాకయ్యింది. రూ.10 వేలు పంపించాలని ఆమెను అడిగారట. నగదు పంపిస్తామని వారికి చెప్పామని, దాంతో 10వేలు పంపించాలని ఆమెను అడగారట. నగదు పంపిస్తామని వారికి చెప్పామని,దీంతో బ్యాంక్ ఖాతా వివరాలు అందజేశారని సుప్రియా సూలే వివరించారు. వాట్సప్ హ్యాక్ అయ్యిందని యావత్ పోలీసు స్టేషన్‌లో సుప్రియా సూలే ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం నా ఫోన్ చక్కగా పని చేస్తోంది. వాట్సప్ వర్క్ అవుతోంది. వాట్సప్ బృందం మంచి సహకారం అందజేశారు. పుణే రూరల్ పోలీసుల సహాయం మరిచిపోలేను.నిన్న ఎవరైనా నాకు మేసేజ్ చేసి ఉంటే క్షమించగలరు. ఎందుకంటే ఆ సయంలో మీకు సమాధానం ఇవ్వలేను. ఇప్పుడు, వాట్సప్ పని చేస్తుంది అని సుప్రియా సూలే ఎక్స్‌లో ట్వీట్ చేశారు. బడ్జెట్ సమావేశాల తర్వాత తనకే ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చాయని సుప్రియా సూలే వివరించారు. అదేంటో తెలియదు. నేను పార్లమెంటులో మాట్లాడిన ప్రతిసారి నోటీసులు వస్తాయి. అదే కేసు గురించి నోటీసులు ఇస్తారు. వారికి వివరణ ఇస్తా.ఏమి జరగదు.దీనికి సంబంధించిన సమాచారం మీకు కూడా అందజేస్తాను. నేను ఊరికే ఆరోపణలు చేయడంలేదని సుప్రియా సూలే స్పష్టం చేశారు.

# దిగివచ్చిన రిటైల్‌ద్రవ్యోల్బణం
## జులై నెలలో 3.54% నమోదు



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 3.54శాతానికి దిగివచ్చింది. రిజర్వు బ్యాంకు అంచనాలు నాలుగుశాతం కంటే తగ్గింది. గడచిన ఐదేళ్లలో మొట్టమొదటిసారి రిజర్వుబ్యాంకు అంచనాలకంటే దిగివచ్చిందని తెలుస్తోంది. ఆహార ఉత్పత్తులధరలు కొంతమేర నెమ్మదించడమే ఇందుకుకారణమని ప్రభుత్వం చెపుతోంది. వినియోగరంగధరలసూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఈ ఏడాది జూన్‌నెలలో 5.08శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే గత ఏడాది జులై నెలలో 7.44శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తుల విభాగంలో జులై నెల ద్రవ్యోల్బణం 5.42 శాతంగా ఉంది. జూన్‌లో 9.36 శాతంగా ఉందని జాతీయ అర్థగణాంకశాఖ ప్రకటించింది. 2019 సెప్టెంబరులో ఒక్కసారి మాత్రమే రిటైల ద్రవ్యోల్బణం నాలుగుశాతంగా నమోదయింది. భారతీయ రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణం నాలుగుశాతానికి రెండు పాయింట్లు అటూ ఇటూగా ఉండేవిధంగా కార్యాచరణ చేపట్టాలన్న లక్ష్యాలకు అనుగుణంగానే ఉందని మార్కెట్ నిపుణలు చెపుతున్నారు.

# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మెరిసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 12,ప్రభాతవార్త :** జాతీయస్థాయి యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది. గతంతో పోల్చుకుంటే తన సత్తాను మెరుగుపరచుకొని జాతీయ ర్యాంకుల్లో టాప్ 100లో నిలవడం గమనార్హం. నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ బోధన, పరిశోధన, ఇన్నోవేటివ్, క్రీడ, సాంస్కృతిక రంగాల్లో తనకుంటూ ప్రత్యేకస్థానాన్ని ఏర్పాటుచేసుకొని నేడు జాతీయస్థాయిలో నిలిచింది. దేశంలో ప్రతిష్టాత్మకంగా భావించే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్-2024) ర్యాంకులు సోమవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఇందులో ఓవరాల్ యూనివర్సిటీ కేటగిరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 97వ స్థానాన్ని కైవశం చేసుకొని మరోకసారి జాతీయస్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. అలాగే యూనివర్సిటీలో కేటగిరిల్లో 59వ ర్యాంకును, స్టేట్ యూనివర్సిటీ కేటగిరిల్లో 20ర్యాంకును కైవశం చేసుకున్న యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలల విభాగంలో 63వ ర్యాంకు పదిలపరచుకుంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు, ఇన్‌చార్జి రెక్టార్ ప్రొఫెసర్ కె. రత్న షీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం లు హర్షం వ్యక్తంచేశారని ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి తెలిపారు.

# తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు ప్రభుత్వ వైఫల్యమే

**- కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర**



**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర ఆరోపించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి వృథా రైతులకు తీరని నష్టం అన్నారు. రైతులకు హెక్టార్‌కు 50వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిబి డ్యాంలో 16 నుంచి 33 గేట్ల దాకా నిర్వహణ బాధ్యత కర్ణాటక ప్రభుత్వానిదే. డిప్యూటీ సీఎం డికె. శివకుమార్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరి స్తున్నారు ఆరోపించారు. తుంగభద్ర ప్రాజెక్టులో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోని సహజ వనరుల్ని కాపాడుకుంటాం

## మైనింగ్ శాఖను పటిష్ట పరిచేలా చర్యలు:మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం. ఆగస్టు 12. ప్రభాతవార్త.** రాష్ట్రంలో అంతులేని సహజ వనరులు ఉన్నాయని, వాటిని రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢిల్లీలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, అను శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్, కేంద్ర మైనింగ్ శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మినలరల్ ఎక్స్ ఫ్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన సహజ వనరులు, విభిన్నమైన ఖనిజ వనరులు ఉన్నాయని, వాటిని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే మార్గదర్శిలా నిలుస్తుందన్నారు. వనడియం, టైటానియం, నికెల్, ఫోస్ఫొరైట్, ఫాస్పేట్, గ్రాఫైట్, లిథియం, ప్లాటినం లాంటి విలువైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులని సాంకేతికంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా 1996లో నేషనల్ మినరల్ ఎక్స్ ఫ్లోరేషన్ ట్రస్టు ఏర్పాటు చేసిందన్నారు. మినరల్స్ తవ్వకాలలో 2 శాతం సీనరేజ్ ఫీజుగా నిర్ణయించారన్నారు. ఆ సొమ్మునే రాష్ట్ర ఖనిజన్వేషణకు వినియోగిస్తున్నారన్నారు. ఈ వ్యవస్థ సేవలను సమగ్రంగా వినియోగించుకోవడం, మెరుగు పరుచడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని మైనింగ్ కార్యకలాపాలపై సమగ్ర నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని. అందుకు కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ కార్యదర్శి కాంతారావుని సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు 972 కి.మీ తీర ప్రాంతం ఉన్నందున సముద్ర ప్రాంతంలో వనరుల అన్వేషణకు కేంద్ర సహకారం అందించాలని కోరారు. తద్వారా పాలీమెటాలిక్ నోడ్యూల్స్, పాలీమెటాలిక్ సల్ఫైడ్‌లు మరియు ఇతర వనరులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్ యాక్ట్ 2002కి ఇటీవల సవరణలు, ఆఫ్‌షోర్ ఖనిజాలున్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వేలం వేయడానికి వీలు కల్పించడంపై చర్చించారు. తీర ప్రాంత రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే ఆఫ్‌షోర్ మైనింగ్ నిబంధనలను పరిశీలించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, అందుకోసం ప్రత్యేకంగా సీ బెడ్ మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో అస్సాం మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జోగన్ మోహన్, ఛత్తీస్ ఘర్ ఆరోగ్య శాఖ మంత్రి శ్యాం బిహారి జైస్వాల్, గుజరాత్ పరిశ్రమల శాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాం భద్రతలో ఇబ్బంది లేదు

**నీటిపారుదల నిపుణులు**

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు కావడం దురదృష్టకరం. నీటి పారుదల నిపుణుడు కన్నయ్య నాయుడు వెల్లడించారు. అయినా తుంగభద్ర ప్రాజెక్టు సేఫ్టీకి ఎలాంటి ఇబ్బంది లేదు అని స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సాధారణంగా 45 ఏళ్ల తర్వాత ప్రాజెక్టు గేటు మార్చాలి. తుంగభద్ర ప్రాజెక్టు నిరిర్మంచి 70 ఏళ్లు అవుతోంది అన్నారు. నారాయణ పూర్, జూరాల ప్రాజెక్టులలో ఇలాగే గేట్లు మార్చారు. ఇప్పటిదాకా టిబి డ్యాం గేట్లు ఎందుకు గేట్లు మార్చలేదో చూడాలి అని కన్నయ్య నాయుడు అభిప్రాయ పడ్డారు.

# ప్రపంచ పటంలో తెలంగాణకు పర్యాటకంగా గుర్తింపు తెస్తాం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### బౌద్ధస్తూపం, భక్త రామదాసు ధ్యాన మందిరాలను సందర్శించిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు



బౌద్ధ స్తూపం వద్ద పూజలు చేస్తున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు

**నేలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రానికి పర్యాటకంగా గుర్తింపు తెచ్చే ందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సోమ వారం నేలకొండపల్లిలోని దక్షిణాదిలోనే అతిపెద్ద బౌద్ధస్తూపాన్ని ఉపవముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘు రామరెడ్డిలతో కలిసి సందర్శించారు. అనంతరం నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యాన మందిరాన్ని వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. నూతనంగా నిర్మాణం జరుగున్న భక్తరామదాసు ఆడిటోరియాన్ని సందర్శించి పరిశీలించారు అంతకుముందు బౌద్ధస్తూపం వద్ద జరిగిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బౌద్ధస్తూపం, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికా ప్రకారం చర్యలు చేపడతామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ ప్రచారకులను ఇక్కడికి ఆహ్వానించాలని, బౌద్ధ పర్యాటక ప్రాంతాలను ప్రపంచపటంలో నిలపాలని ఆయన చెప్పారు. బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.10కోట్లు నిధులు మంజూర్ చేసిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న కట్టడాలను కాపాడుకుంటూ పాత ఆనవాళ్లను వెలికితీసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి బౌద్ధస్తూపాన్ని అభివృద్ధిచేస్తే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో బుద్దిస్ట్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి సంబంధించిన సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. అండర్‌గ్రౌండ్‌లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయన్నారు. ఇక్కడి భక్తరామదాసు మందిరం ప్రాంతంలో మ్యూజియం ఏర్పాటు చేసి భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని అభివృద్ధి చేయడమే కాక పర్యాటకులను ఆకర్షించేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభు త్వం పర్యాటక రంగం అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. ప్రతి నెలలో మంత్రులు, శాసనసభ్యులు ఇకరోజు పర్యాటక ప్రాంతాలకు వెళ్లే విధంగా కార్యాచరణ చేయాలని ఆయన చెప్పారు.

# సెల్‌ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్

## ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరువ్యాపారి



**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని తీసింది. వాటర్ హీటర్ ఆన్ చేసి ఫోన్ వచ్చిన హడావుడిలో హీటర్ చంకలో పెట్టుకున్నాడో వ్యక్తి. కరెంట్ షాక్ కొట్టి అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. సెల్ ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్, ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరువ్యాపారి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడమే కాదు. ఫోన్ చెవిలో పెట్టుకుని ఏ పనిచేసినా అందులో ప్రమాదం పొంచి ఉంటుందని చెప్పడానికి ఖమ్మంలో చోటు చేసుకున్న ఈ ఘటన చక్కటి ఉదాహరణ.

వాటర్ హీటర్‌తో నీళ్ల కాచుకునేందుకు సిద్ధమైన ఓ వ్యక్తి సెల్ ఫోన్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన ఖమ్మంనగరంలో చోటు చేసుకుంది. కాల్వొడ్డు ప్రాంతానికి చెందిన దోనవూడి మహేష్‌బాబు (40) తొమ్మిది సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉన్న కుక్కపిల్లకు స్నానం చేయించే క్రమంలో వేడినీళ్ల కాక పెట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వాటర్ హీటర్‌తో నీళ్ల కాచుకునేందుకు బకెట్లో నీళ్ల పెట్టి వాటర్ హీటర్ పెట్టేందుకు యత్నించాడు.

సరిగ్గా ఇదే సమయంలో అతని ఫోన్ మోగింది. దీంతో సెల్‌ఫోన్ చెవిలో పెట్టుకొని వాటర్ హిటర్ స్విచ్ ఆన్ చేసి దానిని బకెట్లో పెట్టకుండా ఏమరుపాటుగా చంకలో పెట్టుకున్నాడు. దీంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై కిందపడి విలవిల్లాడాడు. ఎంత ప్రయత్నించినా ప్రాణాలు దక్కలే తన తండ్రికి కరెంట్ షాక్ కొట్టిన విషయాన్ని గమనించిన కూతురు వెంటనే బయటికి వచ్చి చుట్టుపక్కల వారికి సమాచారం అందించింది. దీంతో స్పందించిన స్థానికులు అతడిని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సీపిఆర్‌తో పాటు కాళ్లు, చేతులు రుద్ది ప్రాణాలు కాపాడేందుకు శ్రమించారు. ఆ తర్వాత హాస్పిటల్‌కు తీసుకువెళ్లతుండగానే మహేష్ ఊపిరి కోల్పోయాడు. అనూహ్యంగా జరిగిన ప్రమాదంలో మహేష్ ప్రాణాలు కోల్పోవడంతో భార్య దుర్గాదేవి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. కేవలం సెల్‌ఫోన్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుని మహేష్ తన నిండు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనతో స్థానికులు నిర్ఘాంతపోయారు.

# నాగ్‌పూర్‌లో రూ.78 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**ముంబయి, ఆగస్టు 12:** మత్తు ఉత్పత్తులను గుట్టుచప్పుడు కాకుండా తయారుచేస్తున్న ఫ్యాక్టరీపై నార్కొటిక్స్ నియంత్రణ బ్యూరో ఆకస్మిక దాడులు నిర్వహించి 78 కోట్లవిలువైన డ్రగ్స్ తయారీలో వినియోగించే ముడిసరుకును స్వాధీనంచేసుకున్నారు. ఇందుకు సంబంధించి ముగ్గురిని అరెస్టుచేసినట్లు ఎన్సీబీ అధికారులు తెలిపారు. డిఆర్ఐ అధికారులకు స్పష్టమైన సమాచారం అందడంతో నాగ్‌పూర్‌కు సమీపంలోని పాచ్‌పాల్లి ప్రాంతంలో మెఫెడ్రోన్ అనే నిషేధిత మత్తుమందు తయారుచేస్తున్నట్లు తేలింది. నిర్దిష్టమైన సమాచారం అందడంతో డిఆర్ఐ ముంబయి విభాగం పూర్తిస్థాయిలో ఉన్న లేబరేటరీని గుర్తించారు. నిర్మాణంలో ఉన్న ఒకభవనంలో ఈ ల్యాబ్ ఉంది. వందకిలోల మెఫెడ్రోన్ అనే మత్తుమందును తయారుచేస్తున్నట్లు తేలింది.

దీనితో ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం కేసులు నమోదుచేసారు. ఇందుకు ఉపయోగించే ముడిసరుకు, యంత్రాలు, అప్పటికే తయారయిన మెఫెడ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. సిండికేట్ మాస్టర్‌మైండ్ ఆతనితో ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసామని డిఆర్ఐ అధికారులు తెలిపారు.

# అబద్ధపు హామీల్లో కాంగ్రెస్ నంబర్ వన్

## మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12, ప్రభాతవార్త:** అబద్ధపు హామీలు, అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీలో కోత పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతుభరోసాతోపాటు ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ కేంద్రంపై విమర్శలు చేసి ఎక్కడికి వెళ్లారో చూశామని, ఇప్పుడు కూడా అంతే అని విమ ర్శించారు. రాబోయే ఐదేండ్లలో 4కోట్ల ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. హైదరాబాద్-బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మింబోతున్నట్లు వెల్లడించారు. నారాయణపేట, గద్వాలకు మెడికల్ కళాశాలలు అనుమతులు ఇచ్చామన్నారు. కేంద్రం నుంచి ఏం కావాలో అవి తప్పకుండా తీసుకొస్తామని పేర్కొన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను గ్రామపంచాయతీల్లో బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టి.కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి విలువలేదు

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భావోద్వేగం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత సోమవారం మీడియాతో ముందు భావోద్వే గానికి గురైనారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడినవారికి విలువలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తనను తప్పిం చాలని చూస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయే గోషా మహల్ సీటు తనకు కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు.

# టమాటా ధరలు పతనం: కిలో రూ.20

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** టమాటా ధరలు పతనం అయ్యాయి. జూలై నెలలో కిలో టమాటా 100 రూపాయలు కాగా, సామాన్యులు దాని జోలికి వెళ్లడం మానుకున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండటం, కొత్త సరుకు మార్కెట్లలోకి వస్తుండటంతో టమాటా ధరలు అమాంతం తగ్గిపోయాయి. హోల్‌సేల్ మార్కెట్లో కిలో టమాటా 20 రూపాయలకు పడిపోయింది. ఇక సూపర్ మార్కెట్లు, రిటైల్ మార్కెట్లలో కిలో టమాటా 30 రూపాయల వరకూ ధర పలుకుతోంది. కేవలం పది హేను రోజుల్లో టమాటా ధరలు 100రూపాయల నుండి 20 రూపాయలకు పడిపోవడంతో రైతాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. పంట మార్పిడి కింద టమాటాకు ఉన్న డిమాండ్ దృష్ట్యా ఈ సారి టామాటా సాగును రైతులు చేపట్టారు. తీరా కొత్త పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్లకు తీసుకొస్తే ధర మాత్రం ధమాల్ అనడంతో రైతాంగానికి మింగుడు పడటం లేదు.

# మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు విఆర్ఎస్ ఆమోదం: ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** ప్రజారోగ్య మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ(విఆర్ఎస్)ను ప్రభుత్వం ఆమో దించింది. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చాలా కాలంగా ప్రభుత్వం ఆమోదం కోసం మాజీ డిహెచ్ శ్రీనివాస్‌రావు వేచి చూస్తుండగా... ఈ క్రమంలో ఆయన విఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించింది. శ్రీనివాసరావు ప్రజారోగ్య విభాగంలో జాయింట్ డైరెక్టర్ కేడర్‌లో పనిచేశారు. కాగా, ప్రభుత్వం ఆయనను గత నెల 27న మహ బూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించింది. కానీ, గడల శ్రీనివాస్‌రావు ఆ పోస్టింగ్‌లో జాయిన్ అవ్వలేదు. ఆయన ఇంచార్జ్ డిహెచ్ పోస్ట్ నుంచి తప్పుకున్నాక లాంగ్ లీవ్‌లోనే ఉన్నారు. ఈ క్రమంలోనే శ్రీనివాస్‌రావు రెండుసార్లు విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఆయన విఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. శ్రీనివాసరావు విఆర్ఎస్‌తో పాటు మరో ముగ్గురు ఏడీపిహెచ్‌వోలను కూడా బదిలీ చేస్తూ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**తుది విడతలో 81,904 సీట్ల కేటాయింపు**

**మరో 5039 సీట్లు ఖాళీ**

**90 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు**

**కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో 98 శాతం సీట్ల కేటాయింపు**

**మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్ల కేటాయింపు**

**సీటు పొందిన వారు 15 లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.. 17లోగా కాలేజీల్లో చేరాలి**

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ముగిసింది. కౌన్సెలింగ్‌లో భాగంగా తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేశారు. సోమవారు ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను తుది విడతలో కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజ నీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను మూడు విడతల్లో కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 99,006 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో తుది విడతలో 48,532 మం ది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. మొత్తం 81,904 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తుది విడతలో 9881 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. 16,981 మందికి స్లైడింగ్‌కి అనుమతించారు.

**81,904 మందికి సీట్ల కేటాయింపు..** రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5933 సీట్లకు గానూ 4877 సీట్లను కేటాయించారు.. మరో 1056 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 82.20 శాతం సీట్లు కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 198 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 105 సీట్లను కేటాయించారు. మరో 93 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్త సీట్లలో 53.03 శాతం సీట్లను కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1367 సీట్లను కేటాయించారు. మరో 19 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 98.63 శాతం సీట్లను కేటాయించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 79,426 సీట్లకు గానూ 75,555 సీట్లను కేటాయించారు. మరో 3871 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 95.13 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,904 సీట్లను కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపులో 6460 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 15 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్‌గా ఈ నెల 17 లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాలేజీల్లో చేరకపోతే సీటున రద్దు అవుతుందని ప్రకటించారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో మూడు విడతల్లో 60,362 సీట్ల కేటాయింపు చేశారు. మరో 1225 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 98.01 శాతం సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రి కల్స్‌లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 14,907 సీట్లు కేటాయించారు. మరో 1785 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 89.31 శాతం సీట్లను కేటాయించారు. ఇక కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 5782 సీట్లను కేటాయించారు. మరో 1676 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్సుల్లో 77.53 శాతం సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లుఉండగా..వాటిలో 853 సీట్లను కేటా యిం చారు. మరో 353 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 70.73శాతం సీట్లను కేటాయించారు. ఓవ రాల్‌గా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 86,943 సీట్లకు గానూ 81,904 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు.

# పేదలపై టిడిపి కూటమి ప్రభుత్వం కక్ష

## వైఎస్సార్సీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** ఏపీలో పేదలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. ప్రభుత్వం అసైన్‌చేసి 20ఏళ్ల పూర్తయినా అసైన్డ్ భూములపై అసైనీలకు పూర్తి హక్కులు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంటే..ఇప్పుడు ఆభూముల రిజిస్ట్రేషన్ ఆపాలంటూ ఆదేశాలివ్వడం అత్యంత దుర్మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం హైద రాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దీర్ఘకాలంగా భూములు సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై ఎలాంటి హక్కులు లేక నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో 20ఏళ్లునిండిన అసైన్డ్ భూములపై, వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు పూర్తి హక్కులు కల్పిం చాలని నాడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నా రన్నారు. ఒరిజినల్ అసైనీ ఎవరో వారిపేరుపై మాత్రమే రిజిస్టర్ చేసి వారికి మాత్రమే అమ్ముకునే అవకాశం ఇచ్చారని తెలిపారు. చుక్కల భూములకు సంబంధించి చంద్రబాబు హయాంలో 22ఏ జాబితాలో పెడితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగించిందని జూపూడి గుర్తుచేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయలేక, ప్రజల దృష్టి మళ్ళిం చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని జూపూడి విమర్శించారు.

# అల్లంత దూరంలో ఇరానీ చాయ్: రూ.25కు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బిర్యానీ అన్నా, ఇరానీ చాయ్ అన్నా ఫస్ట్ గుర్తుకు వచ్చేది హైదరాబాదీయే. అయితే అనూహ్యంగా ఇటీవల హైదరాబాదీ చాయ్ రేటు అమాంతం పెరిగిపోయింది. గతంలో 5 రూపాయలకే లభించిన ఇరానీ చాయ్ ప్రస్తుతం ఐదింతలకు ఎగబాకింది. ఓ నలుగురు కలిసి ఇరానీ చాయ్ తాగితే ఓ సింగిల్ బిర్యానీ బిల్లు అవుతుంది. పెరిగిన ధరల నేపథ్యంలో ఇరానీ చాయ్ ధరను 25రూపాయకు పెంచుతూ హోటల్ నిర్వహకులు నిర్ణ యం తీసుకున్నారు. ఇప్పటి వరకూ ఇరానీ చాయ్ ధర 15 రూపాయల నుండి 20 రూపాయల వరకూ ఉండేది. అయితే గత మూడు రోజులుగా దీని ధరను 25 రూపాయలకు పెంచారు. ఇటీవల లేబర్ చార్జీలు పెరగడంతో పాటు, టీ పొడి, చక్కెరధరలు పెరిగాయని గిట్టుబాటు కాకపోవడంతో ధరలు పెంచాల్సి వచ్చిందన్నారు.



సోమవారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి

## కెటిఆర్ బంధువులు పెట్టుబడులతో వస్తే ఆహ్వానిస్తాం

### సుంకిశాల, కాళేశ్వరం పాపం బిఆర్‌ఎస్‌దే: ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో కుటుంబపాలన జరగడంతో అనేక విధాలుగా రాష్ట్రం నష్టపోయిందని ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కెటిఆర్ బంధువులైనా పెట్టుబడులతో వస్తే స్వాగతిస్తామని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ పర్యటన కొనసాగగా రూ.31,500 కోట్లు పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని ఆయన తెలిపారు. ఐటి ఫార్మ కంపెనీలు అత్యధికంగా ముందుకొచ్చాయని ఆయన తెలిపారు. ఎనిమిదినెలలలో రెండు సార్లు ముఖ్యమంత్రి విదేశిపర్యటనకు వెళ్ళితే దానిపై కూడా బురదచల్లే ప్రయత్నంచేస్తున్నారని దుయ్యబట్టారు. మేం తప్పుచేస్తే నిలదీయండి కానీ బురదచల్లకండి అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచెందారు. జాబ్‌క్యాలెండ్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ అని అన్నారు. కాళేశ్వరం సుంకిశాల కూలడానికి మేమే కారణమా అని అని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ తప్పిందమే సుంకిశాల కాళేశ్వరం అని ఆయన అన్నారు. బిజెపి ఎనిమిది మంది ఎంపి, కాంగ్రెస్ ఎంపిలు 8మంది కలిసిమెలిసి నిధులు తెచ్చుకొందామని తెలిపారు. తెలంగాణ భవిష్యత్ కోసం అందరం కలిసిపోదామని ఆయన తెలిపారు. దావోస్ పర్యటనలో ఎంవోయు కుదుర్చుకున్న కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటుకు కసరత్తుజరుగుతోందని కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. విదేశి కంపెనీలలో పనిచేయడానికి ఇక్కడ శిక్షణ ఇస్తున్నాం అని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ఫేక్ పోస్టులు పెడితే జైలుపాలే అని ఆయన హెచ్చరించారు. చిల్లరపైసల కోసం ఆశపడి సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులు పెట్టకూడదని ఆయన తెలిపారు.

## విదేశీ కంపెనీలను రాష్ట్రానికి క్యూకట్టిస్తున్న సిఎం రేవంత్

### తెలంగాణకు సిఎంగా 20 యేళ్లు కొనసాగుతారు

### టిపిసిసి అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ జోస్యం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** విదేశీ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు క్యా కట్టినిలుచొనేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్ ఉపయో గపడుతోన్నదని టిపిసిసి జ్ఞానసందర్ అన్నారు. సోమవారం గాందీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పినట్లుగానే ముఖ్యమంత్రి రెండులక్షల రుణమాఫీ చేశారని అయితే కొందరి పేర్ల స్పెలింగ్ తప్పులు ఉండటంతో రుణమాఫీ నిధులు జమ కాలేదని లోపాలు సవరించుకొంటే రుణమాఫీ అవుతుందని ఆయన తెలిపారు. రైతులకు రుణమాఫీ జరగకపోతే అధికా రులపై చర్యలు తీసుకొంటామని తెలిపారు. వ్యవసాయం ను పండగ చేశారని వ్యవసాయంతోపాటు ఉద్యోగా అవకాశాలు తెలంగాణలో మెరుగు పరిచారని ఇప్పటికే 30వేల ప్రభుత్వ ఉద్యోగాలను నియమకం చేశారని గుర్తుచేశారు. మరో ఇరువై యేళ్ల ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కొనసాగుతారని, రాజకీయాల్లో ఆయనే కీలకంగా ఉంటారని జోస్యం చెప్పారు. బిఆర్‌ఎస్ హయాంలో పంచాయతీలకు నిధులు ఇవ్వలేదని బిఆర్‌ఎస్ నేతలు విమర్శలు మాని కాంగ్రెస్ పాలనకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా ఉందని అన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

### తీర్మానం చేసిన 53 సంఘాల టిజెఎసి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని.. 53 సంఘాల టీ జేఏసీ తీర్మానం చేసింది. 53 సంఘాల టీజేఏసీ సమావేశం సోమవారం టీఎన్‌జీవో భవన్‌లో టీజేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ అధ్వర్యంలో 53 సంఘాల సమావేశం జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు. ఉద్యోగుల చందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని, బకాయిపడ్డ కరువు బత్యం(4)(డీఏ) బకాయిలను విడుదల చేయాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకి ఏకీకృత సర్వీస్ నిబంధనలను అమలు చేయాలి. జిల్లా ప్రజాపరిషత్ పరిధిలో కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, గచ్చిబౌలి టీఎన్‌జీవో రెండో ఫేస్‌లో 101.02 ఎకరాల స్థలాన్ని సొసైటీకి యాజమాన్య హక్కులు కల్పించాలని తీర్మానం చేశారు.



## అలౌకికవాదులు, అభివృద్ధి నిరోధకులపై క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటం

### పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్, టి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశంలో విద్వేషం పెంచుతూ అభివృద్ధినిరోధకులుగా అలౌకివాదులుగా చెలరేగేశక్తులపై క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటం చేయడానికి యువత కదలిరావాలని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు పిలుపునిచ్చారు. సోమవారం గాంధీభవన్‌కు రాజీవ్‌జ్యోతి చేరుకున్న సందర్భంగా గాంధీభవన్ ఆవరణలో మాజీ ఎంపి పిసిసి మాజీ అధ్యక్షుడు హనుమంతరావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో రాజీవ్ జ్యోతి యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈనెల 8న తమిళనాడు పెరంబుదూర్ నుంచి రాజీవ్ జ్యోతి యాత్ర బయలుదేరింది. రాజీవ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా పెరంబదూర్ నుంచి ఢిల్లీ వరకు రాజీవ్ జ్యోతి యాత్ర చేపట్టడం ఆనవాయితీగాజరుగుతోన్నది. నిజామాబాద్, ఆదిలాబాద్,నాగపూర్ మీదుగా ఈనెల 20న ఢిల్లీకి రాజీవ్ యాత్ర కొనసాగుతోంది. 20న ఢిల్లీలోని రాజీవ్ వీర్‌భూమి దగ్గర సోనియా రాహుల్‌గాంధీలకురాజీవ్ గాంధీజ్యోతిని అందజేస్తారు. ఈ సందర్భం పురస్కరించుకొని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత మాట్లాడుతూ దేశసంపద కేవలం ఒక్కరిద్దరు పెట్టుబడిదారుల చేతిలోకి పోతుందని ఇది విశాల భారత ప్రజావనికి మంచిదికాదని సంపదకేంద్రీకరణపై కూడా ప్రజలు క్విట్‌ఇండియాస్ఫూర్తి కాంగ్రెస్‌కు బాసటగానిలవాలని కోరారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో నవోదయ విద్యాలయాలతో మంచి నైపుణ్యం కలిగిన మానవ వనరులసృష్టికి రాజీవ్ బాటలు వేశారన్నారు. రాజీవ్‌స్ఫూర్తితో శాస్త్రసాంకేతిక రంగాలలో దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి యువత ముందుకు రావాలని కోరారు.

## క్రెస్ట్‌గేట్ల వద్ద వాక్‌వే బ్రిడ్జి తాళం ధ్వంసం చేసిన ఆంధ్ర నీటిపారుదల అధికారులు

### వారిని యథేచ్ఛగా అనుమతిస్తున్న సిఆర్‌పిఎఫ్ బలగాలు

### తెలంగాణ ఇంజినీర్ల విధులకు ఆటంకాలు

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ డ్యామ్‌పై నుంచి క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్ళడానికి అనుకూలంగా కొన్నేండ్ల క్రితం వేసిన వాక్‌వే బ్రిడ్జి గేట్లను ఆదివారం ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల ఇంజనీరింగ్ అధికారులు ధ్వంసం చేశారు. క్రస్ట్‌గేట్ల సమీపానికి వెళ్లడానికి వాక్‌వేకు ఆంధ్రవైపు నుంచి ఒక ద్వారం, తెలంగాణ నుంచి మరోద్వారం రెండు వైపులా ఉన్నాయి. ఈ గేట్ల నిర్వహణ పూర్తిగా తెలంగాణ అధికారులు చేపడుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పేషీ నుంచి వచ్చిన 20 మంది అధికారులు వాక్‌వే బ్రిడ్జి గేట్ తాళం కావాలని తెలంగాణ ఎన్‌ఎస్‌పి అధికారులను కోరారు. తాళం చెవి ఇవ్వడానికి కొంత సమయం పడుతుందని చెప్పడంతో ఆంధ్ర అధికారులు దౌర్జన్యంగా గేట్ తాళం పగలగొట్టి బ్రిడ్జిపైకి వెళ్లారని తెలంగాణ నీటి పారు దల అధికారులు ఆరోపిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై పహారా కాస్తున్న సిఆర్‌పిఎస్ సిబ్బంది కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరువచ్చినా అనుమతి ఇస్తు న్నారు.
మరోవైపు 13వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉందని తెలంగాణ ఎన్‌ఎస్‌పి అధికా రుల విధులను ఆటంకపరచడం కూడా ఇటీవల పెరిగిందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. డ్యామ్‌పై కంట్రోల్ రూమ్ 26వ గేట్ అవతల ఉందని అక్కడికి వెళ్లి డ్యూటిచేయలేని పరిస్థితులు ఉన్నాయని ఉద్యోగులు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుంచి వచ్చిన ఇరువై మందితో కూడిన ఒక మూక తాళం పగల గొట్టినట్లు తన దృష్టికి వచ్చిందని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చర్యలు తీసుకొంటామని ఎన్‌ఎస్‌పి ఇఇ మల్లికార్జురావు వివరించారు. ఫొటోలు విడియోలు ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా నాగార్జునసాగర్‌కు వరద కొనసాగుతున్నది. నాగార్జునసాగర్ పదిగేట్లు ఎత్తి కిందికి నీటిని వదలుతున్నారు. ఐదు అడుగుల ఎత్తుకు గేట్లు ఎత్తి 1,43,518 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతుండగా జలాశయంలోకి లక్షా 81వలే 716 క్యూసెక్కులు నీరు వరదగా వస్తున్నది. ఎన్‌ఎస్‌పి నీటి మట్టం 588.80 అడుగులకు చేరింది. ఇక్కడ గరిష్టంగా 312.5050 టిఎంసిలు నీటని నిల్వచేసే అవకాశం ఉన్నది కానీ అందులో ప్రస్తుతం 308.4658 టిఎంసిలు నీరు నిలిపినారు.

## కవితకు సుప్రీం కోర్టులో చుక్కెదురు

### మధ్యంతర బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదు నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితకు సుప్రీం కోర్టులోనూ చుక్కెదుర య్యింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం డిస్మిస్ చేసింది. ఈ సందర్బంగా అ టు కవిత తరపున వాదించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిద్గి, ఈడీ, సిబిఐల తరపున వాదించిన న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగాయి. మొదట ముకుల్ రోహిద్గి తన వాదనలు వినిపిస్తూ కవిత అరెస్టయి ఐదు నెలవుతుందని, లిక్కర్ స్కాంలో ఆమె పాత్రను ఇప్పటి వరకు ఈడీ, సిబిఐ నిర్ధారించలేదని, ఏదో కట్టుకథలు చెప్పినట్లుగా కొందరు సాక్షుల పేర్లు చెబుతున్నారు తప్పించి సరైన ఆధారాలు ఇవ్వలేక పోయారని వాదించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చినట్లు, మనీష్ సిసోడియాకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చినట్లు కవితకు వెంటనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన వాదించారు. ఒక మహిళను ఇంతకా లం జైల్లో వుంచడం సరైంది కాదని ఆయన వాదించారు. బెయిల్ పొందేందుకు ఆమె అర్హురాలని ఆయన వాదించారు. అయితే ఈ వాదనలను ఈడీ, సిబిఐ తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్ర వుందనడానికి అనేక ఆధారాలు వున్నాయని, వీటన్నింటిని ఇప్పటికే ఛార్జిషీట్ల రూపంలో కోర్టుకు సమర్పిం చడం జరిగిందని, ఈ ఛార్జిషీట్లను ట్రయల్ కోర్టు ఆమోదించడం కూడా జరిగిందని వారు తెలిపారు. లిక్కర్ స్కాంలో కవిత ముమ్మాటికీ దోషిగా వున్నారని, మహిళ అ యినంత మాత్రానా నేరాలు చేస్తే మినహాయింపులు వుండబోవని ఈడీ, సిబిఐ తరపు న్యాయవాదులు వాదించారు. లిక్కర్ స్కాంలో తాను దోషి అనే విషయం కవిత కు కూడా తెలుసునని, సిబిఐ, ఈడీలు సేకరించిన 493 సాక్షులు సైతం ఈ విషయాన్ని వెల్లడించారని వారు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయి, జస్టిస్ వి శ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కవిత బెయిల్ పిటిషన్‌పై తమ అభ్యంతరాలు తెలపాలని సిబిఐ, ఈడీకి నోటీసులు ఇచ్చారు. అయితే ఈ సందర్భంగా కవిత తరపున మరోసారి వాదించిన ముకుల్ రోహిద్గి ఈడీ, సిబిఐకి వెంటనే నోటీసులు ఇవ్వాలని, వీటికి వెంటనే సమాధానం చెప్పాలని ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరా రు. దీనికి న్యాయమూర్తులు అంగీకరించలేదు. ఈడీ, సిబిఐకి నోటీసులు ఇవ్వడం అనేది ఒక పద్ధతి ప్రకారం జరుగుతుందని, దానికి ఆ విభాగాల అధికారులు సమా ధానం ఇవ్వడం కూడా పద్ధతి ప్రకారమే జరుగుతుందని తెలిపారు. కవితకు ఇప్పటికిప్పుడు మధ్యంతర బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయమూర్తులు తేల్చిచెప్పారు. తర్వాత కవిత బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్‌చేస్తూ దీనిపై తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేశారు.

## ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే కఠినచర్యలు

### ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో ఎవరూ స్థలాలు కొనవద్దు

### త్వరలో చెరువులు, కుంటలకు పునర్జీవనం తీసుకొస్తాం

### హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న ఆక్రమణలు అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని ఈనేపథ్యంలోనే ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలు, చెరువులు,నాలాలను కాపాడేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈమేరకు సోమవారం బుద్ధభవన్‌లోని కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవని చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితిని తీసుకువస్తామన్నారు. ప్రజలు ఎవరూ ఆయా పరిధిలల్లో స్థలాలు, ఇండ్లు కొనుగోలు చేయవద్దని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో చెరువులను హైడ్రా ప్రధానంగా తీసుకుంటుందని మొదటి దశలో అక్రమణలు అడ్డుకోవడం, రెండో దశలలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందన్నారు. మూడోదశలో చెరువుల పూడిక తీసి వాననీటిని మళ్ళించి పునర్జీవనం తెచ్చి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎ.వి రంగనాథ్

గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్దరిస్తామన్నారు. హైడ్రా పరిధిలో చెరువులు, కుంటలు కలిపి 400లకుపైగా ఉన్నాయని ఎన్‌ఆర్‌ఎస్సీ నివేదిక ప్రకారం 44ఏళ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయని కొన్ని ప్రాంతాల్లో 60శాతం, మరికొన్ని ప్రాంతాల్లో 80శాతం కబ్జాలకు గురయ్యారని చెప్పారు. తమ సిబ్బంది ఎప్పటికప్పుడు చెరువుల పరిధిల్లోని ఆక్రమణలను గుర్తిస్తున్నారని వాటిపై దశలవారీగా చర్యలు తీసుకుంటామన్నారు. అవకాశం వాదం వల్ల గొలుసుకట్టు చెరులన్నీ మాయమయ్యాయని చెరువులలోని నీటిని మళ్ళించే నాలాలన్నీ పూడుకుపోయాయని వెల్లడించారు. నగరంలోని చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని పార్కుస్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తూ పార్కు స్థలాల్లో పెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలకు సహకరిస్తామని తెలిపారు. అలాగే నందగిరి హిల్స్ సొసైటీతో తమకు ఎలాంటి ఒప్పందం లేదన్నారు... అలాగే చందానగర్‌లో గతేడాది బఫర్‌జోన్‌లో నిర్మాణాలకు అనుమతిచ్చారని తెలిపారు. అక్రమంగా నిర్మించే నిర్మాణాలకు అనుమతిలు ఇస్తే సంబంధిత అధికారులపై విచారణచేసి చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు.

## ఇవిడివిఎం అధికారుల ఫిర్యాదుతో ఎమ్మెల్యే దానంపై జూబ్లీహిల్స్ పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 12, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నందగిరిహిల్స్ లోగల ఖాళీ ప్రదేశంలో ప్రహరీ కూల్చివేత వ్యవహారం చిలికి చిలికి గాలివాన మాదిరిగా పెద్ద ఎత్తున దుమారం రేపుతున్నది. స్థానికంగా ఉన్న గురుబ్రహ్మనగర్ వాసులతో పాటు ఏకంగా అధికార పార్టీ సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కూడా పోలీసులు కేసునమోదు చేశారు.ఘటనకు సంబంధించి వివరాల్లోకెళితే.. జూబ్లీహిల్స్ రోడ్డునంబర్ 52 లోనినందగిరిహిల్స్ లేఅవుట్ సొసైటీని ఆనుకుని ఖాళీ స్థలం ఉంది. ఈ స్థలంలో ఎప్పటినుంచో కొందరు గుడిసెలు వేసుకుని నివశిస్తున్నారు. గురుబ్రహ్మనగర్ బస్తీ పేరుతో వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నివశిస్తున్నారు.అయితే గతంలోకొందరికి ఇక్కడ పట్టాలు కూడా మంజూరు చేశారని స్థానికులు చెబుతుండగా వందల్లో పట్టాలు ఇస్తే వేలల్లో గుడిసెలు వేశారని సొసైటీ వారు అంటున్నారు. ఉన్నవారికి, బీదవారికి మధ్య జరుగుతున్న ఘర్షణగానే ఇంతకాలం అధికారులు చూస్తూ వచ్చారు. అయితే గత రెండు రోజుల క్రితం కాలనీ వాసులు ఎదురుగా గ్రీన్‌బెల్ట్ స్థలం ఉందంటూఈ బస్తీకి వెళ్ళే రాకపోకలు నిలిపివేస్తూ మూడు వైపులా ప్రహరీ గోడ నిర్మించారు.దీంతో బస్తీ వాసులు ఆగ్రహంతో గోడను కూల్చివేశారు. విషయం బస్తీవాసులు వెంటనే ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆయన ప్రహరీగోడ కూల్చివేసిన ప్రాంతానికి సందర్శించి బస్తీవాసుల న్యాయమైన కోర్కెలను సమర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీవాసులకు న్యాయం చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్య తీసుకువెళ్ళి పరిష్కరించడం జరకుగుతుందని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. కాగా ఈ విషయమై ఎన్‌ఫోర్స్ మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారి వి.పాపయ్య జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ..నందగిరిహిల్స్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఒక అక్రమ కాంపౌండ్ గోడను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై ఫిర్యాదు చేశారు.10 వ తేదీన గురుబ్రహ్మనగర్ సమీపంలోని నివాశితులు అక్రమంగా ఆ స్థలం లోకి చొరబడి కాంపౌండ్ గోడనుధ్వంసం చేయగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఈ చర్యను ప్రత్యక్షంగా వీక్షించి వారిని ప్రోత్స హించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఈ విషయమై జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరిని వివరణ కోరగా జీహెచ్ఎంసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేసిన రేవంత్

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సామాజిక మాధ్యమాలలో కారు కూతలు కూస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాకు సరికొత్త తెలంగాణను పరి చయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులకు తెలంగాణను స్వర్గంగా మార్చు తున్నారన్నారు. రేవంత్ అమెరికా పర్యటన విజయవంతం కావడంతో బిఆర్‌ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని, సూటూబూటు వేసుకొని దావోస్ వెళ్ళిన కెటిఆర్ ఎన్ని కంపెనీలను తెలంగాణకి తెచ్చారని ఆదిశ్రీనివాస్ ప్రశ్నించారు. కెటిఆర్ ఎంవోయు కుదుర్చుకున్న కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోయాయని ఒప్పందం చేసుకున్న కంపెనీలకు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించ లేదని ఆదిశ్రీనివాస్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి అమెరికాలో సక్సెస్ అవడంతో ఆయనను తక్కువ చేసి చూపించే ప్రయత్నం బిఆర్‌ఎస్ సామాజిక మాధ్యమం మొదలు పెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు.
బుర్రలేని వాళ్లు కెటిఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని ఆయన ఆరోపించారు. అంగుళం భూమి కేటాయించకముందే మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించడం హాస్యస్పదం అని ఆయన వ్యాఖ్యానించారు.తప్పులు చేసి తీహార్ జైలులో ఎవరు ఉన్నారో ప్రజలకు తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. కెటిఆర్ పదేళ్ళుగా సూటూబూటూ వేసుకొని చేసిన హడావిడికి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎనిమిదినెలలలోనే సమాధానం చెప్పారని ఆయన వివరించారు. ఒవైపు ప్రైవేటు ఉద్యోగ కల్పన మరోవైపు ప్రభుత్వ ఉద్యోగ కల్పన చేస్తూ సిఎం రేవంత్ ప్రజలకు సంక్షేమం అభివృద్ధి రుచి చూపుతుంటే బిఆర్‌ఎస్ తట్టుకోవడంలేదని అన్నారు. తెలంగాణ అభివృద్ధి మా లక్ష్యం అని ఆయన ప్రకటించారు. మూడు సార్లు దావోస్ వెళ్లి ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చావని కెటిఆర్‌ను నిలదీశారు. విదేశీ పర్యటనలతో దుబాయిలో బిల్డింగ్‌లు కొన్నది మీరు అని ఆయన అన్నారు. రేవంత్ పాలనకు బిఆర్‌ఎస్ పాలనకు పోలీకా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాపనిచేస్తూ పోతే మీ పార్టీ ఖతం అవుతుందని కెటిఆర్ స్క్రిప్ట్ బిఆర్‌ఎస్‌నేతలు చదివి వారి రాజకీయ జీవితం పాడుచేసుకోవద్దని హితవు చెప్పారు.

## యువతకు సిఎం అంతర్జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ యువత సన్మార్గంలో పయనిస్తూ దేశానికి మార్గనిర్దేశకులు కావాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు. తెలంగాణ యువత రాణించేలా ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్యాచరణ తీసుకుందని సిఎం తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో పాటు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చడం, పెడదారులను నియంత్రిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంచడం తదితర నిర్ణయాలు అందులో భాగమే అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## మంత్రి పొన్నంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి భేటీ

### నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గంలో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. సోమవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నంతో భేటీ అయిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో 21 కొత్త రూట్లలో పలు గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరారు. నియోజకవర్గానికి కొత్త బస్సులు మంజూరు చేయాలనీ, ప్రతీ మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ల పనులను అప్ గ్రేడేషన్‌తో పాటు శానిటేషన్ ఫండ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి, నారాయణపూర్ మండలాలలకు నూతన బస్ షెల్టర్లను నిర్మాణం చేయాలని కోరారు. కాగా, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇచ్చిన వినతులపై మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించారు.

## మేడిగడ్డ డ్రోన్ ఘటన కేసు విచారణ సెప్టెంబర్ 5కు వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజిపై ఎలాంటి అనుమతి లేకుండా డ్రోన్‌తో చిత్రీకరణ చేసిన ఘటనలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,బాల్కసుమన్‌లపై వేసిన కొట్టివేయాలని బిఆర్‌ఎస్ నేతలు వేసిన క్వాష్ పిటీషన్‌పై సోమవారం విచారణ చేపట్టి హైకోర్టు సెప్టెంబర్ 5కు వాయిదా వేసింది. కోర్టు హాజరుకు మినహాయింపు ఇచ్చిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజిపై ఏలాంటి అనుమతి లేకుండా డ్రోన్‌తో చిత్రీకరణ చేశారని మహదేవ్‌పూర్ పోలీసులు బిఆర్‌ఎస్ నేతలపై కేసును నమోదు చేశారు. మేడిగడ్డ పర్యటనలో కేటిఆర్‌పై నమోదైన కేసుపై హైకోర్టు స్టే విధించడంతో ఈ కేసును కూడా కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు విచారణ చేపట్టింది.

## దోస్త్ స్పెషల్ ఫేస్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేడు తుదిగడువు.. 44,683 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 స్పెషల్ ఫేజ్‌లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేడు(ఆగస్టు 13) తుది గడువు. స్పెషల్ ఫేజ్‌లో భాగంగా ఈ నెల 7న సీట్ల కేటాయింపు చేశారు. స్పెషల్ ఫేజ్‌లో 44,683 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి మొదట ఈ నెల 9 వరకు అవకాశం కల్పించగా.. ఆ తరువాత గడువును కాస్త 13 వరకు పెంచారు. నేటితో గడువు ముగియనుంది. దోస్త్-2024 స్పెషల్ ఫేజ్‌లో 46,538 మంది వెబ్‌ఆప్షన్లను ఇవ్వగా వారిలో.. 44,683 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 1855 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపులో భాగంగా కామర్స్ విద్యా ర్థులు 16,200 మందికి కేటాయించారు. లైఫ్‌సైన్సెస్ 9151 మం దికి, ఫిజికల్ సైన్స్‌లో 7624మంది ఉన్నారు. ఆర్ట్స్‌లో 7490 మందికి సీట్ల కేటాయింపు చేశారు. 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## టి.నాబ్ ఆధ్వర్యంలో డిఅడిక్షన్ కేంద్రాలు

### డ్రగ్స్, మద్యం వ్యసనపరులకు పునరావాసం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలతో పాటు మద్యం మహమ్మారిన పడి తమ జీవితాలను పాడుచేసుకుంటున్న యువతను సన్మార్గంలో తెచ్చేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) నిర్వహిస్తున్న 11 పునరావాస కేంద్రాలు (డి..ఆడిక్షన్ సెంటర్స్) సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల పునరావాస కేంద్రాలుండగా మరో ఐదుచోట్ల కొత్తగా ఏర్పాటు చేసేందుకు టి. నాబ్ ఏర్పాట్లు చేసింది. ఇప్పుడున్న 11 పునరావాస కేంద్రాలలో 2018 నుంచి ఇప్పటి వరకు 1178 మంది డ్రగ్స్, మద్యం బారినపడ్డ వారిని తిరిగి సాధారణ జీవితం గడిపేలా చేశారు. ఈ మేరకు టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మంలోని మదిర, నల్లగొండలోని చిట్యాల, రంగారెడ్డి జిల్లాలోని ఎల్‌బి నగర్, అమంగల్, కొత్తూరు, వికారాబాద్ జి ల్లాలోని తాండూరు, మెదక్ జిల్లాలోని నర్సా పూర్, అమంగల్, మేడ్చల్ జిల్లాలోని బొల్లారం, వరంగల్ జిల్లాలో హనుమకొండ, కరీంనగర్ జిల్లాలో అశోక్‌నగర్, ఆదిలా బాద్ జిల్లాలో ఆదిలాబాద్ పట్టణంలో పునరావాస కేంద్రాలు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. వీటితో పాటు కొత్తగా పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట్, యా దాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్ జిల్లాలలో త్వరలో పునరావాస కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి అక్కడి ని పుణులైన వైద్యులతో పాటు మానసిక వైద్యులు సరైనరీతిలో చికిత్స అందించడంతో పాటు కౌన్సిలింగ్ ఇస్తూ బాధితులను మళ్లీ చెడు మార్గంలో వెళ్లకుండా చూస్తున్నారని సందీప్ శాండిల్యా తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలను మరింత పటిష్టపరుస్తామని తెలిపారు.



ఉమెన్స్ క్రికెటర్స్‌తో హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు తదితరులు

## తొలిసారిగా హెచ్‌సిఎ ఉమెన్స్ క్రికెట్ లీగ్

### హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు

**హైదరాబాద్ ఆగస్టు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) చరిత్రలో తొలిసారిగా మహిళా క్రికెట్లర్లకోసం ఉమెన్స్ లీగ్‌ను ప్రారంభించినట్లు ఆసంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు వెల్లడించారు. సోమవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఉమెన్స్‌లీగ్ ప్రారంభోత్సవంలో జగన్మోహన్ రావు మాట్లాడుతూ అండర్ -15లో 12జట్లు, అండర్- 17లో 12జట్లు అండర్- 19లో ఆరు జట్లు పోటీపడనున్నాయని తెలిపారు. 15రోజులపాటు జరగనున్న ఈలీగ్‌లో సుమారు 450 మంది మహిళా క్రికెటర్లు ఆడనున్నారని తెలిపారు. మ్యాచ్‌లన్నీ హైదరాబాద్ కేంద్రంగానే జరగనున్నాయని, అయితే ప్రతి జట్టు ఒక్కమ్యాచ్‌అయినా ఉప్పల్‌లో ఆడేలా షెడ్యూల్ రూపొందించామని అన్నారు. భారత జట్టు మాజీ కెప్టెన్, హైదరాబాద్ దిగ్గజ క్రికెటర్ మిథాలీరాజ్ వంటి మేటి క్రికెటర్లను తయారు చేయాలనే ఆశయంతో ఈలీగ్‌కు రూపకల్పన చేశామన్నారు. భవిష్యత్‌లో టీమిండియా, డబ్ల్యూపిఎల్‌కు తెలంగాణ ఆడబిడ్డలను ఆడించడమే తమ లక్ష్యమని తెలిపారు. అలాగే తన సహచర అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో చర్చించి ,అన్ని సదుయాపాలున్న మహిళా క్రికెట్ అకాడమీ కూడా స్థాపించేందుకు కృషి చేస్తానని జగన్మోహన్‌రావు పేర్కొన్నారు.

# గ్రాండ్‌గా 'డబుల్ ఇస్మార్ట్' ప్రి రిలీజ్ ఈవెంట్



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్ - వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈమూవీలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మికౌర్ గ్రాండ్‌గా నిర్మించిన ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడిగా కావ్యథాపర్ నటించింది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో వరంగల్‌లో 'డబుల్ ఇస్మార్ట్' ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలాగ్రాండ్‌గా జరిగింది.

గ్రాండ్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఉస్తాద్ రామ్‌పోతినేని మాట్లాడుతూ, ఇస్మార్ట్ శంకర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి ఇక్కడికి వచ్చాం, మళ్లీ డబుల్ ఇస్మార్ట్ ఈవెంట్‌కి ఇక్కడి రావడం చాలా హ్యాపీగా వుంది. మణిశర్మ అద్భుతమైన ఆల్బం ఇచ్చారు. స్క్రీన్ మీద చూశాక పాటలు ఇంకా నెక్స్ట్‌లెవల్‌కి వెళ్తాయి. సంజయ్ దత్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా వుంది. ఈ పాత్రని ఆయన తప్పితే మరొకరు చేయలేరు. కావ్యచాలా మంచి అమ్మాయి చాలా హార్డ్‌వర్క్ చేసింది. విష్ హానెస్ట్‌గా తనపని తను చేస్తూ ఉంటాడు. ఛార్మిగారు ఫైటర్ అమెలేకుంటే సినిమా పాజిబుల్ అయ్యేది కాదు. పూరీతో ఎనర్జీషేర్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. ఆయనతో కలిసి పనిచేసినప్పుడుకిక్ నెక్ట్‌లెవల్‌లో వుంటుంది. పూరి మోస్ట్ ఇన్‌స్పైరింగ్ డైరెక్టర్స్ ఆఫ్ తెలుగు సినిమా.

డైరెక్టర్ పూరి జగన్నాథ్ మాట్లాడుతూ,మీరు ఊరు రాకుండా మిమ్మల్ని కలవకుండా మిమ్మల్ని కలవకుండా మా సినిమా రిలీజ్ అవ్వవ్. డబుల్ ఇస్మార్ట్ సినిమా ఆగస్టు15న రిలీజ్ అవుతుంది. డబుల్ ఇస్మార్ట్ గురించి మాట్లాడాలంటే ఒకే ఒక పేరు.. రామ్ పోతినేని. ఇస్మార్ట్ శంకర్, డబుల్ ఇస్మార్ట్.. రామ్‌పోతినేని ఎనర్జీ. రామ్‌ని సెట్స్‌లో చూసినప్పుడు తన కసికనిపిస్తుంది. అది నన్ను చాలా ఎక్సయిట్ చేస్తుంది. తన క్యారెక్టర్, హెయిర్‌స్టయిల్, నడక, స్లాంగ్ .. ఇవన్నీ తను పెర్ఫార్మ్ చేయడం వలనే అవుతుంది. తన వెరీ గుడ్ యాక్టర్, డ్యాన్సర్.రామ్ పోతినేని లేకపోతే ఇస్మార్ట్ శంకర్ లేదు. థాంక్‌యూ రామ్. ఈ సినిమాలో పనిచేసిన యాక్టర్స్‌కి, టెక్నిషియన్స్‌కి థాంక్స్.చార్మికౌర్ మా కంపెనీ స్ట్రెంత్. ఏదైనా పని చెబితే చేసుకొస్తుంది. చాలా హార్డ్‌వర్కర్. ఫిలింమేకింగ్‌లో హార్డ్‌టైమ్‌లో తను,తన వెనుక విష్ వెనుకనిల్చుంటాడు. థాంక్‌యూ విష్. ఈ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ. పోలీస్ డిపార్ట్మెంట్‌కి థాంక్స్.ఆగస్ట్ 15 సినిమా రిలీజ్ అవుతుంది. ప్లీజ్ వెళ్లి చూడండి.. రామ్ పోతినేని మిమ్మల్నిఎంటర్‌టైనర్ చేయడానికి రెడీగా వున్నారుఅని అన్నారు. హీరోయిన్ కావ్యథాపర్ మాట్లాడుతూ, మీ అభిమానం చూస్తుంటే ఒకడ్రీంలా వుంది. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ జర్నీ వెరీ స్పెషల్. ఇందులో మంచి క్యారెక్టర్ ఇచ్చిన పూరీకి చాలా థాంక్‌యూ. అందరికీ పేరుపేరున థాంక్స్.ఆగస్టు 15న డబెల్ కామెడీ, డబుల్ యాక్షన్, డబుల్ మ్యూజిక్‌లా వుంటుంది. మార్ ముంత చోడ్ చింతా అని అన్నారు.

# యాభై సంవత్సరాల క్రితమే తయారైన తొలి దళిత చిత్రం 'కాలం మారింది'



1972 సంవత్సరం తెలుగు సినిమా చరిత్రలో ఒక మరుపురాని మధుర ఘట్టం. సంవత్సరానికి దాదాపు నలభై నుండి ఏభై చిత్రాలు తయారవుతున్న రోజులవి. సగటు నిర్మాత లక్షల కొద్దీ పెట్టుబడి పెడతారు కనుక, మనసంతా వ్యాపారం, విజయావకాశాల మీదే కేంద్రీకృతం కావటం సహజమే. దర్శకుడు కూడా బాక్సాఫీసును సంచనలనం చేయగల చిత్రమే ఆశిస్తారు. అందుకు తగిన కథలు రాయిస్తారు. శతదినోత్సవాలు ఆనందోత్సవాలుగా వేయిదీపాలు వెలిగించిన తెలుగు సినిమా అప్పుడే మూడు పువ్వులు ఆరుకాయలుగా విరబూసి, సంతోష సాగరంలో తేలియాడుతున్న వ్యాపార ప్రధాన రోజుల్లో : చరిత్రకు భిన్నంగా, ఆనవాయితీకి అతీతంగా, పండిత పామరులు సైతం ముక్కున వేలేసుకున్న సందేశాత్మక చిత్రం 'కాలం మారింది'. దళిత సంక్షేమమే ప్రధాన ఆశయంగా తయారైన ఈ చిత్రాన్ని ఆనాటి యువ పాత్రికేయుడు వాశిరాజు ప్రకాశం నిర్మాణం చేశారు. ఒక పాత్రికేయుడు తన ఆశయాలకు హారతి పడుతూ, తాను నిర్మించే చిత్రం చిరకాలం సజీవంగా వుండాలన్న కమ్మని కలతో ఈ 'కాలం మారింది'. ఈ చిత్రానికి కళాతపస్వి కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించారు. ఈకథ వినగానే 'కళాతపస్వి' ఎంతగానో ముచ్చట పడ్డారని, అదే గంటలో ఆయన ఈ చిత్రానికి అంగీకారం తెలియజేయటం తను మరవలేని ఆనందకరమని నిర్మాత తెలియజేశారు.

ఆరోజుల్లో చలన చిత్ర రాజధాని చెన్నై నగరమని అంటే అలనాటి మదరాసు, దక్షిణాదికి చెందిన నాలుగు భాషలు : తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం భాషల్లో చిత్రాలన్నీ మదరాసులోనే తయారవుతుండేవి. ఈ నాలుగు భాషలవారి మధ్య భాషా భేదాలు వుండేవి కాదు. అందరికీ అన్ని భాషల్లో ప్రావీణ్యం వుండేది. స్టూడియోలు అందరికీ సమానమే. అలాగే లాబోరేటరీలు కూడా. అన్నీ ఒకటే. ఒక ఆదర్శకుటుంబంగా విరాజిల్లేది. ఆ పరిస్థితిలో నిర్మాత ప్రకాశం 'కాలం మారింది ' చిత్రాన్ని అక్కడే నిర్మించారు. తన చిత్రానికి బాసటగా మూడుసార్లు ఊర్వశి అందుకున్న ప్రతిభాశాలి శారద ఈ చిత్రానికి ఎంతో సహకారం అందించారు. అలాగే కథనాయకుడు ఆంధ్రుల అందగాడు శోభన్‌బాబు హీరోగా ఎంతోగానో సహకరించారు. తతిమ్మా పాత్రలలో గుమ్మడి, అంజలీదేవి, చంద్రమోహన్, గీతాంజలి, సాక్షి రంగారావు తోపాటు ఒక అరుదైన ఎంఎల్ఎ కామేశ్వరరావ్ పాత్రలో అల్లు రామలింగయ్య ఆ పాత్రకు జీవం పోయటం తాను, ప్రేక్షకులు మరువలేరన్న వాస్తవాన్ని నిర్మాత ప్రకాశం తెలిపారు. నాటి ముఖ్యమంత్రి బంగారు నందులను బహుకరించిన ఈ చిత్రం పట్ల దళిత కథాంశం పట్ల మక్కువ పెంచుకున్న నిర్మాత ప్రకాశం ఏభై సంవత్సరాల తర్వాత మరోసారి 'కాలం మారింది' చిత్రాన్ని నిర్మించాలన్న ఆశను, ఆశయాన్ని పరవశంతో తెలిపారు. నాటి సామాజిక పరిణామాలలో నైతికంగానే 'కాలం మారింది' అన్న ఆనందం వ్యక్తం చేశారు నిర్మాత ప్రకాశం.

# 'ధూం ధాం' టీజర్ విడుదల



చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెల కిషోర్, పృధ్వీరాజ్, గోపరాజు రమణ ఇతరకీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు.'ధూం ధాం' సినిమాను లవ్,ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీమోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు 'ధూం ధాం' టీజర్‌ను స్టార్ హీరో గోపీచంద్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ శ్రీను వైట్ల చేతుల మీదుగా రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా..డైరెక్టర్ శ్రీను వైట్ల మాట్లాడుతూ, 'ధూం ధాం' సినిమా టీజర్ చాలా బాగుంది. 'ధూం ధాం' సినిమాకు పనిచేసిన టీమ్‌లో చాలా మంది నాకు దగ్గరి వాళ్లు. గోపీ మోహన్ ఈ సినిమాకు మంచి స్టోరీ స్క్రీన్ చేశారు. డైరెక్టర్ సాయికిషోర్ నాదగ్గర డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లోదుబాయ్ శీనునుంచి బాద్‌షా వరకు వర్క్ చేశారు. నిర్మాత రామ్‌కుమార్ ఫ్యాషన్, డెడికేషన్ ఉన్న డైరెక్టర్. ఈ సినిమా రామ్‌కుమార్, హీరో చైతన్‌కు మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాని అన్నారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ, 'ధూం ధాం' సినిమా టీజర్ ఆకట్టుకునేలా ఉంది. సెప్టెంబర్ 13న 'ధూం ధాం' సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా సక్సెస్ అయ్యి రామ్ కుమార్‌కి, సాయికి, చేతన్‌కృష్ణకు మంచి పేరు తీసుకురావలి. రామ్‌కుమార్ నిర్మాతగా మరిన్ని మూవీస్ చేయాలని అన్నారు.

# 'మట్కా' ఫస్ట్‌లుక్ రిలీజ్



మోగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తనమోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ 'మట్కా'తో పాన్ ఇండియాలో అడుగుపెడుతు న్నారు. కరుణకుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

ఈ రోజు ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. మేకర్స్. ఇది వరుణ్ తేజ్ యంగ్ స్టర్, అండ్ మిడిల్ ఏజ్ మ్యాన్‌గా రెండు డిఫరెంట్ అవతార్స్‌లో ప్రజెంట్ చేసింది. సినిమాలో నాలుగు డిఫరెంట్ గెటప్‌లలో హీరో 24 ఏళ్ల జర్నీని అద్భుతంగా చూపించనున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో అండర్ డాగ్ నుంచి ఓవర్‌లార్డ్ వరకు రెండు షేడ్‌లు కనిపిస్తున్నాయి. అతను తన టెరిటరీకి రాజు ఎదుగుతాడు.

సిగార్ తాగుతూ ఇంటెన్స్‌గా కనిపించిన హీరో డాన్ ఇమేజ్‌లో యూత్, డాషింగ్‌గా కనిపించారు. అతని డ్రెస్సింగ్ స్టైల్ వింటేజ్ వైబ్‌లో అదిరిపోయాయి. రెండు లుక్స్ రిచ్‌అండ్ స్టయిలిష్‌గా వున్నాయి. తన టేబుల్ మీద తుపాకీ ఉంది. ప్లే కార్డులలో కింగ్ కార్డ్ బ్యాక్ డ్రాప్‌గా వుంది. వరుణ్ తేజ్ డిఫరెంట్ షెడ్స్‌లో కనిపించిన ఈ ఫస్ట్‌లుక్ డబుల్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఈ పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగిన ఈ సినిమాలో మీనాక్షిచౌదరి, నోరా ఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ కిషోర్‌కుమార్ డీవోపీ పనిచేస్తుండగా, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

# 'తంగలాన్' అన్ని ఎమోషన్స్ ఉన్న మూవీ

## -హీరో చియాన్ విక్రమ్



చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' ఈ చిత్రాన్ని దర్శకుడు పారంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తు న్నారు. 'తంగలాన్' సిని మాలో పార్వతి తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ నేపథ్యంలో యాదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తెలుగులో ఈచిత్రాన్ని మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. విజయవాడలో 'తంగలాన్' చిత్ర ప్రెస్‌మీట్ నిర్వ హించింది. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లా డుతూ, మా 'తంగ లాన్' మూవీ ప్రమోషన్ కోసం విజయ వాడ రావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ హోటల్‌లో ఫుడ్ చాలా టెస్టీగా ఉంది. వీవీఐటీ కాలేజ్‌లో విజిట్ చేశాం. అక్కడస్టూడెంట్స్ ఎనర్జీ సర్‌ప్రైజ్ చేసింది. అక్కడి ఆడియెన్స్ మంచి సినిమాకు ఎంతగా సపోర్ట్ చేస్తారో నాకు తెలుసు నా 'అపరిచితుడు' సినిమా దేశంలోనే విజయవాడలో అత్యధిక రోజులు ఆడింది. మీఅందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఇదిబ్యూటిఫుల్ అడ్వెంచర్ మూవీ .డైరెక్టర్ రంజిత్ అందంగా రూపొందించారు. ఒక మంచి సినిమా ఆగస్టు 15 థియేటరులో చూడండిని అన్నారు. హాలీవుడ్ నడుటు డేనియల్ మాట్లాడుతూ, 'తంగలాన్' మూవీ నేనొక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాను. గ్రేషేడ్స్ ఉన్న క్యారెక్టర్ నాది. ఈ మూవీలోకి తీసుకొచ్చిన నిర్మాత జ్ఞానవేల్ రాజాకు థాంక్స్ అన్నారు. హీరోయిన్ మాళవిక మాట్లాడుతూ, 'తంగలాన్' ప్రమోషన్ కోసం విజయవాడ రావడం సంతోషంగా వుంది. ఇందులో 'ఆరతి' అనే క్యారెక్టర్ చేస్తున్నాను. నా కెరీర్‌లో బెస్ట్ రోల్ ఇలాంటి గొప్పమూవీలో నటించడం సంతోషంగా వుంద న్నారు. నిర్మాత ధనుంజయ్ మాట్లాడుతూ 'తంగలాన్' సినిమా నుంచి ఇప్పటిదాకా చూసినటీజర్ ట్రైలర్‌కొంత మాత్రమే. సినిమాలో మెస్మరైజింగ్ కంటెర్ ఉంది. ఛియాన్ విక్రమ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఆయన ఈ క్యారెక్టర్ ఎలా నటించారని ఆశ్చర్యపోతారు. అంత డేడీకేషన్‌తో నటిం చారు. తప్పకుండా థియేటర్‌లోచూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.




# 'వీక్షణం' ఫస్ట్‌లుక్ విడుదల



యువకథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతోన్న చిత్రం'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. చిమ్మచీకటి బైనాకులర్స్ నుంచి వస్తోన్న కాంతిలో హీరో రామ్ కార్తీక్ నిలుచుని ఉన్నారు. పోస్టర్‌తోనే మేకర్స్ సినిమా కంటెంట్ డిఫరెంట్‌గా ఉండబోతుందనే నమ్మకాన్ని క్రియేట్ చేశారు.

ప్రస్తుతం సినిమా చిత్రీకరణను పూర్తి చేసుకుంది. ఫస్ట్‌కాపీ కూడా సిద్ధమైంది. సాయిరామ్ ఉదయ్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి సమర్థ్ గొల్లపూడి సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ తెలియ జేశారు.

# 'కంగువ' ట్రైలర్ రిలీజ్

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యువీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ చేశారు. మెస్మరైజింగ్ మేకింగ్‌తో 'కంగువ' ట్రైలర్ ఆకట్టుకుంది. 'కంగువ' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే- ఒక అందమైన దీవిని పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. రహస్యాలెన్నో ఆ దీవిలో దాగి వున్నాయి. యుద్ధాలు, ఆక్రమణలు చేస్తూ ఎదురొచ్చిన వారిని క్రూరంగా చంపే భయంకరమైన బాబీ డియోల్ కనిపించారు. అతనే ఒక సైన్యం లాంటి కంగువ పాత్రలో సూర్య మేకోవర్, ఫెరోషియస్



పర్ ఫార్మెన్స్ ట్రైలర్‌కు హైలెట్‌గా నిలుస్తోంది. నాయకుడిగా తన వారిని కాపాడుకునేందుకు కంగువ చూపించే ధీరత్వం, చేసే సాహసోపేత పోరాటాలు చూపు తిప్పుకోలేకుండా ఉన్నాయి. భారీ నౌకలపై జరిగే యుద్ధ సన్నివేశాలు వరల్డ్ సినిమాను గుర్తు చేసేలా ఉన్నాయి.

హై క్వాలీ విజువల్ ఎఫెక్టులు మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10 వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను నైజా ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

# మురుగదాస్ మూవీలో బిజుమీనన్



శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్‌పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్‌లో గ్రాండ్‌గా రూపొందుత్ను ఈ మూవీలో మలయాళ సూపర్‌స్టార్ బిజు మీనన్ పవర్‌ఫుల్ రోల్‌లో నటిస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఎనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో బిజు మీనన్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో బిజుమీనన్ ప్రెజెన్స్ సినిమా పై చాలా క్యూరియాటిసిటీ పెంచింది. దర్శకుడు ఏఆర్‌మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్,యూనిక్ సెట్టింగ్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు.

ఈ చిత్రం హై యాక్షన్ -ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్‌ని అందిస్తుంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్,స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తారు. ట్యాలెంటెడ్ కన్నడ యాక్ట్రస్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీలక్ష్మి మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ రాక్‌స్టార్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్షన్ వహిస్తున్నారు. ఈ చిత్రానికి మాస్టర్ సుబ్బరాయన్ యాక్షన్ కొరియోగ్రాఫ్ అందించారు.

# వారిపై చెడు ప్రభావం పడేలా..



ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడు కుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్లు లేనప్పుడో, ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. ◻



తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడడం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శనమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్రదాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణంలోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మదురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..

**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానినకి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగదారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.

**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు..

# సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..



వాటిని వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యావరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణాళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగుతున్నా. అలాగే మా వారి ప్రోత్సాహం కూడా నన్ను ముందుకు నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. ◻

# తేనెతో ఆ మచ్చలు దూరం



తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు.. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడు తుంది. మరి అదెలాగో తెలుసుకోవాలనుకుంటున్నారా?

- ◆ కాలి గాయాల పైన తేనెను పూయడం నల్లమచ్చలు పడవు.
- ◆. మొటిమల మీద తేనెను రాయడం వల్ల అతి త్వరగా తగ్గుతాయి.
- ◆. తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి.
- ◆. తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్న మాట.
- ◆. మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం పల్లగా మారిందా..? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది. పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- ◆ రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.



**ఇవి కూడా...**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది.
- తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా తయారువుతుంది.
- టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బుదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల బరువు తగ్గే అవకాశాలుంటాయి.

◻

# సాధనం చిన్నది.. సాయం పెద్దది

ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లిక్ గ్రైండర్ అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పనిలేదు.



దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి, టొమాటోలు-ఇలా అన్నిటికీ ఉపయోగించ వచ్చు. ఈ చిన్న సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉంటుంది. ఎక్కువకాలం మన్నుతుంది. ◻

# రక్తహీనత లేకుండా..



వర్షం సాక్షిగా వీలైనప్పుడల్లా వేడివేడి మొక్కజొన్న పొత్తును లాగిం చేస్తాం కదా.. ఏదో కాలక్షేపానికి తినడమే కాదు. ఇది ఆరోగ్యానికి కీ ఎంతో మేలు చేస్తుంది. ఎలాగంటే..

- ✦ మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రక్తాన్ని వృద్ధిచేస్తుంది.
- ✦ దీన్ని తరచూ తింటే పేగులకు బలం చేకూరుతుంది.
- ✦ మూత్రపిండాల సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది.
- ✦. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించడానికీ సాయపడుతుంది.
- ✦ పక్క తడిపే అలవాటును మాన్పించాలంటే.. తరచూ దీన్ని పిల్లలకు తినిపించాలంటారు నిపుణులు.
- ✦ ఇది మూత్రంలో మంటను తగ్గిస్తుంది.
- ✦ ఈ కాలంలో తరచూ వచ్చే జలుబూ, దగ్గుల నివారణకు ఉపయోగపడు తుంది.

◻

# ఒక్క ఆపిల్‌లో..

ఒక్క ఆపిల్ లో పదికోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. రోజుకో ఆపిల్ తింటే.. ఎన్నో రకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని మనకు తెలుసు. కానీ, ఒక్క ఆపిల్‌ను తింటే 10 కోట్ల బ్యాక్టీరియాలు మన పొట్టలోకి చేరినట్టే అని మీకు తెలుసా! మరీ అంత ఆశ్చర్య పోకండి. అదంతా మనకు మంచి చేసే బ్యాక్టీరియానే! అవును .. 240 గ్రాముల బరువున్న ఒక ఆపిల్‌లో సుమారు 10 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందట. తాజాగా ఆస్ట్రియాలోని గ్రాజ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఆపిల్‌లోని కాడ, గుజ్జు, విత్తనాలు, తొక్క.. ఇలా ప్రతి భాగమూ.. బ్యాక్టీరియా మయమేనట. ఇక గుజ్జు, విత్తనాలైతే బ్యాక్టీరియా హాట్‌స్పాట్‌లే. అయితే, సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆపిల్ రకాలే ఉత్తమం అంటున్నారు పరిశోధ నలు. ఎందుకంటే, ఈరెండు రకాల ఆపిల్ పండ్లలో బ్యాక్టీరియా సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, అందులో ఉండే మంచి బ్యాక్టీరియాలో మాత్రం తేడా ఉంటుందట. పంట పండే ప్రాంతం, భద్రపరిచే విధానాలను బట్టి వాటిలోని మైక్రోబయోమ్‌ల కంపోజిషన్ మారిపోతుందట. దాన్నిబట్టే ఆపిల్ రంగూ, రుచీ, రూపంలోనూ మార్పులొస్తాయట. ఏదిఏమైనా ఈ ఆపిల్‌లో ఓ బ్యాక్టీరియా సామ్రాజ్యమే ఉందన్నమాట! ఇంతకూ ఈరోజు మీరు మీ పొట్టలోకి ఎన్ని కోట్ల బ్యాక్టీరియాను పంపారు. ◻



ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది. లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.

అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు. కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చుకోవడంతో పాడవకుండా ఉంటాయి. అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్లలో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముడి వేయాలి. వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల

# వర్షాకాలంలో వంటింట్లో !




నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు, ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.

**ఆహార పదార్థాలు..** అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచు తుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు. ◻



# ధైర్యమే ఆయుధం

స్వామి వివేకానంద పరివ్రాజక సన్యాసిగా దేశమంతా పర్యటిస్తూ వారణాసి వెళ్లారు. ఆంజనేయ ఆలయం దర్శించుకొని తిరిగొస్తున్నారు. ఇంతలో కోతుల సమూహం కనిపించింది. అన్ని కోతులు ఒకేసారి ఎదురొచ్చే సరికి ఏం చేయాలో తోచక వెనుతిరిగారు. అవి వెంబడించసాగాయి. స్వామీజీ నడక వేగాన్ని పెంచారు. మర్కటాలూ అంతే వేగంగా తరమసాగాయి. నిస్సహాయస్థితిలో స్వామీజీ అటూ ఇటూ చూస్తున్నారు. ఇంతలో దగ్గర్లో చెట్టుకింద ఓ వృద్ధసాధువు 'అవేమీ చేయవు. భయపడకుండా ధైర్యంగా ఎదుర్కో అని హితవు పలికారు. దాంతో వివేకానంద పరుగు ఆపి నిర్భయంగా, స్థిమితంగా నిలబడ్డారు. తదేక దీక్షతో కోతుల వంక చూశారు. అంతే అవి తోకముడిచి పారిపోయాయి. కొన్ని సంవత్సరాల తర్వాత స్వామీజీ న్యూయార్క్‌లో ప్రసంగిస్తూ వారణాసి సంఘటన ప్రస్తావించారు. ఆ ఉదంతం నుంచి దేన్నయినా ధైర్యంగా ఎదుర్కోవాలనే పాఠం నేర్చుకున్నాను. సమస్యలను చూసి పారిపోకుండా నిర్భయంగా నిలిస్తే ఎంతటి భయానక పరిస్థితులైనా చక్కబడతాయి. ఎదురుతిరిగితే అవే పారిపోతాయి. పిరికివాళ్లకు పిల్లి కూడా పులిలాగే కనపిస్తుంది. ధీశాలులు పులిని చూసినా భయపడరు. వాళ్లను ఏ అవాంతరాలూ అడ్డుకోలేవు. ధైర్యమే ఆయుధమౌతుంది అంటూ ఉద్ఘాటించారు. ◻



ఆధ్యాత్మికం

# హరాభరా కబాబ్

**కావలసినవి :** శనగపిండి-పావుకప్పు, బంగాళదుపంలు-మూడు, బచ్చలి తరుగు-రెండు కప్పులు, పచ్చి బఠాణీలు- అరకప్పు, పచ్చిమిర్చి-రెండు, అల్లం-అంగుళం ముక్క, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్ పౌడర్- చెంచా, చొప్పున, గరం మసాలా-పావు చెంచా, నూనె, ఉప్పు-తగినంత, జీడిపప్పు-చారెడు.

**తయారీ :** కడిగిన బచ్చలికూరను రెండు నిమిషాలు వేడి నీళ్లలో ఉంచి, తీసి చల్లటి నీళ్లలో వేయాలి. నిమిషం తర్వాత నీళ్ల వడకట్టేసి.. సన్నగా తరిగి పక్కనుంచాలి. శనగపిండిని తక్కువ సెగ మీద కాస్త వేయించి.. మంచి వాసనరాగానే దించేయాలి. బంగాళదుంపలు, పచ్చి బఠాణీలను ఉడికించు కోవాలి. అల్లం, పచ్చిమర్చిలను కచ్చాపచ్చా దంచాలి. ఒక పాత్రలో బచ్చలి తరుగు, పొట్టు తీసిన బంగాళదుంపలు, ఉడికించిన బఠానీలు, అల్లం మిర్చి ముద్ద వేసి పప్పుగుత్తితో మెదపాలి. అందులో శనగపిడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్ పౌడర్, గరం మసాలా, ఉప్పు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో వడల్లా చేసి, ఒక్కో దాని మీద జీడిపప్పులు గుచ్చినట్లుగా పెట్టాలి. పెనం మీద కాస్త నూనె వేసి వీటిని వేయించాలి. అంతే.. ఘుమఘుమలాడే హరాభరా కబాబ్ రెడీ. ◻



# అరచేతులు మృదువుగా..

ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి. కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది. పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది. ◻





# విండీస్ తొలి టెస్టు డ్రా

## దక్షిణాఫ్రికా కొంప ముంచిన వరుణుడు

### 15 నుండి రెండో టెస్టు ప్రారంభం

**ఢిల్లీ:** ట్రినిడాడ్ వేదికగా దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్టు డ్రాగా ముగిసింది. అయితే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా మాత్రం పూర్తి ఆధిపత్యం సాధించింది. కానీ దురదృష్టవశాత్తూ పదే పదే వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 357 పరుగులు చేయగా, ఆతిథ్య విండీస్ 233 పరుగులకే ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో కెప్టెన్ టెంబా బావుమా 86 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, టోనీ డి జోర్జి 78 పరుగులు, బవెర్రెయిన్నే 39 పరుగులతో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో 124 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌ను 173/3 వద్ద డిక్లేర్ చేసింది. ప్రొటీస్ సెంకడ్ ఇన్నింగ్స్‌లో స్టబ్స్ 68 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు. 298 పరుగుల లక్ష్యంతో నాలుగో ఇన్నింగ్స్ ఆరంభించిన విండీస్ ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. దీంతో మొదటి టెస్టు డ్రాగా ముగిసింది. కరేబియన్ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆలిక్ అథానాజ్ 92 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఈ నెల 15వ తేదీన గయానా వేదికగా ప్రారంభం కానుంది.

# పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌కై బంగ్లా జట్టు ఖరారు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం బాంగ్లాదేశ్ జట్టు ఖరారైంది. తొలి టెస్టు ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకూ రావల్పిండి వేదికగా జరగనుంది. రెండో టెస్ట్ ఈ నెల 30వ తేదీ నుండి సెప్టెంబరు 3వ తేదీ దరకూ కరాచీలో నిర్వహిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ జట్టులో సీనియర్లు షకీబ్ అల్ హసన్, తస్కిన్ అహ్మద్, ముష్ఫికరల్ రహీం, షక్షరిపుల్ ఇస్లాం, మొమినుల్ హక్ చోటు



దక్కించుకోగా, నజ్ముల్ హసన్ షాంటో జట్టుకు సారధిగా వ్యవహరించనున్నాడు. బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హోస్సిన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జాకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిట్టన్ కుమార్ దాసన, మెహిదీ హషన్ మిరాజ్, తైజుల ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రానా, షోరీఫుల్ ఇస్లాం,హసన్ మహముద్, తస్కిన్ అహ్మద్, సయ్యద్ ఖలీద్ అహ్మద్ ఉన్నారు.

**పాకిస్థాన్ జట్టు:** షాన్ మసూద్ (కెప్టెన్), సైమ్ అయూబ్, మహ్మద్ హురైరా, బాబర్ అజామ్, అబ్దుల్లా షఫీక్, అఘాసల్మాన్, సౌద్‌షకీల్, కమ్రాన్‌గులామ్, అమెర్‌జమాల్,మహ్మద్ రిజ్వాన్, సర్ఫ రాజ్‌అహ్మద్,మీర్‌హమ్జా, మహ్మద్‌అలీ, నసీంషా,అబ్రార్‌అహ్మద్,ఖుర్రమ్‌షెహజాద్, షాహీన్‌అఫ్రిది.

# భారత్‌కు 7 పతకాలు జస్ట్ మిస్

## ఒలింపిక్స్‌లో విఫలమైన అథ్లెట్లు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణాలతో పాటు, రెండంకెల మీద పతకాలను సాధిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలన్నింటినీ అడియాశాలు చేశారు. ఈసారి ఒలింపిక్స్‌లో భారత్ క్రీడాకారులు మంచి ప్రదర్శన చేస్తారని భావించినా విఫలమయ్యారు. గత టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ స్వల్పంగా 7 పతకాలను సాధించినా, ఈ పారిస్ ఒలిపింక్స్‌లో దాని కంటే రెండంకెల మీద పతకాలు తెస్తారనుకున్నా, కనీసం గతం కంటే పతకాల సంఖ్య దిగజారడం భారత్ క్రీడాకారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మరో 7 పతకాలకు అవకాశం వచ్చినా భారత్ అథ్లెట్లు వాటిని త్రుటిలో మిస్ అయ్యారు. అటువంటి త్రుటిలో పతకం మిస్ అయినా వారిలో మను బాకర్ ఒకరు. మను అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే మను మరో పతకం సాధించే అవకాశం ఉంది. ఆమ ఎ 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో త్రుటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. ఇక బ్యాడ్మింటన్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీ ఫైనల్స్‌కు చేరాడు. అయితే ఇందులో ఓటమిని చవిచూశాడు. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13-21, 21-16, 21-11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓటమి చెందాడు. అలాగే మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడా




ఉండటంతో ఈ ద్వయం నాలుగ స్థానంలో నిలిచి పతక అవకాశాన్ని కోల్పోయింది. కాగా మిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో బొమ్మదేవర ధీరస్, అంకిత భకత్ ద్వయం మరో పతకాన్ని తెస్తుందని అంతా భావించారు. కానీ అమెరికాకు చెందిన కేసీ కౌఫక్షల్డ్, బ్రాడీ ఎలిసన్ జంట 2-6తో పరాజయం చెందారు. ఇక్కడా కడా ఈ భారత్ జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది. ఇక భారత్ షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచిచంది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే క్రొయేషియాకు చందిన మారిసిక్ మిరాన్ చేతిలో ఓటమి చెంది జెస్ట్ పతకం మిస్సయ్యాడు. అదేవిధంగా స్టార్ మహిళా అథ్లెట్ మీరాబాయి చాను నుండి కోట్లాది మంది క్రీడాభిమానులు పతకం ఆశించారు. టోక్యో ఒలిపిక్‌సలో రజత పతకం సాధించిన ఈ మె ఈసారి బంగారు పతకం తెస్తుందని ఎదురు చూశారు. అయితే కేవలం 1 కేజీ తేడాతో నాలుగో స్థానంతో సరిపెట్టింది. కాగా రెజ్లింగ్ మహిళల 50 కేజీల విభాగంలో వినేష్ ఫోగట్ ఫైనల్‌కు చేరింది. అయితే 100 గ్రాములు బరువు పెరగడంతో అనర్హతకు గురైంది. లేకుంటే బంగారు లక రజత పతకం అయినా వచ్చి ఉండేది.

# ముగ్గురు భారత్ కీలక ప్లేయర్లు రిటర్న్

## పాత జట్లుకు వచ్చేందుకే సిద్ధం

### బెంగళూరు, హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వైపు చూపు


**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలానికి సంబంధించి వివిధ ఫ్రాంచైజీలు కసరత్తు ముమ్మరం చేశాయి. ఎవరిని రిలీవ్ చేయాలి, ఎవరిని రిటైన్ చేయాలి అనే విషయంలో ఒక్కో టీమ తనదైన వ్యూహం సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో చాలా మంది కీలక ఆటగాళ్ల టీమ్‌లలో కూడా పునర్వ్యవస్థీకరణ చేసే పనిలో నిమిగ్నమయ్యాయి. ఈ వేలం కారణంగా చాలా మంది ఆటగాళ్లు విడుదల కానున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఆటగాళ్లు వారు ఇంతకు ముందు ఆడిన జట్లకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాత జట్టుకు తిరిగి రాగల అటువంటి వారిలో కెఎల్ రాహుల్ ఒకటిగా ఉన్నాడు. రాహుల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌ను 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ప్రారంభించాడు. అతడు చాలా సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్‌లో భాగంగా ఉన్నాడు. ఆ తర్వాత రాహుల్ ఆ ఫ్రాంచైజీ నుండి విడుదలయ్యాడు. దీని తర్వాత పంజాబ్ కింగ్స్‌లో వెళ్లడంతో ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం



అతడిని కెప్టెన్‌గా చేసింది. అక్కడ కొన్ని సీజన్లు ఆడిన తర్వాత, రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు అక్కడి నుండి కూడా విడుదల కావచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు మళ్లీ రాహుల్‌ని ఆహ్వానించే అవకాశం పుష్కలాంగా ఉన్నాయి. ఇక కృనాల్ పాండ్యా తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌ను ముంబై ఇండియన్స్ కోసం ప్రారంబించాడు. చాలా సీజన్లలో ఆ జట్టు తరపున ఆడాడె. ముంబై ఇండియన్స్‌కు అనేక టైటిళ్లు సాధించడంలో కృనాల్ పాండ్యా అందించిన సహకారం ఎంతో ఉంది. అయితే ఐపీఎల్-2022 నుండి అతను లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరాడు. ఇప్పుడు మెగా వేలానికి ముందే విడుదలై మళ్లీ ముంబై జట్టులోకి వెళ్లేందుకు సంప్రదింపులు జరుగుతున్నట్లు సమాచారం. మరో కీలక ఆటగాడైన లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ గత సీజనులో ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగంగా ఉన్నాడు. 2016లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన కెరీర్‌ను కూడా ప్రారంభించాడు. అయితే ఆ తర్వాత అతను సన్ రైజర్స్ హైదరాబాద్‌కు వెళ్లి అనేక సీజన్లలో వారి కోసం ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2019లో ఖలీల్ 19 వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022కు ముందు విడుదలయ్యాడు. అతను మళ్లీ ఢిల్లీ జట్టుకు తిరిగి వచ్చాడ. అఇయతే ఇప్పుడు అతను వచ్చే సీజను నుండి మరోసారి సన్ రైజర్స్ హైదరాబాద్‌కు తిరిగి రావచ్చని భావిస్తున్నారు.

# వరల్డ్ టాప్ 10 సంపన్న దేశాలు ఇవే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచంలోని ప్రతి దేశం ఆర్థిక వ్యవస్థ ఒకదానికొకటి భిన్నంగా ఉంటుంది. తలసరి ఆదాయంతో సహా అంశాలు ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ 10 దేశాలు ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేశాలు. ప్రపంచంలోనిఅత్యంత సంపన్న దేశాల జాబితాలో అమెరికా మొదటి స్థానంలో నిలిచింది. దీని ప్రకారం ప్రస్తుతం 813 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచంలో ధనిక దేశాల్లో చైనా 2వ స్థానంలో ఉంది. ఇక్కడ దాదాపు 495 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచంలోని ధనిక దేశాల్లో భారత్ 3వ స్థానంలో ఉంది. దీని ప్రకారం గతేడాది 169 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 200కి పెరిగింది. ప్రపంచంలోని ధనిక దేశాల్లో జర్మనీ 4వ స్థానంలో ఉంది. గత యేడాది 126 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 132కి పెరిగింది. ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో రష్యా 5వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 105 కాగా, ఈ యేడాది 120కి పెరిగింది. అదేవిధంగా సంపన్నదేశాల్లో ఇటలీ 6వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది



64గా ఉంటే ఈ యేడాది 73కి పెరిగింది. అత్యంత సంపన్న దేశాల్లో బ్రెజిల్ 7వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరులసంఖ్య గతేడాది 51 ఉండగా ఈ యేడాది 69కి పెరిగింది. 8వ సంపన్న దేశంగా కెనడా ఉంది. గతేడాది 63 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 67కి పెరిగింది. ఇక అత్యంత సంపన్న దేశాల్లో హాంకాంగ్ 9వస్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 66 ఉండగా ఈ యేడాది 67కి పెరిగింది. ప్రపంచలో అత్యంతసంపన్న దేశాల్లోఇంగ్లండ్ 10వ స్థానంలో ఉంది. గత యేడాది 52మంది ఉన్న బిలియనీర్లసంఖ్య ఈయేడాది 55కి పెరిగింది.

# పసిడి ధర పెరిగినా తగ్గని డిమాండ్

**ముంబై, ఆగస్టు 12:** బంగారానికి మన దేశంలో ఎంత క్రేజ్‌ఉందో ప్రపంచవ్యాప్తంగా కూడా అంతే డిమాండ్ ఉంది. వాస్తవానికి బంగారం శక్తి, రాజ భోగాలు, సంపదకు చిహ్నం. బంగారాన్ని వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. గతంలో బంగారం వాణిజ్యం, అంతర్గత వ్యవహారాలకు కూడా ఉపయోగించే వారు. పూర్వకాలంలో కొంతమంది రాజులు బంగారాన్ని కరెన్సీగా ఉపయోగించారు. బంగారు నాణేలతో వర్తకం చేసేవారు కరెన్సీ విషయంలోఆంక్షలుఉంటాయి. ఏ దేశానికి చెందిన కరెన్సీ అంటే నోట్లు నాణేలు ఆ దేశంలోనే వాడాలి. అయితే బంగారానికి అలాంటి నిబంధమేది ఉండదు. ఏ దేశంలో అయినా బంగారంతో లావాదేవీలు జరపొచ్చు. దీని వల్ల ఒక దేశపు కరెన్సీ విలువ తగ్గిపోతే బంగారాన్ని కరెన్సీగా ఉపయోగించవచ్చు. అందువల్ల అనేక దేశాల సెంట్రల్



బ్యాంకులు ఎల్లప్పుడూ తమ వద్ద బంగారు నిల్వలను ఉంచుతాయి. చాలా దేశాలు బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకుంటాయి. భారతదేశం కూడా స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థను స్వీకరించడానికి ముందు టన్నుల కొద్దీ బంగారాన్ని తాకట్టు పెట్టవలసి వచ్చింది. బంగారం రేటు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నా, దానికున్న డిమాండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. అయితే బంగారం ధరను ఎవరు నిర్ణయిస్తారు? ఈ ప్రశ్న చాలా మందికి వచ్చే ఉంటుంది. బంగారం ధరను ఒక సంస్థ కానీ, ఒక ప్రభుత్వంకానీ నిర్ణయించదు. సాధారణ మార్కెట్ పై ఆధారపడి బంగారం ధర ఉంటుంది. వాస్తవానికి బంగారం వెలికి తీయాలంటే చాలా శ్రమతో కూడుకున్నది. పైగా ప్రాసెసింగ్ కూడా చాలాఖర్చుఅవుతుంది. అందువల్ల దీని ధర అధికంగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు 200 కోట్ల డిపాజిట్ కలిగి ఉంది. అయితే ఈ రూ.200 కోట్లలో కేవలం నగదు మాత్రమే ఉండదు. ఇందులో ఎక్కువభాగం బంగారమే ఉంటుంది. ఈ 200 కోట్ల డిపాజిట్‌లో రూ.115 కోట్ల విలువైన బంగారం ఉంది. మిగిలినది ఇతరదేశాల కరెన్సీ. బంగారాన్ని కరిగించి దానికి ఎలాంటి ఆకారాన్నైనా తయారు చేయొచ్చు. ఇది హైగ్రేడ్‌ఎలక్ట్రానిక్స్, డెంటిస్ట్రీ, మెడికల్, డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమల్లో వాడుతారు. ఆటోమోటివ్ పరిశ్రమలో కూడా బంగారాన్ని వినియోగిస్తున్నారు.

# నయా పాలసీలను ప్రకటించిన ఎల్ఐసి




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మారుతున్న కాలంతో పాటు ఎల్ఐసి ఎప్పటికప్పుడు వినియోగదారులకు మేలుచేసేలా వివిధ పాలసీలను ప్రకటిస్తుంది. ముఖ్యంగా ప్రైవేట్‌బీమాసంస్థల పోటీని తట్టుకునేలా కస్టమర్ల ఆదరణను పొందేలా ఎల్ఐసి తాజాగా రెండు నయా పాలసీలను ప్రకటించింది. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చేలా ఈ పాలసీలను రూపొందించింది. టర్మ్ ఇన్సూరెన్స్, లోన్ రీపేమెంట్‌లకు వ్యతిరేకంగా సేఫ్టీ నెట్‌కు అందించడానికి కొత్త బీమాప్లాన్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఎల్ఐసి యువ టర్మ్ ప్లాన్ కేవలం ఎల్ఐసి ఏజెంట్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో అందుబాటులోఉంటాయి. అలాగే ఎల్ఐసి డిజి టర్మ్ ఆన్‌లైన్‌లో ఎల్ఐసి వెబ్‌సైట్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన యువకులను ఆకర్షించేలా ఈ రెండు పాలసీలను రూపొందించారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రజలు వివిధ అవసరాల కోసం అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలను ఉపయోగిస్తున్నారు. బీమా చేసిన కుటుంబానికి రుణ చెల్లింపులకు వ్యతిరేకంగా భద్రతా వలయాన్ని అందించడానికి గృహ/విద్య/వాహనం వంటి రుణ బాధ్యతలను కవర్ చేయడానికి ఎల్ఐసి టర్మ్ బీమా పథకాన్ని ప్రారంభించింది. యువ డిజిటర్మ్ అనేది నాన్-పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిజువల్, ప్యూర్ రిస్క్ ప్లాన్. ఇది పాలసీ వ్యవధిలో బీమాచేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో బీమాచేసిన కుటుంబానికి ఆర్థిక రక్షణను అందిస్తుంది. ఇది నాన్-పార్ ప్రొడక్ట్, దీని కింద మరణంపై చెల్లించే ప్రయోజనాలు హామీ ఇస్తాయి. ఈ పాలసీ తీసుకోవడానికి కనీస వయస్సు 18 సంవత్సరాలుగా ఉంటే గరిష్ట వయస్సు 45 సంవత్సరాలుగా ఉంది. మెచ్యూరిటీలో కనీస వయస్సు 33 సంవత్సరాలుగా ఉంటే గరిష్ట మెచ్యూరిటీ వయస్సు 75 సంవత్సరాలుగా ఉంది. ఈ పాలసీలో కనీస ప్రాథమిక హామీ మొత్తం రూ.50లక్షలు, అలాగే గరిష్ట ప్రాథమిక హామీ మొత్తం రూ.5 కోట్లు.

# పిఎన్‌బి ఖాతాదారులకు అలర్ట్..

**ముంబై, ఆగస్టు 12:** భారతదేశంలో బ్యాంకింగ్ రంగం వేగం వృద్ధి చెందుతుంది. పెరిగిన టెక్నాలజీస్‌కు అనుగుణంగా బ్యాంకుల్లో ఖాతా తీసుకోవడం అనేది సర్వసాధారణంగా మారింది. ఒక్కో వ్యక్తికి రెండు నుంచి మూడు బ్యాంకు ఖాతాలుంటున్నాయంటే వాటి డిమాండ్ ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అయితే అధికంగా ఖాతాలు ఉండడంవల్ల వాటా నిర్వహణ అనేది కష్టసాధ్యంగా మారిందని కొంతమంది చెబుతూ ఉంటారు. అయితే తాజాగా ప్రముఖ బ్యాంకు అయిన పంజాబ్‌నేషనల్ బ్యాంకు తన ఖాతాదారులకు పలు హెచ్చరికలను జారీచేసింది. దాదాపు 3,25,000పిఎన్‌బి ఖాతాదారులు తమ కెవైసి వివరాలను ఇంకా అప్‌డేట్ చేయలేదని, ఖాతాదారులు తమ కెవసి అప్‌డేట్‌లను పూర్తి చేయడానికి ఆగస్టు12 వరకు సమయం ఉందని పిఎన్‌బి అధికారులు వివరించారు. ఒక వేళ కెవైపి అప్‌డేట్ చేయక పోతే ఖాతా కార్యకలాపాలు



నిలిపివేస్తామని హెచ్చరించారు. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాలనుఅనుసరించి, అన్ని బ్యాంకులు తమ ఖాతాదారులను వారి కెవైసి వివరాలను అప్‌డేట్‌చేయాల్సి ఉంటుంది. మార్చి 31నాటికి తమ ఖాతాలను అప్‌డేట్‌చేసుకోని దాదాపు 3,25,000 ఖాతాదారులను పిఎన్‌బి గుర్తించింది. ఈ కస్టమర్‌లు తమ కెవైసిసమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి బ్యాంకు ఆగస్టు 12వరకు గడువువిధించింది. గడువులోగా వారు ఇ-కెవైసి వారు తమ ఖాతాలతో సమస్యలను ఎదుర్కోవాల్సివస్తుందని హెచ్చరించింది. మార్చి 31లోపు తమ కెవైసి అప్‌డేట్ చేసుకోని వారికి మాత్రమే ఈ మార్గదర్శ కాలు వర్తిస్తాయని పిఎన్‌బి స్పష్టం చేసింది.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో మెలకువలు..

**ముంబై, ఆగస్టు 12:** ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫాంలు మళ్లీ కళకళలాడుతున్నాయి. వినాయక చవితి, దసరా, దీపావళి వరకూ సేల్స్ కొనసాగుతూనే ఉంటాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఆఫర్లు ఉంటాయి. కాబట్టి కొనుగోలుదారులు కూడా వీటిపై ఆసక్తి చూపుతారు. అయితే ఇటువంటి సేల్స్‌లో మీరు మరింత ఎక్కువగా చేసుకునే అవకాశాలుంటాయి. అవగాహన లేకపోతే నష్టపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారంలలో షాపింగ్ చేసే వారికి ఇటువంటి బిగ్ సేల్స్ సమయంలో మోసపోకుండా, ఎక్కువగా ఆదా చేసుకోవడానికి అవసరమయ్యే టిప్స్ మీకోసం. ప్లాట్ ఫాం ఏదైనా గానీ అది అసలుదా, నకిలీదా అనేది తనిఖీ చేసుకోవాలి. డిజిటల్ మార్కెటింగ్ బాగా పెరిగాక, ఆఫర్లు, డీల్స్ పేరిట సోషల్ మీడియాపోస్టులు పెరిగిపోతున్నాయి. వాటిపై క్లిక్ చేస్తే నకిలీ వెబ్‌సైట్‌లలోకి మిమ్మల్ని తీసుకెళ్లి మోసం చేస్తాయి. అందుకే అధికారిక విక్రయ పేజీల్లో మాత్రమే షాపింగ్ చేయండి. అందులోనే ఆఫర్లు, తగ్గింపులు, క్యాష్‌బ్యాక్‌లను తనిఖీ చేసి, సద్వినియోగం చేసుకోవచ్చు. చాలా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు పండుగ విక్రయాల సమయంలో ఉత్సాహభరితమైన గేమ్‌లు, పోటీలను కలిగి ఉంటాయి. వీటిలో ఉచితంగా పాల్గొవచ్చు. మీరు గెలిచినప్పుడు కాయిన్స్, వాలెట్ బ్యాలెన్స్, రివార్డు పాయింట్‌లు వస్తాయి. వాటిని రీడీమ్ చేసుకోవడం ద్వారా మీ బిల్లు తగ్గుతుంది. కొన్ని సందర్భాల్లో నగదు బహుమతులు వస్తాయి.




మెంబర్‌షిప్, సబ్‌స్క్రిప్షన్ కలిగి ఉండడం వల్ల ప్రత్యేకమైన ఆఫర్‌లు, మెరుగైన తగ్గింపులు, విక్రయానికి ముందస్తు యాక్సెస్ వంటి అద్భుతమైన ప్రయోజనాలులభిస్తాయి. కంపెనీలు తరచుగా నిర్దిష్టవినియోగదారులకు విక్రయానికి ముందు ఉచిత ట్రయల్ సభ్యత్వాన్ని అందిస్తాయి. ఈ సమయంలో వివిధ సబ్‌స్క్రిప్షన్‌కూపన్‌లు, ఆఫర్లను కూడా కనుగొనవచ్చు. ఇది కూడా మీబిల్లును తగ్గించేందుకు ఉపకరిస్తుంది. ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్‌లు వారి మార్కెటింగ్ అండ్ ప్రమోషనల్ స్ట్రాటజీల ప్రకారం పెద్ద పండుగ విక్రయాల సమయంలో చాలా కూపన్ కోడ్‌లతో వస్తాయి. ఈ కూపన్ కోడ్‌లు మీకు అదనపు డిస్కౌంట్‌లు, క్యాష్ బ్యాక్, ఇతర రివార్డులను అందిస్తాయి. వీటితో సేల్ డిస్కౌంట్‌ల కంటే ఎక్కువలాభం పొందవచ్చు. మీరు ఉత్పత్తి పేజీలు, అధికారిక విక్రయ వెబ్‌పేజీలు, డీల్ సైట్‌లలో కూపన్ కోడ్‌లను చూడొచ్చు. ప్రయోజనాలను పొందడానికి యాప్‌లో మాత్రమే వర్తించే ఆఫర్‌లు ఉంటాయి. ఎందుకంటే ఎక్కువ మందికొనుగోలుదారులను షాపింగ్ చేసేది మొబైల్లోనే. అందువల్ల, పండుగసేల్‌వ్యవధిలో ఎల్లప్పుడూ అదికారిక యాప్‌లను తనిఖీ చేయాలి. అక్కడ ఏమైనా ప్రత్యేకమైన ఆఫర్లుఉండే అవకాశం ఉంది.

## వాణిజ్యం

### యేడాదిలో 42వేల మంది ఉద్యోగులు రాజీనామా..

**ముంబై, ఆగస్టు 12:** ఆసియాలోనే అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)లో ఉద్యోగులు సంఖ్య తగ్గిపోయింది. గతేడాదితో పోలిస్తే ఈ యేడాది 42,052 మంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఆర్ఐఎల్ వార్షిక నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తంశ్రామికశక్తి 3,47,362గా ఉంది. ఇది అంతకుముందు యేడాదిలో 3,89,414గా ఉండేది. అయితే రాజీనామా చేసిన 42,052 మంది ఉద్యోగుల్లో 38,029 మంది రిలయన్స్ రిటైల్ నుంచే ఉన్నారని నివేదికలో పేర్కొన్నారు. కంపెనీ నివేదికలోని వివరాల ప్రకారం, రిటైల్ రంగంలోని వ్యాపారానికి నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొతర తీవ్ర అంతరాయంగా



మారుతోంది. సాధారణంగా రిటైల్ రంగంలోని ఉద్యోగుల అట్రిషన్ రేటు ఎక్కువగా ఉంటుంది. దాంతో రిలయన్స్ రిటైల్ నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో అధికంగా 38,029మంది రాజీనామా చేశారు. అందులోనూ జియోలో అత్యధికంగా ఉద్యోగం వీడారు. జియోలో 43శాతం కాంట్రాక్ట్ ఉద్యోగులుఉన్నారు. రిలయన్స్ రిటైల్‌లో పని చేస్తున్న మొత్తం శ్రామికశక్తిలో సగానికి పైగా 30యేళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారేనని సంస్థ పేర్కొంది. ఇదిలా ఉండగా, రిలయన్స్ గ్రూప్ ఉద్యోగుల్లో 53.9శాతం మంది 30సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారని వార్షిక నివేదికలో వెల్లడించారు. అందులో 21.4శాతం మహిళలున్నారు. అలాగే కొత్తగా నియమితులైన వారిలో 81.8శాతం మంది 30యేళ్లలోపు వారు కాగా, 24.0శాతం మంది మహిళలు. ఉద్యోగం మానేసిన వారిలో 74.9శాతం మంది 30 యేళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారే కావడం విశేషం. అందులో 22.7శాతం మంది మహిళలున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.